LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com

లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,239 | పేజీలు -12 | గురువారం - 24 - సెప్టెంబర్ - 2026 | వెల రూ.2/-



2లో

## రేవంత్ రెడ్డికి నెల రోజుల డెడ్ లైన్ విధించిన కవిత

- ఆదిలాబాద్ రిమ్స్ ప్రమాదానికి ప్రభుత్వమే కారణమన్న కవిత
- ఐదుగురు పిల్లలు ప్రాణాలు కోల్పోతే రేవంత్ కు పరామర్శించే సమయం కూడా లేకపోయిందని మండిపాటు
- నెల రోజుల్లోగా ప్రభుత్వ ఆసుపత్రులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని హెచ్చరిక

# విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి ద్వారానే మార్పు

### దళితులు, గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది





ప్రభుత్వ పథకాల్లో ఎస్సీ ఎస్టీలకే పెద్దపీట

అట్రాసిటీస్ బాధితులకు సత్వర న్యాయం

ఉన్నత స్థాయి కమిటీ సమీక్షలో ముఖ్యమంత్రి

హైదరాబాద్: విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలపై అణచివేతను అధిగమించేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి మిగతా 2 లో

## 'ఏఐ'కి కొత్త పేరు పెట్టిన ట్రంప్.. ఇక నుంచి అలాగే పిలవాలట!



2లో

- ఏఐకి బదులు 'సూపర్ ఇంటెలిజెన్స్' అని పిలవాలన్న ట్రంప్
- ఆర్టిఫిషియల్ అంటే నకిలీ అనే భావన వస్తోందని వ్యాఖ్య
- అమెరికా ప్రభుత్వ పత్రాల్లో 'సూపర్ ఇంటెలిజెన్స్'నే కొనసాగిస్తామని ప్రకటన
- ఇతర దేశాలు కూడా ఇదే అనుసరించాలని సూచన
- ఏఐపై నియంత్రణకు నో చెప్పిన ట్రంప్



2లో

## 'సమయం వస్తుంది.. మిమ్మల్ని వదలం': ఎన్నికల సంఘంపై రాహుల్ గాంధీ ఫైర్

- 'సర్' వివాదం నేపథ్యంలో ఈసీపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు
- 'ఓటు చోరీ' రాజ్యాంగంపై దాడి అని వ్యాఖ్య
- ఇద్దరు ఈసీల అభ్యంతరాలపై మీడియాలో కథనం నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలు
- 10 నెలల్లో 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తమైనట్లు కథనం

## ఇది ఎల్ నినో కాదు.. కాంగ్-నినో: రాష్ట్రంలో కరెంట్ కోతలపై కేటీఆర్



2లో

- రాష్ట్రంలో కరెంట్ కోతలకు 'కాంగ్-నినో' కారణమన్న కేటీఆర్
- కాంగ్రెస్ వచ్చింది.. కరెంట్ పోయిందంటూ ప్రభుత్వానికి చురక
- సింగరేణి నుంచి 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని ఆరోపణ
- జెన్‌కో వద్ద బొగ్గు నిల్వలు లేవని, థర్మల్ ప్లాంట్లు మూసేశారని విమర్శ
- రైతులకు 24 గంటల విద్యుత్ హామీని నెరవేర్చాలని డిమాండ్

## ఉత్తరాంధ్ర వైపు వేగంగా కదులుతున్న తీవ్ర వాయుగుండం.. ఈ రాత్రికి తీరం దాటే అవకాశం




2లో

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం

ఉత్తరాంధ్ర - దక్షిణ ఒడిశా తీరం వైపు వేగంగా పయనం

ఈ రాత్రికి కళింగపట్నం సమీపంలో తీరం దాటే అవకాశం

విశాఖపట్నం, గోపాల్‌పూర్ మధ్య తీరం దాటనుందని అంచనా

తీర ప్రాంతాల్లో అధికార యంత్రాంగం అప్రమత్తం

# రాయలసీమకు లక్ష కోట్ల వరం.. అక్టోబర్ 2న హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన

### లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులతో ఆరు జిల్లాల్లో ప్రాజెక్టు అమలు

- నిర్మలా సీతారామన్‌తో కలిసి ప్రాజెక్టును ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- రిలయన్స్ ఏర్పాటు చేయనున్న అగ్రికల్చర్ స్కూల్‌కు కూడా అంకురార్పణ
- వరుస కార్యక్రమాలతో ఐదు రోజుల పాటు సీఎం చంద్రబాబు బిజీ బిజీ



అమరావతి: దశాబ్దాలుగా కరవుతో అల్లాడుతున్న రాయలసీమ రూపురేఖలను మార్చే బృహత్తర ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో సుమారు లక్ష కోట్ల రూపాయల భారీ ప్రాజెక్టుకు అంకురార్పణ జరగనుంది. అక్టోబర్ 2వ తేదీన మదనపల్లెలో జరిగే కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమం ద్వారా సీమ రైతాంగ భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్ర ప్రభుత్వ 'పూర్వోదయ' పథకం కింద ఈ రాయలసీమ మిగతా 2 లో

## కేంద్ర ఎన్నికల సంఘంలో విభేదాలు? క్లారిటీ ఇచ్చిన అధికారులు..!




2లో

### 'సర్' సహా అన్ని నిర్ణయాలూ ఏకగ్రీవంగానే తీసుకున్నామన్న ఈసీ

ఇద్దరు కమిషనర్లు అభ్యంతరాలు చెప్పారన్న వార్తలను ఖండించిన అధికారులు

కొన్ని అంశాలపై వారు పరిశీలనలు మాత్రమే చేశారని వెల్లడి

14 సందర్భాల్లో అభ్యంతరాలంటూ 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కథనం

ఓటర్ల జాబితా కచ్చితత్వమే 'సర్' లక్ష్యమని స్పష్టీకరణ



2లో

## తీవ్ర వాయుగుండం.. సీఎం చంద్రబాబు అత్యవసర సమీక్ష

శ్రీకాకుళం నుంచి అల్లూరి సీతారామరాజు జిల్లా వరకు ఉత్తరాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు

గోదావరి పరివాహక ప్రాంతాల్లోనూ భారీ వర్షాలకు అవకాశం ఉంది

కలెక్టర్లు, క్షేత్రస్థాయి అధికారులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలి

# 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత రాష్ట్రాలకు కొత్త ఇంచార్జ్‌లను నియమించిన బీజేపీ అధిష్ఠానం

### ఏపీ బీజేపీ ఇంచార్జ్‌గా అర్వింద్ భదౌరియా

తెలంగాణ ఇంచార్జ్‌గా సునీల్ భన్సల్

ఒడిశా ఇంచార్జ్‌గా పురందేశ్వరి



ఢిల్లీ: రాబోయే అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికల్లో విజయమే ఏకైక లక్ష్యంగా బీజేపీ అధినాయకత్వం పార్టీ సంస్థాగత యంత్రాంగాన్ని భారీగా ప్రక్షాళన చేసింది. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాలకు కొత్త ఇంచార్జ్‌లు, సహ-ఇంచార్జ్‌ల జాబితాను బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అధికారికంగా ప్రకటించారు.

## రైతుల పోరాటంతోనే ప్రభుత్వం దిగొచ్చింది

# జూరాల నీటి విడుదలపై కేటీఆర్

### జూరాల కుడి, ఎడమ కాలువలకు నీటిని విడుదల చేసిన ప్రభుత్వం

- పోరాడితే పోయేదేమీ లేదు, బానిస సంకెళ్లు తప్ప అన్న కేటీఆర్
- రైతుల ఉద్యమ ఒత్తిడి వల్లే ప్రభుత్వం దిగొచ్చిందని వ్యాఖ్య




హైదరాబాద్: జూరాల ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలకు అధికారులు నీటిని విడుదల చేసిన పరిణామంపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మిగతా 2 లో

## ఉత్తరాంధ్ర వైపు వేగంగా కదులుతున్న తీవ్ర వాయుగుండం.. ఈ రాత్రికి తీరం దాటే అవకాశం

ఢిల్లీ: బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ఉత్తరాంధ్ర తీరం వైపు వేగంగా దూసుకొస్తోంది. పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఈ వాయుగుండం, రాగల కొన్ని గంటల్లో తీరాన్ని తాకనుంది. బుధవారం రాత్రి ఉత్తరాంధ్ర – దక్షిణ ఒడిశా మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఈ పరిణామంతో కోస్తా ప్రాంతాల్లో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రస్తుతం ఈ వాయుగుండం గత ఆరు గంటలుగా గంటకు 5 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ దిశగా కదులుతోంది. ఇది కళింగపట్నానికి ఆగ్నేయంగా 50 కిలోమీటర్ల దూరంలో, విశాఖపట్నానికి 120 కిలోమీటర్ల దూరంలో, ఒడిశాలోని గోపాల్‌పూర్‌కు 150 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. పూరీకి ఇది 250 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్టు అధికారులు తెలిపారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, ఈ వాయుగుండం పశ్చిమ–వాయవ్య దిశగా ప్రయాణించి, ఈ రోజు రాత్రి 8:30 నుంచి 11:30 గంటల మధ్య విశాఖపట్నం – గోపాల్‌పూర్ మధ్య తీరం దాటనుంది. ముఖ్యంగా కళింగపట్నానికి అత్యంత సమీపంలో ఇది భూభాగాన్ని తాకుతుందని అధికారులు స్పష్టం చేశారు. తీరం దాటే సమయంలో కూడా ఇది తీవ్ర వాయుగుండంగానే కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశాలోని తీర ప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. బలమైన ఈదురు గాలులు వీస్తాయని, సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని హెచ్చరించారు. మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ వేటకు వెళ్లవద్దని, తీర ప్రాంత ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచనలు జారీ చేశారు. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలను కూడా సిద్ధం చేశారు.

### 'సమయం వస్తుంది.. మిమ్మల్ని వదలం'

## ఎన్నికల సంఘంపై రాహుల్ గాంధీ ఫైర్

ఢిల్లీ: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై వివాదం కొనసాగుతున్న వేళ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎన్నికల సంఘంపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల సంఘం అధికారులు చేస్తున్నది తప్పని వ్యాఖ్యానిస్తూ.. 'సమయం వస్తుంది.. మిమ్మల్ని వదలం' అంటూ హెచ్చరించారు. 'ఓటు చోరీ' భారత ప్రజల పట్ల నేరమని, రాజ్యాంగంపై నేరుగా దాడి చేయడమేనని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఓ వీడియోను కూడా రాహుల్ గాంధీ పంచుకున్నారు. "ఎన్నికల సంఘానికి, ఎన్నికల అధికారులకు స్పష్టంగా చెబుతున్నా.. మీరు చేస్తున్నది తప్పు. ఇది దేశద్రోహం. సమయం వస్తుంది. మిమ్మల్ని పట్టుకుంటాం. తప్పించుకోలేరు" అని అందులో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలకు కారణమైన వివాదం ఓ పత్రిక ప్రచురించిన పరిశోధనాత్మక కథనంతో మొదలైంది. పది నెలల వ్యవధిలో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి పలు నిర్ణయాలపై కనీసం 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు ఆ కథనం పేర్కొంది. కొత్త ఓటర్ల చేర్పు, ఓటర్ల పేర్ల తొలగింపు, ఓటర్ల డేటాబేస్ నిర్వహణ వంటి అంశాలు అందులో ఉన్నట్లు తెలిపింది. అయితే ఈ కథనాన్ని ఎన్నికల సంఘం తిరస్కరించింది. ఇద్దరు కమిషనర్లు కొన్ని అంశాలపై అభిప్రాయాలు, సూచనలు మాత్రమే చేశారని.. అధికారికంగా ఎలాంటి భిన్నాభిప్రాయం నమోదు కాలేదని ఈసీ వర్గాలు తెలిపాయి. 'సర్' సహా అన్ని నిర్ణయాలు ముగ్గురు కమిషనర్ల ఆమోదంతో ఏకగ్రీవంగానే తీసుకున్నట్లు స్పష్టం చేశాయి. మరోవైపు కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం కూడా ఈ వ్యవహారంపై స్పందించారు. ఇటీవలి సంవత్సరాల్లో ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాలన్నింటినీ పార్లమెంటరీ కమిటీ సమీక్షించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న 'సర్' ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి ప్రభుత్వం సన్నద్ధంగా ఉంది

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు కూటమి ప్రభుత్వం పూర్తి సన్నద్ధంగా ఉందని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. విజయవాడలో పలువురు మంత్రులతో నిర్వహించిన ప్రత్యేక బ్రేక్‌ఫాస్ట్ సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్టోబర్ నెలలోనే స్థానిక ఎన్నికలు జరుగుతాయని... ఎన్నికలు జరగవనే ఎలాంటి అపోహలు ఎవరికీ వద్దని ఈ సందర్భంగా కూటమి శ్రేణులకు ఆయన స్పష్టతనిచ్చారు. న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న అంశాలను కూడా వేగంగా పరిష్కరించుకుని, అన్ని స్థానాల్లో సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. స్థానిక పోరులో కూటమి అభ్యర్థుల విజయం కోసం ప్రజాప్రతినిధులు, నాయకులు సన్నద్ధం కావాలని, సీట్ల అంశంపై కూటమి సమన్వయ కమిటీ, అధిష్ఠానం తగిన నిర్ణయం తీసుకుంటాయని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన కుంభకోణాలు ఒక్కొక్కటిగా ఆధారాలతో బయటకు వస్తుండటంతో, ప్రజల దృష్టిని మళ్లించేందుకు 'గొడ్డలి పార్టీ' నిరుద్యోగులకు ఎంతో మేలు చేసిన మెగా డీఎస్సీపై నిందలు వేస్తోందని లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడ శాప్ కార్యాలయం వద్ద క్రీడా కోటా ఉపాధ్యాయులపై గూండాలతో దాడులు చేయించి మీసాలు మెలేసిన వారు, పోలీసులు చట్టప్రకారం కేసులు నమోదు చేయగానే పరారయ్యారని ఎద్దేవా చేశారు. గురువుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తుండటం శుభపరిణామమని వ్యాఖ్యానించిన మంత్రి లోకేశ్... వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రులను కోరారు. జలాశయాలను పూర్తిస్థాయిలో నింపుకోవడానికి ఈ వర్షాలు ఎంతో అనుకూలిస్తాయని పేర్కొన్నారు.

## రైతుల పోరాటంతోనే ప్రభుత్వం దిగొచ్చింది

## జూరాల నీటి విడుదలపై కేటీఆర్

హైదరాబాద్: జూరాల ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలకు అధికారులు నీటిని విడుదల చేసిన పరిణామంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. "పోరాడితే పోయేదేమీ లేదు.. బానిస సంకెళ్లు తప్ప" అనే ప్రసిద్ధ నినాదాన్ని గుర్తుచేస్తూ... తమ హక్కుల సాధన కోసం రోడ్డెక్కిన పాలమూరు అన్నదాతల పోరాట పటిమ గొప్పదని కొనియాడుతూ సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు. కాలువలకు నీరు అందక పంట పొలాలు ఎండిపోతున్న విపత్కర పరిస్థితుల్లో రైతులు చేసిన సమరశీల పోరాటం అత్యంత స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు. రైతాంగ సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఈ ప్రభుత్వాన్ని రైతులు ముల్లుగర్రతో తట్టి నిద్రలేపి, నీటిని విడుదల చేసేలా పరుగులు పెట్టించారని కేటీఆర్ ప్రశంసించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ నిర్బంధాలను సైతం ఎదుర్కొని రైతులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నించడం, తెలంగాణ ప్రజల కనీస అవసరాలను తీర్చేలా ఈ ప్రభుత్వాన్ని పరుగులు పెట్టించడమే రాబోయే కాలంలో బీఆర్ఎస్ ప్రధాన కర్తవ్యమని స్పష్టం చేశారు. రైతుల ఉద్యమ ఒత్తిడి వల్లే ప్రభుత్వం ఎట్టకేలకు దిగొచ్చి నీటిని విడుదల చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు.

### కేంద్ర ఎన్నికల సంఘంలో విభేదాలు?

## క్లారిటీ ఇచ్చిన అధికారులు..!

ఢిల్లీ: ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) సహా ఎన్నికల సంఘం తీసుకున్న అన్ని నిర్ణయాలూ ఏకగ్రీవంగానే జరిగాయని ఈసీ స్పష్టం చేసింది. ఇద్దరు ఎన్నికల కమిషనర్లు పలు నిర్ణయాలపై రికార్డులో అభ్యంతరాలు వ్యక్తం చేశారంటూ వచ్చిన వార్తలను తోసిపుచ్చింది. ఇద్దరు కమిషనర్లు కొన్ని అంశాలపై తమ అభిప్రాయాలను మాత్రమే వెల్లడించారని, వాటిని కమిషన్ పరిశీలించిందని పేర్కొంది. ఇటీవల 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కథనం.. గత పది నెలల్లో కనీసం 14 సందర్భాల్లో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి పలు నిర్ణయాలపై అభ్యంతరాలు వ్యక్తం చేశారని పేర్కొంది. తమకు సమాచారం లేకుండా నిర్ణయాలు తీసుకోవడం, ఓటర్ల పేర్ల చేర్పు, తొలగింపు వంటి అంశాలపై వారు అభ్యంతరాలు తెలిపినట్లు కథనం పేర్కొంది. ఎన్నికల సంఘం మాత్రం ఈ వాదనలను ఖండించింది. ఈసీ వర్గాల ప్రకారం.. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు ఇద్దరు ఎన్నికల కమిషనర్ల ఆమోదంతోనే నిర్ణయాలు తీసుకున్నారు. కమిషన్ తీసుకున్న నిర్ణయాలపై ముగ్గురి సంతకాలు ఉంటాయని తెలిపింది. కమిషనర్ల మధ్య అభిప్రాయ భేదాలు ఉంటే మెజారిటీ నిర్ణయం అమల్లోకి వస్తుందని నిబంధనలు చెబుతున్నాయి. అయితే 'సర్' సహా అన్ని నిర్ణయాలు ఏకగ్రీవంగానే జరిగాయని ఈసీ స్పష్టం చేసింది. ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్న నేపథ్యంలో ఈసీ వివరణ ప్రాధాన్యం సంతరించుకుంది. 'సర్' వల్ల కొందరి ఓటర్ల పేర్లు జాబితా నుంచి గల్లంతయ్యే అవకాశం ఉందంటూ ప్రతిపక్ష నేతలు గతంలో ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల జాబితా కచ్చితత్వం, సమగ్రతను నిర్ధారించేందుకే ఈ ప్రక్రియ చేపట్టినట్లు ఈసీ చెబుతోంది.

## తీవ్ర వాయుగుండం.. సీఎం చంద్రబాబు అత్యవసర సమీక్ష

అమరావతి: రాష్ట్రానికి తీవ్ర వాయుగుండం ముప్పు పొంచి ఉండటంతో ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్ర యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. భారీ వర్షాలు, ఆకస్మిక వరదలపై అత్యవసర సమీక్ష నిర్వహించారు. శ్రీకాకుళం-కవిటి మధ్య తీవ్ర వాయుగుండం తీరం దాటే అవకాశం ఉందని, ఆ సమయంలో గంటకు 85 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. శ్రీకాకుళం నుంచి అల్లూరి సీతారామరాజు జిల్లా వరకు ఉత్తరాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు, గోదావరి పరివాహక ప్రాంతాల్లోనూ భారీ వర్షాలకు అవకాశం ఉందన్నారు. కలెక్టర్లు, క్షేత్రస్థాయి అధికారులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని.. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేసి నదులు, వాగులు, వంకల్లో ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షించాలని చంద్రబాబు ఆదేశించారు. సీఎస్, డీజీపీతో పాటు మంత్రులు, వివిధ శాఖల అధికారులతో పరిస్థితిని సమీక్షించిన సీఎం.. రిజర్వాయర్లలో నీటి నిల్వలకు అవసరమైన చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు యంత్రాంగాన్ని సిద్ధంగా ఉంచాలని దిశానిర్దేశం చేశారు. 261 మండలాల్లో వర్షాలపై ప్రత్యేక అంచనాలు ఉన్నందున 24, 25 తేదీల్లోనూ అప్రమత్తత కొనసాగించాలని సూచించారు.

# విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి ద్వారానే మార్పు

మొదటి పేజి తరువాయి

రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం-1989 అమలుపై ముఖ్యమంత్రి అధ్యక్షతన సచివాలయంలో మంగళవారం రాష్ట్రస్థాయి ఉన్నత నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్రంలో చట్టం అమలు, నమోదైన కేసులు, దర్యాప్తు పురోగతి, న్యాయస్థానాల్లో విచారణ, బాధితులకు ఆర్థిక సహాయం, పునరావాస చర్యలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులతో కలిసి సీఎం సమీక్షించారు. కేసుల విచారణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యాయస్థానాలు, మొబైల్ కోర్టుల పనితీరుతోపాటు.. చట్టంపై చేపడుతున్న అవగాహన కార్యక్రమాలపై చర్చించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 'ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం' అమలుపై 2013 ఫిబ్రవరి 11న అప్పటి ముఖ్యమంత్రి అధ్యక్షతన రాష్ట్రస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. తెలంగాణ ఏర్పడ్డాక... సీఎం అధ్యక్షతన రాష్ట్రస్థాయి ఉన్నత నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరగడం ఇదే తొలిసారి అని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

**బాధితులకు సత్వరమే నష్టపరిహారం**

రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీ కేసులు గత ఐదేళ్లలో తగ్గుముఖం పట్టాయని అధికారులు వివరించారు. కొన్ని జిల్లాల్లో, ప్రధానంగా 73 గ్రామాల్లో ఎక్కువ కేసులు నమోదవుతున్నాయని నివేదించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "కేసులు ఎక్కువగా నమోదవుతున్న ప్రాంతాల్లో పోలీసు విభాగం ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. జిల్లాస్థాయి విజిలెన్స్ కమిటీల సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలి. బాధితులకు నష్ట పరిహారాన్ని వెంటనే చెల్లించాలి. బడ్జెట్ కేటాయింపులతో ముడిపెట్టకుండా గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులు విడుదల చేయాలి. మానవీయ కోణంలో స్పందించి.. సకాలంలో సహాయం, పునరావాసం అందేలా చూడాలి" అని ఆదేశించారు. ఇటీవల షాబాద్ హత్యల కేసు, తుక్కుగూడలో నర్సుపై హత్యాచారం కేసులను సీఎం ప్రస్తావించి.. బాధిత కుటుంబాలకు సత్వర న్యాయం చేయాలని అధికారులకు నిర్దేశించారు.

**జనాభా దామాషా ప్రకారం నిధులు**

"దళితులు, గిరిజనులు, ఆదివాసీలకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ప్రతీ పథకం, కార్యక్రమంలో వారికి తగినంత ప్రాధాన్యమిస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు జనాభా దామాషా ప్రకారం బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నాం. రాష్ట్రంలో ఎస్సీ జనాభా దాదాపు 16% ఉంటే.. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో 31% మంది ఎస్సీలే. ఎస్టీల జనాభా 10% ఉంటే.. వారికి 17% ఇళ్లను మంజూరు చేశాం. 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి 12వ తరగతి వరకు అల్పాహారం అందిస్తున్నాం. 3.48 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం. దీనివల్ల దళితులు, గిరిజనులు, ఆదివాసీలు సహా పేద కుటుంబాలకు నాణ్యమైన భోజనం అందుతోంది. చదువు ఒక్కటే జీవితాలను మారుస్తుంది. సమాజంలో అసమానతలకు, అణచివేత వంటి రుగ్మతలకు విద్యతోనే శాశ్వత పరిష్కారం లభిస్తుంది. పిల్లలను చదువుతో పాటు క్రీడలవైపు ప్రోత్సహించాలి" అని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, కడియం కావ్య, ఎమ్మెల్యేలు తోట లక్ష్మీకాంతరావు, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, మందుల సామేల్, మట్టా రాగమయి, వెడ్మ బొజ్జు, మురళీ నాయక్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, సీఎస్ సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్‌బాబు, ఎస్సీ కమిషన్ సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### గుణాత్మక మార్పే లక్ష్యం: మంత్రి అడ్లూరి లక్ష్మణ్

ఆత్మగౌరవం, సమానత్వం, విద్య, ఉపాధి, సంక్షేమం ద్వారా దళిత, గిరిజన వర్గాల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం-1989 అమలుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమీక్ష అనంతరం మంగళవారం సచివాలయంలో మంత్రి లక్ష్మణ్ విలేకరులతో మాట్లాడుతూ... "తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారిగా రాష్ట్రస్థాయి ఉన్నత నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించడం.. ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై మా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన రాష్ట్ర స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ సమావేశాన్ని ఎందుకు నిర్వహించలేదు? దళిత వర్గాలపై దాడులు, అత్యాచారాలు, వేధింపులు జరిగినా.. గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇటీవల స్పీకర్‌ను అవమానించిన ఘటనపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు స్పందించకపోవడం దురదృష్టకరం. భారాసలోని దళిత నాయకులు కూడా స్పందించకపోవడం శోచనీయం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లకు నిధుల కొరత లేకుండా మా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది" అని పేర్కొన్నారు.

## రాయలసీమకు లక్ష కోట్ల వరం.. అక్టోబర్ 2న హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన

మొదటి పేజి తరువాయి

రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో సుమారు లక్ష కోట్ల రూపాయల భారీ ప్రాజెక్టుకు అంకురార్పణ జరగనుంది. అక్టోబర్ 2వ తేదీన మదనపల్లెలో జరిగే కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమం ద్వారా సీమ రైతాంగ భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్ర ప్రభుత్వ 'పూర్వోదయ' పథకం కింద ఈ రాయలసీమ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టుకు రూ.40 వేల కోట్లు అందనుండగా, మరో రూ.60 వేల కోట్లను ప్రైవేటు పెట్టుబడుల ద్వారా సమీకరించనున్నారు. రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాలతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నారు. ఒకవైపు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి నీరందిస్తూనే, మరోవైపు ఉద్యానవన పంటలను ప్రోత్సహించడం ద్వారా ఈ ప్రాంతాల్లో సంపద సృష్టించి, రైతుల ఆదాయాన్ని పెంచడమే ఈ హబ్ ప్రధాన ఉద్దేశం. ఇదే కార్యక్రమంలో భాగంగా రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనున్న 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్'కు కూడా శంకుస్థాపన చేయనున్నారు. వ్యవసాయ రంగంలో అత్యున్నత ప్రమాణాలతో ఈ సంస్థను ఏర్పాటు చేస్తున్నారు.

**వరుస కార్యక్రమాలతో సీఎం బిజీ**

ఈ నెల 29వ తేదీ నుంచి అక్టోబర్ 3వ తేదీ వరకు ఐదు రోజుల పాటు సీఎం చంద్రబాబు పలు కీలక కార్యక్రమాల్లో పాల్గొంటూ తీరిక లేకుండా గడపనున్నారు. సెప్టెంబర్ 29: ఉదయం విజయవాడలో జరిగే ఇఖ్రూ కర్మయోగి మిషన్ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం నెల్లూరు జిల్లా ఉదయగిరిలో నిర్వహించే 'పల్లె పండుగ'కు హాజరవుతారు.

సెప్టెంబర్ 30: విజయవాడలో 24 వేల మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.

అక్టోబర్ 1: రాష్ట్రవ్యాప్తంగా జరిగే 'పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా పింఛన్ల పంపిణీలో పాల్గొంటారు.

అక్టోబర్ 2: గాంధీ జయంతి సందర్భంగా ఉదయం మదనపల్లెలో హార్టికల్చర్ హబ్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని, అనంతరం విజయవాడలో జరిగే 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో పాల్గొంటారు.

అక్టోబర్ 3: విజయవాడలో జరిగే పాన్ ఐఐటీ సదస్సులో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ వరుస కార్యక్రమాలతో సీఎం ఐదు రోజుల పాటు ప్రజలతో మమేకం కానున్నారు.

### 'ఏఐ'కి కొత్త పేరు పెట్టిన ట్రంప్..

## ఇక నుంచి అలాగే పిలవాలట!

ఢిల్లీ: కృత్రిమ మేధస్సు (ఏఐ)కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త పేరు పెట్టారు. ఇకపై 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్'కు బదులుగా 'సూపర్ ఇంటెలిజెన్స్' (ఎస్ఐ) అనే పదాన్ని వాడాలని నిర్ణయించారు. 'ఆర్టిఫిషియల్' అంటే నకిలీ అన్న భావన వస్తోందని.. ఈ సాంకేతికత నిజమైనదే కాబట్టి ఆ పేరు సరైంది కాదని ట్రంప్ అన్నారు. న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ ట్రంప్ ఈ ప్రకటన చేశారు. ఇకపై అమెరికా ప్రభుత్వ పత్రాల్లో 'సూపర్ ఇంటెలిజెన్స్' అనే పదమే కనిపిస్తుందని చెప్పారు. ఇతర దేశాలు కూడా ఇదే విధానాన్ని అనుసరిస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఏఐపై ప్రపంచవ్యాప్తంగా నియంత్రణ తీసుకురావాలన్న ప్రయత్నాలను ట్రంప్ వ్యతిరేకించారు. సాంకేతికత అభివృద్ధిని అడ్డుకునే అంతర్జాతీయ వ్యవస్థను అమెరికా అంగీకరించబోదని స్పష్టం చేశారు. అయితే ఏఐతో కొత్త సవాళ్లు వస్తాయని చెప్పారు. అవసరమైనప్పుడు న్యాయశాఖ, చట్టాన్ని అమలు చేసే ఇతర సంస్థలు చర్యలు తీసుకుంటాయని తెలిపారు. అత్యాధునిక ఏఐ, రోబోలు మానవాళికి పెను ముప్పుగా మారొచ్చన్న హెచ్చరికలను ట్రంప్ కొట్టిపారేశారు. ఏఐ భవిష్యత్తులో పారిశ్రామిక విప్లవం, ఇంటర్నెట్ కంటే పెద్ద మార్పు తీసుకురావచ్చని అన్నారు. ఈ సాంకేతికత అభివృద్ధిని అడ్డుకునే చర్యలు తీసుకోబోమని చెప్పారు. ఏఐలో ఏ దేశం ముందుంటే దానిదే ప్రపంచంలో పైచేయి అవుతుందని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా ప్రస్తుతం చైనా కంటే చాలా ముందుందని అన్నారు. ఈ ఆధిక్యాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అయితే 'సూపర్ ఇంటెలిజెన్స్' అనే పేరును అన్ని ఏఐ వ్యవస్థలకు వాడతారా? అత్యాధునిక మోడళ్లకు మాత్రమే పరిమితం చేస్తారా? అన్నది ట్రంప్ స్పష్టంగా చెప్పలేదు. ప్రభుత్వ శాఖల్లో ఈ మార్పు ఎలా అమలవుతుందన్నదానిపైనా వివరాలు వెల్లడించలేదు.

## రేవంత్ రెడ్డికి నెల రోజుల డెడ్ లైన్ విధించిన కవిత

హైదరాబాద్: ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలోని స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్ లో చోటుచేసుకున్న ఏసీ పేలుడు ఘోర ప్రమాదానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని, ఈ ఘటనలో ఐదుగురు పసికందులు మరణించడం అత్యంత ఆవేదన కలిగిస్తోందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడి ఆదిలాబాద్‌లోని సురక్ష చిల్డ్రన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను, వారి తల్లిదండ్రులను నేడు ఆమె పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కవిత... ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకున్నానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐదుగురు గిరిజన, మైనార్టీ పసిపిల్లలు ప్రాణాలు కోల్పోతే కనీసం వచ్చి పరామర్శించే సమయం కూడా కేటాయించకపోవడం దారుణమన్నారు. వైఫల్యాలను ఎండగడుతూ, సీఎంకు నెల రోజుల గడువు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ వ్యవధిలోగా ప్రభుత్వ ఆసుపత్రుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, గిరిజన గూడేలకు రహదారి సదుపాయాలు కల్పించాలని, కేంద్ర నిధుల వివరాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రులకు నిధులు కేటాయించకపోతే ఆదివాసీలతో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 'ఘెరావ్' చేపడతామని హెచ్చరించారు. రిమ్స్‌లో 150 ఏసీలు ఉన్నా ఒక్క మెకానిక్ కూడా లేకపోవడం, హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో రూ.500 కోట్ల ఆరోగ్యశ్రీ బకాయిలు పెండింగ్‌లో ఉండటం వైద్యారోగ్య రంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని దుయ్యబట్టారు.

## ఏపీలో నాలుగు కొత్త పోలీస్ కమిషనరేట్లు..

### క్యాబినెట్ ఆమోదం

అమరావతి: ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన భేటీలో పలు కీలక అంశాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో కొత్తగా నాలుగు పోలీస్ కమిషనరేట్లు ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గం అంగీకారం తెలిపింది. రాజమహేంద్రవరం, గుంటూరు, తిరుపతి, కర్నూలు కేంద్రాలుగా వీటిని ఏర్పాటు చేయనున్నారు. రాజధాని అమరావతి పరిధిలోని గ్రామాల్లో రూ.1,548 కోట్లతో మౌలిక వసతుల పనులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతి ఇన్‌ఫ్రా పనులకు అదనంగా రూ.644.98 కోట్లు, అసెంబ్లీ భవన స్టైర్, రూఫ్, లిఫ్ట్ పనులకు రూ.661 కోట్లు కేటాయించేందుకు క్యాబినెట్ అంగీకారం తెలిపింది. ఎల్పీఎస్ రైతులకు కనీస యాన్యుటీ చెల్లించేలా నిబంధనల సవరణకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

### ఇది ఎల్ నినో కాదు.. కాంగ్-నినో

## రాష్ట్రంలో కరెంట్ కోతలపై కేటీఆర్

హైదరాబాద్: రాష్ట్రంలో నిరంతరాయంగా విద్యుత్ కోతలు కొనసాగుతున్నాయంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇది 'ఎల్ నినో' ప్రభావం కాదని, పాలకుల అసమర్థత వల్లే తలెత్తిన 'కాంగ్-నినో' (కాంగ్రెస్ నినో) అని ఆయన ఎద్దేవా చేశారు. బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు. "కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విద్యుత్ కోతలు తప్పవని తాము ముందే హెచ్చరించామని, ఇప్పుడు అదే నిజమవుతోందని" కేటీఆర్ పేర్కొన్నారు. "కాంగ్రెస్ వచ్చింది.. కరెంట్ పోయింది" అంటూ ఆయన ప్రభుత్వానికి చురకలంటించారు. బీఆర్ఎస్ హయాంలో విద్యుత్ వ్యవస్థ అత్యంత పటిష్ఠంగా నడిచిందని, కానీ కాంగ్రెస్ పాలనలో పరిస్థితి దారుణంగా మారిందని విమర్శించారు. అనేక సబ్‌స్టేషన్ల పరిధిలో రోజుకు 6 గంటలకు మించి విద్యుత్ సరఫరా కావడం లేదని పత్రికల్లో వస్తున్న కథనాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. విద్యుత్ కోతలకు ప్రభుత్వం ఎల్ నినోను సాకుగా చూపుతోందని, అయితే అసలు కారణం ప్రభుత్వ వైఫల్యమేనని కేటీఆర్ ఆరోపించారు. జెన్‌కో వద్ద తగినంత బొగ్గు నిల్వలు లేవని, సింగరేణి నుంచి ఏకంగా 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. బొగ్గు అందుబాటులో ఉన్నప్పటికీ థర్మల్ విద్యుత్ కేంద్రాలను, నీరు లేదన్న సాకుతో జల విద్యుత్ కేంద్రాలను మూసివేశారని దుయ్యబట్టారు. రైతులకు 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేస్తామన్న హామీని ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత రాష్ట్రాలకు కొత్త ఇంచార్జ్‌లను నియమించిన బీజేపీ అధిష్ఠానం




ఢిల్లీ: రాబోయే అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికల్లో విజయమే ఏకైక లక్ష్యంగా బీజేపీ అధినాయకత్వం పార్టీ సంస్థాగత యంత్రాంగాన్ని భారీగా ప్రక్షాళన చేసింది. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాలకు కొత్త ఇంచార్జ్‌లు, సహ-ఇంచార్జ్‌ల జాబితాను బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అధికారికంగా ప్రకటించారు. ప్రాంతీయ రాజకీయ సమీకరణలు, ఎన్నికల వ్యూహాలను ప్రామాణికంగా తీసుకుని కీలక నేతలకు ఈ బాధ్యతలు కట్టబెట్టారు.

తెలంగాణ: సునీల్ భన్సల్ ఇంచార్జ్‌గా వ్యవహరించనుండగా, అభయ్ పాటిల్, రేఖా శర్మ సహ-ఇంచార్జ్‌లుగా నియమితులయ్యారు. (సునీల్ భన్సల్ పశ్చిమ బెంగాల్ ఇంచార్జ్‌గా కూడా బాధ్యతలు నిర్వహిస్తారు).

ఆంధ్రప్రదేశ్: అర్విండ్ భదౌరియా ఇంచార్జ్‌గా, తమిళనాడు మాజీ ఎమ్మెల్యే వనతి శ్రీనివాసన్ సహ-ఇంచార్జ్‌గా వ్యవహరిస్తారు.

తమిళనాడు: రామ్ మాధవ్ ఇంచార్జ్‌గా ఎంపికవ్వగా, కో-ఇంచార్జ్‌లుగా డీకే అరుణ, నిర్మల్ కుమార్ సురాణా బాధ్యతలు చేపట్టనున్నారు.

ఒడిశా: దగ్గుబాటి పురందేశ్వరి ఇంచార్జ్‌గా, డాక్టర్ స్వదేశ్ సింగ్ సహ-ఇంచార్జ్‌గా నియమితులయ్యారు.

కర్ణాటక: హరీశ్ ద్వివేది ఇంచార్జ్‌గా... తెలంగాణకు చెందిన డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు సహ-ఇంచార్జ్‌గా ఎంపికయ్యారు.

ఉత్తర ప్రదేశ్: దేశ రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యత ఉన్న యూపీకి జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే ఇంచార్జ్‌గా ఎంపికయ్యారు. ఆయనకు తోడుగా నలుగురు సహ-ఇంచార్జ్‌లను కేటాయించారు.

మహారాష్ట్ర: బైజయంత్ జయ్ పాండా ఇంచార్జ్‌గా వ్యవహరిస్తారు. ఆయనకు సహాయంగా అమిత్ మాలవీయ, సదానంద్ షెట్ తనవాడే, కమల్‌జీత్ సెహ్రావత్‌లను సహ-ఇంచార్జ్‌లుగా నియమించారు.

ఛత్తీస్‌గఢ్ – హర్యానా: మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీకి ఈ రెండు రాష్ట్రాల ఇంచార్జ్ బాధ్యతలను అప్పగించారు.

ఢిల్లీ: డాక్టర్ వినయ్ సహస్రబుద్ధే ఇంచార్జ్‌గా, జాంయాంగ్ త్సేరింగ్ నామ్‌గ్యాల్, దర్శనాబెన్ జర్దోష్‌లను కో-ఇంచార్జ్‌లుగా నియమించారు.

గుజరాత్: తరుణ్ చుగ్ ఇంచార్జ్ బాధ్యతలు చేపట్టనున్నారు.

హిమాచల్ ప్రదేశ్: శ్రీకాంత్ శర్మ ఇంచార్జ్‌గా వ్యవహరించనున్నారు.

మధ్యప్రదేశ్: మాజీ సీఎం బిప్లబ్ కుమార్ దేవ్ ఇంచార్జ్‌గా నియమితులయ్యారు.

## స్థానిక ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేద్దాం



అమరావతి: 'సాధారణ ఎన్నికలు ప్రజల కోసం..స్థానిక ఎన్నికలు పార్టీ బలోపేతం కోసం.. ఆత్మాభిమానం తగ్గని రీతిలోనే జనసేన పోటీ చేస్తుంది. కూటమి ధర్మాన్ని పాటిస్తాం. అన్ని చోట్లా పొత్తులతోనే పోటీ చేస్తాం. అవసరమైతే మిత్రధర్మం పాటిస్తూనే పార్టీ బలంగా ఉందని కార్యకర్తలు నమ్మిన చోట పోటీకి దిగుతాం' అని ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. కాకినాడలో మంగళవారం జనసేన పార్టీ రాష్ట్ర స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశాన్ని అంతర్గతంగా నిర్వహించారు. పార్టీ నాయకులు తెలిపిన సమాచారం మేరకు అందులో పవన్‌కల్యాణ్ ప్రసంగం ఇలా ఉంది. 'స్థానిక ఎన్నికలకు పార్టీ శ్రేణులంతా సన్నద్ధం కావాలి. లోక్‌సభ స్థానాల వారీగా నియమించిన పార్టీ కమిటీలు మనం ఎక్కడెక్కడ బలంగా ఉన్నామో గుర్తించి సరైన నివేదికలు ఇవ్వాలి. పొత్తు ధర్మం పాటిస్తూనే మనం గెలిచే అన్ని స్థానాల్లోనూ పోటీ చేద్దాం. 2024 సాధారణ ఎన్నికలు రాష్ట్రం కోసం, రాష్ట్ర ప్రజల బాగు కోసమని దృష్టిలో ఉంచుకుని జనసేన కొన్ని త్యాగాలు చేసింది. ఈ స్థానిక ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసుకుందాం. కార్యకర్తలు, పార్టీ నాయకులు ఏం చెబితే ఆ ప్రకారమే ముందుకు వెళ్దాం. పార్లమెంటరీ కమిటీలు ముందుగానే వాస్తవిక అంచనాలతో కచ్చితమైన అభ్యర్థుల జాబితాలను సిద్ధం చేస్తే స్థానిక ఎన్నికల్లోనూ వందశాతం విజయం సాధించడం పెద్ద కష్టం ఏమీ కాదు' అని పవన్‌కల్యాణ్ అన్నారు. స్థానిక ఎన్నికల పొత్తులో 15శాతం అంటూ పర్సంటేజీల లెక్కలపై కొన్ని ప్రచారాలు జరుగుతున్నాయని, అవి నిజంగా వారు మాట్లాడారో లేదో తనకు తెలియదని అన్నారు. 'మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల స్థాయిలోనే స్థానిక ఎన్నికల సర్దుబాట్లు జరిగిపోవాలి. తప్పనిసరి పరిస్థితులుంటే నేనే ముఖ్యమంత్రితో మాట్లాడతా. సాధారణ ఎన్నికల్లో నాయకుల గెలుపు కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తల ఎదుగుదలకు అందరూ పని చేయాలి. ఈ విషయంలో ఎవరూ నిర్లక్ష్యం ప్రదర్శించవద్దు. పురపాలక, నగరపాలక సంస్థలు, పరిషత్తు ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు బాధ్యత మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు తీసుకోవాలి. ఈ ఎన్నికల ఫలితాలు జనసేన గౌరవం పెంచేలా ఉండాలి' అని అన్నారు. పార్టీలోకి వచ్చేందుకు అనేక చోట్ల ఆసక్తి కనబరుస్తున్నారని, సరైన వారిని పార్టీలోకి ఆహ్వానించాలని పార్టీ అధినేత సూచించారు. తొలుత పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడారు. ఇటీవల విశాఖలో తాను మాట్లాడిన కొన్ని అంశాలను కార్యకర్తలు అపార్థం చేసుకున్నారని వివరణ ఇచ్చారు. పార్టీ విజయానికి నిబద్ధతతో పనిచేద్దామన్నారు. ఈ సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్, ఎంపీలు ఉదయ్ శ్రీనివాస్, బాలశౌరి, లింగమనేని రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## పేరుపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గురవయ్య మృతి.. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సంతాపం

పార్థీవ దేహానికి కాంగ్రెస్ జెండా కప్పి నివాళులు.. కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించిన ఎమ్మెల్యే



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 23 (లోకల్ గైడ్ న్యూస్) :** పేరుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, పార్టీ వీరాభిమాని చిక్కుల గురవయ్య మృతి పట్ల వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గురవయ్య కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఫోన్ ద్వారా పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం చిక్కుల గురవయ్య పార్థీవ దేహానికి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్ల గురవయ్యకు ఉన్న నిబద్ధతను, పార్టీ కోసం ఆయన చేసిన సేవలను నాయకులు గుర్తు చేసుకున్నారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి ఆయన అందించిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. గురవయ్య మృతి ఆయన కుటుంబానికే కాకుండా కాంగ్రెస్ పార్టీకి కూడా తీరని లోటని అన్నారు.కుటుంబ సభ్యులకు నాయకులు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గురవయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పేరుపల్లి సర్పంచ్ బానోతు పద్మావతి, కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు, గణపారపు లక్ష్మీనారాయణ, సముద్రాల వీరన్న, కేలోతు శ్రీను, నల్లమోతు కోటేశ్వరరావు, సజ్జ నాగేశ్వరరావు, కేలోతు బాలు, బానోతు వీరభద్రం, మంగు భాను, బండారి నాగేశ్వరరావు, మధ్యాహ్నపు సుధాకర్ తదితరులు పాల్గొని చిక్కుల గురవయ్యకు ఘన నివాళులు అర్పించారు.

## వినాయక ఉత్సవాలకు మాదారం సర్పంచ్ ఉమా నరేష్ అండ

బీసీ యాదవ సెంటర్ ఉత్సవాలకు రూ.5,016 విరాళం.. యువత ఆధ్వర్యంలోని అన్నదానాన్ని ప్రారంభించిన సర్పంచ్





**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 23 (లోకల్ గైడ్ న్యూస్) :** మాధారం గ్రామపంచాయతీ పరిధిలోని బీసీ కాలనీ యాదవ సెంటర్‌లో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలకు గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ అండగా నిలిచారు. ఉత్సవాల నిర్వహణకు తనవంతు సహకారంగా రూ.5,016 విరాళాన్ని అందజేశారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ ప్రారంభించారు. అనంతరం వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఉత్సవాల సందర్భంగా యువత చేపట్టిన కార్యక్రమాలను అభినందిస్తూ, భక్తిశ్రద్ధలతో పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. గ్రామంలో ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తూ సర్పంచ్ ఉమా నరేష్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రజల్లో గుర్తింపు పొందుతున్నాయని పలువురు పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై గ్రామ అభివృద్ధితో పాటు సామాజిక కార్యక్రమాలకు సహకరిస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ డైరెక్టర్ నరేష్ కుమార్, అజ్మీర శారద, భట్టు సంగయ్య, కోయిల శ్రీనివాసరావు, బట్టు నరసయ్య, కవిటి నాగేశ్వరరావు, బట్టు నరేష్, బీసీ కుల పెద్దలు, యూత్ సభ్యులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## సెప్టెంబర్ 26న వీరనారి చాకలి ఐలమ్మ జయంతి....

జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జ్యోతి

**ఖమ్మం, సెప్టెంబర్ -23: లోకల్ గైడ్ :** సెప్టెంబర్ 26 న వీరనారీ చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక వైరా రోడ్డులోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద జయంతి వేడుకలు సెప్టెంబర్ 26న ఉదయం 9 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని బీసి అభివృద్ధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఈ నెల 24 నుండి 26 వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్లకు చివరి అవకాశం...

### జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి రవిబాబు

**ఖమ్మం, సెప్టెంబర్ -23: లోకల్ గైడ్: :** 2026-27 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాలల్లో మొదటి సంవత్సరం చేరాలనుకునే విద్యార్థులకు రాష్ట్ర ఇంటర్ బోర్డు ఈ నెల 24 నుండి 26 వరకు చివరి అవకాశాన్ని కల్పించినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి కె. రవిబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24వ తేదీ నుండి 26వ తేదీ వరకు అడ్మిషన్ల ప్రక్రియ ముగియనుండటంతో, విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగ ం చేసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు. .

## వైద్యం వదిలి డేటా పనులా

ఓటీపీ విధానం ఎత్తివేయాలి..

ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలపై డేటా భారం తొలగించాలి: భూక్య శివ నాయక్



**కారేపల్లి, సెప్టెంబర్ 23 (లోకల్ గైడ్ న్యూస్):** ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలను డేటా ఎంట్రీలు, యాప్‌ల నిర్వహణ పేరుతో అదనపు పనిభారానికి గురిచేయడం తగదని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ సబ్‌డివిజన్ కార్యదర్శి భూక్య శివ నాయక్ అన్నారు. వైద్య సేవలకు ఆటంకం కలిగిస్తున్న అనవసరమైన డేటా పనులను తగ్గించి, ఓటీపీ విధానాన్ని తక్షణమే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య అవసరాల కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు వైద్య సేవలతో పాటు సర్వేలు, డేటా ఎంట్రీల పనులు అప్పగించడం వల్ల అసలు విధులకు ఆటంకం కలుగుతోందని ఆయన పేర్కొన్నారు. రోగులకు సేవలందించాల్సిన సిబ్బంది యాప్‌లలో డేటా నమోదు చేయడం, సర్వేల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కుష్టు సర్వే వంటి కార్యక్రమాల్లో ప్రతి వ్యక్తి నుంచి ఓటీపీ తీసుకోవాలనే నిబంధన క్షేత్రస్థాయిలో సమస్యలకు దారితీస్తోందని భూక్య శివ నాయక్ తెలిపారు. సైబర్ మోసాల నేపథ్యంలో ఓటీపీ అడిగేందుకు ఇళ్లకు వచ్చే సిబ్బందిపై ప్రజల్లో అనుమానాలు, భయాలు ఏర్పడుతున్నాయని అన్నారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలపై అదనపు డేటా ఎంట్రీల భారాన్ని తొలగించి, వారు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రాథమిక వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భూక్య శివ నాయక్ డిమాండ్ చేశారు.

## ఎస్సీ, ఎస్టీ బాధితులకు న్యాయం ఎప్పుడు సంపూర్ణమవుతుంది?

'గ్రీన్ ఛానల్'తో పరిహారం సత్వరం.. చట్టం ఉన్నా అమలు ఆలస్యమైతే ప్రయోజనం ఏమిటి?




సామాజిక న్యాయం అనేది ప్రభుత్వ ప్రకటనల్లో కనిపించే పదం కాదు.. అణచివేతకు గురైన చివరి వ్యక్తికి న్యాయం అందినప్పుడే దానికి అర్థం ఉంటుంది. ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాలు, హింస, వివక్షను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం ఉన్నప్పటికీ బాధితులకు పరిహారం, న్యాయం, పునరావాసం సకాలంలో అందకపోతే ఆ చట్టం లక్ష్యం అసంపూర్ణంగానే మిగులుతుంది. ఈ నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార బాధితులకు చెల్లించాల్సిన పరిహారాన్ని బడ్జెట్ ప్రక్రియతో ముడిపెట్టకుండా 'గ్రీన్ ఛానల్' ద్వారా తక్షణమే విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించడం కీలకమైన పరిపాలనా నిర్ణయం.అయితే అసలు ప్రశ్న ఇక్కడి నుంచే మొదలవుతుంది. ఆదేశం వచ్చింది.. ఇక అమలు ఎంత వేగంగా జరుగుతుంది? బాధిత కుటుంబానికి పరిహారం అందే వరకు ఎన్ని కార్యాలయాలు, ఎన్ని దరఖాస్తులు, ఎన్ని ధ్రువపత్రాలు అవసరం? అత్యాచారానికి గురైన కుటుంబం న్యాయం కోసం ప్రభుత్వ వ్యవస్థ చుట్టూ తిరిగే పరిస్థితి కొనసాగితే 'సత్వర పరిహారం' అనే లక్ష్యం నెరవేరినట్లేనా

**పరిహారం దయ కాదు.. హక్కు**

అత్యాచార బాధితులకు ప్రభుత్వం అందించే పరిహారం ఏదో ఉపకారం కాదు. చట్టబద్ధమైన హక్కు. ఘటన జరిగిన తర్వాత బాధిత కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా, మానసికంగా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటుంది. అలాంటి సమయంలో పరిహారం ఆలస్యం కావడం కుటుంబంపై అదనపు భారాన్ని మోపుతుంది.అందుకే 'గ్రీన్ ఛానల్' విధానం కేవలం నిధుల విడుదలకు సంబంధించిన ప్రక్రియగా కాకుండా బాధితుడి హక్కును కాలపరిమితిలో అందించే వ్యవస్థగా మారాలి. కేసు నమోదైన తర్వాత పరిహారం ఏ దశలో ఉంది? ఎవరి వద్ద ఫైలు ఉంది? ఎంత మొత్తాన్ని ఎప్పుడు విడుదల చేశారు? ఇంకా ఎంత బకాయి ఉంది? వంటి వివరాలు పారదర్శకంగా అందుబాటులో ఉండాలి.

**73 గ్రామాలు.. హెచ్చరికను తేలిగ్గా తీసుకోవద్దు**

రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో 73 గ్రామాల్లో ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీ కేసులు అధికంగా నమోదవుతున్నట్లు అధికారులు గుర్తించినట్లు సమావేశంలో వెల్లడైంది. ఈ సంఖ్యను కేవలం గణాంకంగా చూడటం ప్రమాదకరం.ఒకే ప్రాంతంలో పదేపదే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయంటే అక్కడ సామాజిక ఉద్రిక్తతలు, భూ వివాదాలు, ఆధిపత్య సంబంధాలు, ఆర్థిక అసమానతలు లేదా ఇతర స్థానిక సమస్యలు ఉండే అవకాశాన్ని పరిశీలించాలి. ప్రతి కేసును విడివిడిగా నమోదు చేసి మరిచిపోవడం కాకుండా.. ఒక గ్రామంలో కేసులు ఎందుకు పునరావృతమవుతున్నాయన్నదే అధికార యంత్రాంగం పరిశీలించాల్సిన అసలు ప్రశ్న.పోలీసులు, రెవెన్యూ, సంక్షేమ శాఖలు కలిసి సున్నిత గ్రామాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలి. జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీలు కేవలం సమావేశాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ఫలితాలను సమీక్షించాలి.

**అసైన్డ్ భూమి.. కాగితంపై హక్కు కాదు, చేతిలో ఉండాలి**

ఎస్సీ, ఎస్టీ కుటుంబాల ఆర్థిక సాధికారతలో భూమి ప్రధాన ఆధారం. అసైన్డ్ భూములకు పూర్తిస్థాయి యాజమాన్య హక్కుల అంశంపై అధ్యయనం చేయాలని ప్రభుత్వం భావించడం ఈ వర్గాల భవిష్యత్తుపై ప్రభావం చూపగల అంశం.కానీ భూమి హక్కుల విషయంలో కేవలం రికార్డులు సరిపోవు. పట్టా ఎవరి పేరులో ఉంది? భూమి వాస్తవంగా ఎవరి ఆధీనంలో ఉంది? సాగు చేస్తున్నది ఎవరు? లబ్ధిదారుడికి స్వాధీనం ఎందుకు లేదు? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాలి.అందుకే ఎంజాయ్‌మెంట్ సర్వే, భూ రికార్డుల పరిశీలన, వివాదాల పరిష్కారం, అర్హుల గుర్తింపు వంటి ప్రక్రియలను పారదర్శకంగా నిర్వహించాలి. అసైన్డ్ భూమి పేరుతో మరోసారి పేదల హక్కులు కోల్పోయే పరిస్థితి రాకుండా పటిష్ఠమైన రక్షణ అవసరం.

**విద్య లేకుండా సాధికారత అసంపూర్ణం**

సంక్షేమ పథకాలు తక్షణ ఉపశమనాన్ని ఇవ్వగలవు. కానీ తరతరాల వెనుకబాటుతనాన్ని అధిగమించేది విద్య, నైపుణ్యం, ఉపాధి. అందుకే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే ఉన్నత విద్య వైపు వెళ్లేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలిపాఠశాలలో చేర్పించడం మాత్రమే కాదు.. మధ్యలో చదువు మానేసే విద్యార్థులను గుర్తించడం, ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం, పోటీ పరీక్షలకు శిక్షణ, వృత్తి నైపుణ్యాలు, క్రీడల్లో అవకాశాలు కల్పించడం వంటి చర్యలు అవసరం. ఒక తరానికి విద్య అందితే కుటుంబం మారుతుంది.. ఒక తరం తర్వాత సమాజం మారుతుంది.

**చట్టం బలంగా ఉండాలి.. అమలు ఇంకా బలంగా ఉండాలి**

ఎస్సీ, ఎస్టీ రక్షణ చట్టం ఉద్దేశం నేరం జరిగిన తర్వాత కేసు నమోదు చేయడమే కాదు. బాధితుడికి భద్రత, న్యాయం, పరిహారం, పునరావాసం కల్పించడం కూడా దాని అంతర్భాగం. అందువల్ల పోలీసు దర్యాప్తు నుంచి న్యాయ ప్రక్రియ వరకు ప్రతి దశలో జాప్యం తగ్గించాలి.ప్రభుత్వం తన సంకల్పాన్ని ఆదేశాలతో ప్రకటించింది. ఇప్పుడు దాని నిజమైన పరీక్ష క్షేత్రస్థాయి అమలులోనే. గ్రీన్ ఛానల్ ద్వారా పరిహారం నిజంగా ఎంత వేగంగా చేరుతోంది? గుర్తించిన 73 గ్రామాల్లో కేసులు తగ్గుతున్నాయా? అసైన్డ్ భూములపై లబ్ధిదారులకు వాస్తవ హక్కు లభిస్తున్నదా? ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల విద్యా పురోగతి ఎలా ఉంది? ఈ ప్రశ్నలకు గణాంకాలతో సమాధానం చెప్పగలిగినప్పుడే పాలనకు విశ్వసనీయత పెరుగుతుంది.సామాజిక న్యాయం అంటే హామీ కాదు.. ఫలితం. పరిహారం అంటే దయ కాదు.. హక్కు. భూమి అంటే కాగితం కాదు.. జీవనాధారం. విద్య అంటే పథకం కాదు.. భవిష్యత్తుకు పునాది.బాధితుడి గడప దాటే వరకు ప్రభుత్వ చర్య పూర్తి కాలేదు. ఆ గడపకు న్యాయం వేగంగా చేరేలా వ్యవస్థ పనిచేయడమే నిజమైన ప్రజా పాలనకు కొలమానం.


వనం రామకృష్ణ
9440724576
మేడ్చల్ జిల్లా ప్రతినిధి,
లోకల్ గైడ్ తెలుగు దినపత్రిక ఉ మీడియా.


## ఏ.ఐ.కే.ఎం.ఎస్ జాతీయ మహాసభలకు తరలిరండి

చిత్తలూరు గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్:** ఈ నెల 28, 29, 30 తేదీలలో ఖమ్మం నగరంలో జరగనున్న అఖిల భారత రైతు--కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జాతీయ 4వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామంలో ఏ.ఐ.కే.ఎం.ఎస్ ఆధ్వర్యంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వేముల శంకర్, జిల్లా సహాయ కార్యదర్శి సిలువేరు జానయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందించేందుకు జాతీయ మహాసభలు కీలక వేది కగా నిలుస్తాయని అన్నారు. రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సెప్టెంబర్ 28న ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో బీజేపీ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో రైతు, కూలీలు తిప్పిగొట్టారని అన్నారు. రైతు హక్కుల కోసం పోరాడుతున్న ఏ ఐ కే ఎం ఎస్ మహాసభలకు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీ ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు సిలువేరు సునీత, ఏ ఐ కే ఎం ఎస్ నాయకులు యల్లంల సైదులు, తుడి శ్రీశైలం, వంగూరి అంజయ్య, కే. పాండయ్య, కే. సంతోష్, సీ హెచ్ పద్మారావు, గుగ్గిళ్ల రాములు, భద్రమ్మ, బట్టు ప్రశాంత్, వీరేశం, సోమయ్య, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులందరికీ రిటైర్మెంట్, డెత్ బెనిఫిట్ రూ. 25 లక్షలు ఇవ్వాలి

జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ. 10 వేల స్టయిఫండ్ ఇవ్వాలి.

న్యాయవాదుల ధర్నా. ఐలు డిమాండ్



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ :** న్యాయవాదులకు రిటైర్మెంట్, డెత్ బెనిఫిట్ 25 లక్షలు ఇవ్వాలని జూనియర్ న్యాయవాదులకు నెలకు పదివేల రూపాయలు స్టైఫండ్ ఇవ్వాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి అనంతుల శంకరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . బుధవారం నలగొండ కోర్ట్ ముందు న్యాయవాదులు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమం కోసం రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సూచన మేరకు న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం ప్రధాన డిమాండ్ల సాధన కొరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కోర్టు కాంప్లెక్స్ ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2026 ఆగస్టు 15, 16 లలో కేరళ రాష్ట్రం ఎర్నాకుళంలో జరిగిన ఐలు జాతీయ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు ఈ రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టం-2001ను సవరించి, న్యాయవాదుల మరణం లేదా పదవీ విరమణ సందర్భంలో 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.న్యాయవాదులకు వైద్య సహాయంగా 5 లక్షలు, జూనియర్ న్యాయవాదులకు కనీసం ఐదు సంవత్సరాలపాటు నెలకు 10వేల స్టైపెండ్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్ష కార్యదర్శులు ఎ . సతీష్ కుమార్ బి. అశోక్ కుమార్ సీనియర్ న్యాయవాదులు జి.. వెంకటేశ్వర్లు, పి .శ్రీనివాస్ రెడ్డి ఐలు జిల్లా నాయకులు ౹ా. బ్రహ్మచారి, సత్తయ్య, యాదయ్య, వంశీకృష్ణ, నాగిరెడ్డి, దుర్గాప్రసాద్, సింగం శ్రీనివాస్, ఠాగూర్, సత్తయ్య, లాలయ్య, జమిల్, మసీదున్, భీమగాని గణేష్, సంపత్ కుమార్, జి కిషోర్ కుమార్, డి. నర్సాజి, పోలగోని శ్రీకాంత్ ,శివమణి, గిరి, పరమేష్, లెనిన్ బాబు,సిహెచ్ గోపాల్, భాస్కర్ రెడ్డి ,కామేష్, అఫ్రోజ్, జలంధర్, గిరి,లింగయ్య ,అజ్మీర్, నగేష్ , వి .లింగయ్య, శ్రీను, బుచ్చి రాములు, తదితరులు పాల్గొన్నారు

## గేట్ కారేపల్లిలో గణనాథుడికి ఘన వీడ్కోలు

కోలాటాలు, నృత్యాలతో భక్తుల సందడి.. సర్పంచ్ పూసం ఎల్లయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు



**కారేపల్లి, సెప్టెంబర్ 23 (లోకల్ గైడ్ న్యూస్):** గేట్ కారేపల్లి గ్రామంలో గణేష్ నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరిగాయి. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిమజ్జన కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు, యువత, గ్రామ పెద్దలు కోలాటాలు, నృత్యాలతో సందడి చేస్తూ గణనాథుడిని నిమజ్జనానికి తరలించారు. గణేష్ నిమజ్జన ఊరేగింపు గ్రామ ప్రధాన వీధుల మీదుగా ఉత్సాహంగా సాగింది. భక్తులు గణనాథుడికి జై అంటూ నినాదాలు చేస్తూ వేడుకల్లో పాల్గొన్నారు. కోలాటాలు, డాన్స్‌లతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. నిమజ్జనం సందర్భంగా పెద్ద చెరువు వద్ద భక్తుల సౌకర్యార్థం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. చెరువు వద్దకు వెళ్లే మార్గం సౌకర్యవంతంగా ఉండేలా సర్పంచ్ పూసం ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శి కె. అనూష డోజర్ సహాయంతో రహదారిని శుభ్రం చేయించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పంచాయతీ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకున్నారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు సమన్వయంతో నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా నిర్వహించి గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు.

## నాలుగు స్ట్రీమ్‌లు.. ఒకే లక్ష్యం.. స్వచ్ఛ మల్కాజిగిరి

మూలం వద్దే చెత్త వేర్పాటుపై ఎంఎంసీ వినూత్న ప్రచారం.. '4రా హీరో' మస్కట్ ఆవిష్కరణ







**మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, సెప్టెంబర్ 23 :** చెత్తను మూలం వద్దే వేరు చేయడంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టింది. 'స్వచ్ఛతా హీ సేవ--2026'లో భాగంగా నాలుగు రకాల వ్యర్థాలను వేర్వేరుగా సేకరించే విధానాన్ని ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా '4రా హీరో' పేరుతో ప్రత్యేక ఐఈసీ మస్కట్‌ను రూపొందించింది. ఎంఎంసీ కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్, అదనపు కమిషనర్ (హెల్త్ అండ్ శానిటేషన్) సి.ఎన్. రఘుప్రసాద్ అధికారుల సమక్షంలో మస్కట్‌ను లాంఛనంగా ఆవిష్కరించారు.

**నాలుగు రంగులు.. నాలుగు రకాల వ్యర్థాలు**

తడి చెత్త: ఆహార పదార్థాలు, కూరగాయలు తదితర జీవ వ్యర్థాలు. పొడి చెత్త: కాగితం, ప్లాస్టిక్, లోహాలు తదితర పొడి వ్యర్థాలు. సానిటరీ వ్యర్థాలు: ఉపయోగించిన డైపర్లు, శానిటరీ ప్యాడ్లు తదితరాలు. ప్రత్యేక శ్రద్ధ అవసరమైన వ్యర్థాలు: సాధారణ చెత్తతో కలపకుండా ప్రత్యేకంగా నిర్వహించాల్సిన వ్యర్థాలు. నాలుగు ముఖాలతో రూపొందించిన '4రా హీరో' మస్కట్ నాలుగు రకాల వ్యర్థాల వేర్పాటుకు ప్రతీకగా నిలుస్తోంది. ఇంటి వద్దే చెత్తను సక్రమంగా వేరు చేయడం వల్ల వ్యర్థాల నిర్వహణ మెరుగుపడటంతో పాటు పునర్వినియోగం, శాస్త్రీయ పద్ధతుల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.చెత్త వేర్పాటు పారిశుద్ధ్య సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని.. ప్రతి ఇంటి నుంచే మార్పు మొదలు కావాలని సూచించారు. తడి, పొడి, సానిటరీ, ప్రత్యేక శ్రద్ధ అవసరమైన వ్యర్థాలను వేర్వేరుగా ఉంచి మున్సిపల్ సిబ్బందికి అందించడం ద్వారా ప్రతి పౌరుడు '4రా హీరో'గా మారాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రతను రోజువారీ అలవాటుగా మార్చుకుని, చెత్తను మూలం వద్దే వేరు చేయడం ద్వారా పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, సుస్థిరమైన మల్కాజిగిరి నిర్మాణానికి ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఎంఎంసీ అధికారులు పేర్కొన్నారు.

## భీమ్ ఆర్మీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడిగా బొల్లుగురి ముకేష్ నియామకం



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్:** బహుజన నాయకుల ఆశయాల సాధన మరియు సామాజిక న్యాయమే ధ్యేయంగా పనిచేస్తున్న భీమ్ ఆర్మీ (భారత్ ఏక్తా మిషన్) మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడిగా బొల్లుగురి ముకేష్ నియమితులయ్యారు. భీమ్ ఆర్మీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి నాగరాజు సమక్షంలో ముకేష్ ఈ బాధ్యతలను స్వీకరించడం జరిగింది. ఈ నియామక కార్యక్రమంలో భీమ్ ఆర్మీ నల్గొండ నియోజకవర్గ అధ్యక్షుడు వంగూరి శ్రీకాంత్, నాయకులు కొత్తూరు నవీన్, ఎర్రసాని స్వామి, గాదె రాజు, శివ, సాయి, మణికుమార్, హరిబాబు తదితర ముఖ్య నాయకులు పాల్గొని ముకేష్‌కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నల్గొండ జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి నాగరాజు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే, ఛత్రపతి షాహూజీ మహారాజ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మాన్యశ్రీ కాన్షీరామ్ గార్ల బహుజన సిద్ధాంతాలను, భావజాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడానికే ఈ నియామకం చేపట్టినట్లు తెలిపారు. అప్పగించిన బాధ్యతలను ముకేష్ పూర్తి చిత్తశుద్ధితో, నిజాయితీతో నిర్వహించి సంస్థ బలోపేతానికి కృషి చేస్తారనే నమ్మకం ఉందని పేర్కొన్నారు. మునుగోడు నియోజకవర్గ నూతన అధ్యక్షుడు బొల్లుగురి ముకేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించిన భీమ్ ఆర్మీ జిల్లా నాయకత్వానికి, ముఖ్యంగా జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి నాగరాజుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గ పరిధిలోని బహుజనుల, వెనుకబడిన వర్గాల హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి భీమ్ ఆర్మీ తరపున నిరంతరం అందుబాటులో ఉంటూ పోరాటాలు నిర్వహిస్తానని స్పష్టం చేశారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



# బోడుప్పల్‌లో కమిషనర్ క్షేత్రస్థాయి తనిఖీ

ట్రాఫిక్, పారిశుద్ధ్యం, నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష.. ఆక్రమణల తొలగింపునకు ఆదేశాలు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, సెప్టెంబర్ 23 :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బోడుప్పల్ సర్కిల్‌లో బుధవారం క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. చెంగిచెర్ల టి-జంక్షన్‌లో ఫ్రీ లెఫ్ట్‌ను పరిశీలించి, రహదారి విస్తరణకు ఆటంకంగా ఉన్న ఆక్రమణలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ సిగ్నల్ పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, అవసరం లేకుంటే తొలగించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. చింతల్ చెరువు కృత్రిమ నిమజ్జన కొలను వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించి, పది రోజుల ఉత్సవాల్లో ఎన్ని విగ్రహాలు నిమజ్జనం అయ్యాయనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భగత్‌సింగ్ కాలనీ రోడ్డులో స్వచ్ఛ ఆటో డ్రైవర్ల హాజరును తనిఖీ చేశారు. ఎస్ఎఫ్ఏలు సిబ్బ ంది వాస్తవంగా విధులు నిర్వహిస్తున్న ప్రాంతంలోనే హాజరు నమోదు చేసేలా చూడాలని ఆదేశించారు. పీర్జాదిగూడ పెద్ద చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను సమీక్షించిన కమిషనర్.. రిటైనింగ్ వాల్‌పై కళాత్మక కుడ్యచిత్రాలు ఏర్పాటు చేసి పరిసరాలను సుందరీకరించాలని డిప్యూటీ కమిషనర్‌కు సూచించారు.

## వినాయక మండపాల వద్ద ముత్యాల తలంబ్రాల పంపిణీ



**గండిపేట్, సెప్టెంబర్ 23 లోకల్ గైడ్:** నార్సింగి సర్కిల్ మణికొండ డివిజన్ పరిధిలోని బుధవారం పలు వినాయక మండపాల వద్ద భక్తులకు శ్రీ భద్రాచలం సీతారాముల కళ్యాణం ముత్యాల తలంబ్రాలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సమన్వయకర్త, మీడియా కమ్యూనికేషన్స్ వాసిరెడ్డి నరేష్ ఆధ్వర్యంలో భద్రాచలం దేవాలయం నుంచి ప్రత్యేకంగా తెప్పించిన శ్రీ శ్రీ సీతారాముల కళ్యాణం ముత్యాల తలంబ్రాలను మణికొండ బిగోనియా గేటెడ్ కమ్యూనిటీ, పంచవటి కాలనీ, హుడా కాలనీ, ఎంప్లాయిస్ కాలనీ, చైతన్య కాలనీ, తదితరులు కాలనీ భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వినాయక చవితి పర్వదినాల్లో భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించడం తో పాటు శ్రీ సీతారాముల కళ్యాణం ముత్యాల తలంబ్రాలను భక్తులకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. భక్తి ఆధ్యాత్మికత సామాజిక సేవ కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలతో కలిసి ఇలాంటి పండగలను జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.

## జాతీయ థాంగ్-టా బరిలో ఉప్పల్ వేదశ్రీ

జమ్మూకశ్మీర్ పోటీలకు రూ.15 వేల ఆర్థిక ప్రోత్సాహం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, సెప్టెంబర్ 23:** శాంతినగర్‌కు చెందిన ఇంటర్ విద్యార్థిని వేదశ్రీ జాతీయ స్థాయి థాంగ్-టా (మార్షల్ ఆర్ట్స్) పోటీలకు ఎంపికైంది. ఈ నెల 25 నుంచి అక్టోబర్ 4 వరకు జమ్మూకశ్మీర్‌లో నిర్వహించనున్న 32వ జాతీయ థాంగ్-టా ఛాంపియన్‌షిప్‌లో అండర్-52 కేజీల విభాగంలో ఆమె పోటీపడనుంది. పోటీలకు వెళ్లేందుకు అయ్యే ప్రయాణ, ఇతర ఖర్చులు కుటుంబానికి భారంగా మారడంతో వేదశ్రీ కుటుంబ సభ్యులు ఉప్పల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పూడూరి జితేందర్‌రెడ్డిని సంప్రదించారు. స్పందించిన ఆయన రూ.15 వేల ఆర్థిక ప్రోత్సాహం అందించేందుకు ముందుకొచ్చారు. బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఈ మొత్తాన్ని వేదశ్రీ కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వేదశ్రీకి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ పోటీల్లో ప్రతిభ కనబరిచి ఉప్పల్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల్లో రాణించే యువతను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

## కరువును ఎదుర్కొనేందుకు ఇంజనీర్లు తమ విలువైన సూచనలు సలహాలు ప్రభుత్వానికి అందించాలి.

రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.







**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్ :** ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ భవన్‌లో నిర్వహించిన “ఎల్ నినో ఎఫెక్ట్ -- సాగునీటిరంగం ఌ వ్యవసాయం” కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రముఖ ఇంజనీర్ గుర్రం కోటిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం గుర్రం కోటిరెడ్డి మెమోరియల్ అవార్డు గ్రహీతలను సన్మానించి అవార్డులు అందజేశారు.ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కరువును ఎదుర్కొనేందుకు ఇంజనీర్లు తమ విలువైన సూచనలు, సలహాలను ప్రభుత్వానికి అందించాలని మంత్రి కోరారు. ఇంజనీర్లు లేనిదే దేశ అభివృద్ధి సాధ్యం కాదని, ముఖ్యంగా వ్యవసాయ రంగంలో ఇంజనీర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.ఎస్ .ఎల్.బి.సి.సొరంగం ప్రాజెక్టు పూర్తయితే నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు గ్రావిటీ ద్వారా రెండు పంటలకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని మంత్రి తెలిపారు. ఎస్. ఎల్. బి.సి.సొరంగం పూర్తి అయితే తన జన్మ ధన్యమవుతుందని అన్నారు.ఆర్ అండ్ బి శాఖతో పాటు పంచాయతీరాజ్ శాఖ ద్వారా తొలి దశలో రూ.20 వేల కోట్లతో హామ్ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు, గ్రామం నుంచి మండల కేంద్రానికి, మండలం నుంచి జిల్లా కేంద్రానికి మెరుగైన కనెక్టివిటీ కల్పించేలా సింగిల్ లేన్ రోడ్లను డబుల్, ఫోర్ లేన్ రోడ్లుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.ం

## కర్ణాటక సి ఎం తో రాష్ట్ర మంత్రుల చర్చలు సఫలం

నీటి విడుదలకు అంగీ కరించిన సిఎం డి కే



**నారాయణపేట సెప్టెంబర్ 23:లోకల్ గైడ్, :** అంతర్‌రాష్ట్ర జలాల సమస్యల పరిష్కారం కోసం కర్ణాటక సిఎం డి కే.శివకుమార్ తెలంగాణ రాష్ట్ర మంత్రుల బృందం బుధవారం జరిపిన చర్చలు సఫలం అయ్యాయి. కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావులు భేటీ అయ్యారు.ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ఆల్మట్టి నుంచి జూరాలకు నీటిని విడుదల చేయాలని ఇప్పటికే మంత్రులు వినతి పత్రం సమర్పించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో నీటి ఎద్దడి, పంట ల ప్రస్తుత పరిస్థితులు వంటి అంశాలను డీకే శివకుమార్‌కు వివరించా రు.మానవతా దృక్పథంతో పాలమూరు ప్రజలకు సాగు, తాగునీటిని విడు దల చేయాలని కోరారు. మంత్రులు విజ్ఞప్తికి సీఎం డీకే శివకుమార్ నీటి విడు దలపై సానుకూలంగా స్పందించారు.నీటి విడు దలపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికా రులను కర్ణాటక సీఎం డీకే శివకుమార్ ఆదేశించారు.

# నల్లగొండ పట్టణంలోని మొదటి విగ్రహం వద్ద నిమజ్జనం సందర్భంగా

నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** నలగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి గణేష్ నిమజ్జోత్సవాన్ని పురస్కరించుకొని నల్గొండ.. పాతబస్తీ మొదటి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు,శేష వస్త్రాన్ని, అందించి వేదాశీర్వచనం చేశారు. అనంతరం కంచర్ల, మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం వినాయక నిమజ్జోత్సవ ఏర్పాట్ల చేయడంలో పూర్తిగా విఫలమైందని, 10 ఫీట్లపైన విగ్రహాలను వేములపల్లి వద్ద నిమజ్జనానికి ఏర్పాటు చేసిన పోలీసులు అక్కడ అడుగు లోతు కూడా నీళ్ల లేవని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ వెంటనే నీటి విడుదలకు ఏర్పాటు చేయాలని కోరారు.అత్యంత ప్రాధాన్యమున్న పాతబస్తీ మొదటి విగ్రహాని కున్న, ప్రాధాన్యాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ఇక్కడ ఏర్పాట్లు చేయడంలో, అధికార యంత్రాంగం విఫలమైందని.. అధికార పార్టీ నాయకులకు రాజకీయ వేదికగా మార్చారని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి,తమకు ఆహ్వానం ఉన్నా తమను విగ్రహంవద్దకు వెళ్లకుండా అడ్డుకుని అవమాన పరిచారని, ఆవేదన వ్యక్తం చేశారు, ప్రభుత్వం,అధికార యంత్రం, సహకరించకపోయినావినాయక నిమజ్జనోత్సవాన్ని ప్రశాంత వాతావరణంలో అందరూ కలిసి ఉత్సాహంగా జరుపుకొని ఆ దేవదేవుని కృపకు పాత్రులు కావాలని కోరారు. అనంతరం నగరంలోని పలు గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి శోభయాత్రలో పాల్గొన్నారు.47 డివిజన్ అనిల్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్దస్వామివారి పెద్ద లడ్డును, సింగం లక్ష్మి రామ్మోహన్ లతో కలసి కంచర్లకు అందచేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టబద్రుల నియోజకవర్గ కాంటెస్టెడ్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్,నగరపార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్ తిప్పర్తి నల్గొండ కనగల్ మండల పార్టీ అధ్యక్షులు, పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, దేప వెంకట్ రెడ్డి, అయితగొని యాదయ్య మాజీ ఎంపీపీ కరీం పాషా,బొజ్జ వెంకటయ్య, సింగిల్ విండో చైర్మన్ దోటి శ్రీనివాస్ కార్పొరేటర్లు మారగోని భవాని గణేష్, పెరిక యాదయ్య, పేర్ల మల్లీశ్వరి అశోక్, రత్నగిరి తారకమ్మ శ్రీనివాస్, కొందూరు దీపిక ప్రవీణ్ రెడ్డి, బాణావత్ దీప్లా, దొడ్డి రమేష్, గోపగోని స్వాతి రాజశేఖర్, రావుల శ్రీనివాసరెడ్డి,గున్ రెడ్డి యుగంధర్ రెడ్డి, పల్లె రంజిత్,సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి,అల్లి శివశంకర్, తగుళ్ల శ్రీను, పెండెం ధనుంజయ రాపోలు వెంకన్న తిప్పర్తి నల్గొండ మండల మహిళా అధ్యక్షులు కోంద్ర స్వరూప, కొప్పోలు విమలమ్మ, పెతిక ఝాన్సీ,జహంగీర్,రవీంద్ర చారి తదితరులు పాలొన్నారు.

## నల్లగొండ జిల్లాలో గణేష్ నిమజ్జనానికి , శోభయాత్రకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** నల్గొండ జిల్లాలో గణేష్ నిమజ్జనానికి, శోభాయాత్రకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.బుధవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని హనుమాన్ నగర్ లోని ఒకటో నెంబర్ వినాయక విగ్రహం వద్ద పూజలు నిర్వహించి శోభ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,నల్గొండ మేయర్ ఇతర ప్రజా ప్రతినిధుల సూచనల మేరకు జిల్లాలో వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేశామని, జిల్లా వ్యాప్తంగా సుమారు 6000 విగ్రహాలు ఉన్నాయని, గడచిన 5 రోజుల నుండి నిమజ్జన ప్రదేశాలకు వినాయక విగ్రహాలు వస్తున్నాయని, బుధవారం నుండి శుక్రవారం వరకు మరో 2000 విగ్రహాలు నిమజ్జనం జరిగే అవకాశం ఉందని తెలిపారు. శోభాయాత్రను పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ప్రదేశాలలో ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని ,ముఖ్యంగా శాంతి కమిటీ, గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.అన్ని నిమజ్జన ప్రదేశాల వద్ద వైద్య బృందాలు, రెవెన్యూ, పోలీస్ తో పాటు ,ఇతర శాఖల అధికారులు, సిబ్బందిని ఏర్పాటు చేశామని, భక్తులందరూ భక్తిశ్రద్ధలతో శోభాయాత్రలో పాల్గొని విజయవంతం చేయడంలో జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనంలో భాగంగా బుధవారం ఒక్కరోజే 2000 వినాయక విగ్రహాలు జిల్లాలోని 8 నిమజ్జన ప్రదేశాలలో నిమజ్జనం జరిపెందుకు వచ్చే అవకాశం ఉందన్నారు.వినాయక శోభాయాత్రకు, విగ్రహాల నిమజ్జనానికి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని, శోభయాత్ర శాంతియుత వాతావరణంలో కొనసాగేలా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, 14 మైలురాయి వద్ద నీళ్లు ఉన్నాయని, విగ్రహాలం నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు.నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ,అడిషనల్ ఎస్పీ రమేష్, నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

## జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలకు బెల్లంపల్లి విద్యార్థులు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన రిషేంద్ర వర్మ(ఆకెనపల్లి జడ్ పి హెచ్ ఎస్ పాఠశాల),జి సుశాంత్ కుమార్(బెల్లంపల్లి టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్,సిఓఈ),రాష్ట్రపాల్(టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్)లు జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి కిరణ్ కుమార్,ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంకటేష్ లు తెలిపారు.ఈనెల 11నుండి13వరకు జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జాతీయ పోటీలకు అర్హత సాధించడం బెల్లంపల్లి ప్రాంతానికి గర్వకారణం అని పేర్కొన్నారు.ఈనెల 26నుండి 30వరకు మహారాష్ట్రలోని శంబాజీనగర్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో బెల్లంపల్లి విద్యార్థులు పాల్గొననున్నారు.జాతీయ స్థాయిలో వివిధ రాష్ట్రాల నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులు పోటీపడనున్న నేపథ్యంలో బెల్లంపల్లి విద్యార్థులు తమ ప్రతిభను చాటేందుకు నిజామాబాద్ లో జరిగుతున్న క్యాంపులో సిద్ధమవుతున్నట్లు వారు తెలిపారు.పాఠశాల,జిల్లా,రాష్ట్రస్థాయి పోటీల్లో తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించిన విద్యార్థులు జాతీయ స్థాయిలోను రాణించాలనే లక్ష్యంతో సాధన చేస్తున్నారని,సాఫ్ట్‌బాల్ వంటి క్రీడలకు విద్యార్థుల్లో ఆదరణ పెరగడం,ప్రతిభావంతులకు జాతీయ స్థాయిలో అవకాశాలు లభించడం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.జాతీయ పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బెల్లంపల్లి ప్రాంతానికి,తమ పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులు,తల్లిదండ్రులు,క్రీడా నిర్వాహకులు ఆకాంక్షిస్తున్నారు.విద్యార్థుల ఎంపిక పట్ల కోచ్ లు జిశాన్, ఆంజనేయ ప్రసాద్,పలువురు అభినందనలు తెలియజేస్తు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## తమిళనాడు రాష్ట్ర బిజెపి సహాఇంచార్జిగాడి కే అరుణ



**లోకల్ గైడ్,నారాయణపేట సెప్టెంబర్ 23:**తమిళనాడు రాష్ట్ర బీజేపీ సహా ఇంచార్జ్ గా పాలమూరు ఎంపి ఎంపీ డీకే అరుణ ను కేంద్ర బిజెపి నాయకత్వం జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జాతీయ నాయకత్వానికి ఎంపి డి కే అరుణ ధన్యవా దాలుతెలిపారు.తమిళనాడులో బిజెపి పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు.

## 84 వ రోజులకు చేరిన లయన్స్ క్లబ్ ‘అన్న దానం’




నారాయణపేట సెప్టెంబర్ 23: మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయ ణపేట్ట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నాటికి 84వ రోజు క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో కొనసాగింది.మక్తల్ కు చెందిన లయన్ చక్రవర్తి కూతురు ప్రణీత జన్మదినం సందర్భంగా అన్నదానం స్పాన్సర్ చేశారు.అన్న దాన కార్యక్రమం స్థానిక సత్య నారాయణ స్వామి చౌరస్తా లో ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించా రు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిలవడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు



**లోకల్ గైడ్,నారాయణపేట సెప్టెంబర్ 23 :** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని హిందీ ప్రచార సమితి ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల విద్యార్థులకు 8,9,10 తరగతుల హిందీ పాఠ్యాం శాలకు సంబంధించిన హిందీ క్విజ్ పోటీ,హిందీ భావాత్మక పాటలు,హిందీ డిక్టేషన్ మొదలగు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల లో గెలుపొందిన విద్యార్థు లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమ తులు అందచేస్తామని హిందీ ప్రచార సమితి కార్యదరి అంబర్నాథ్ కాంబ్లే, సహా కార్యదర్శి సుకుదేవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాలు దత్తాత్రేయ, శంకర్, బల్వీర్, హెచ్.నర్సింహా,అంబదాస్,శివ,ఉజ్వల , ఇంద్రజ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాలతో గ్రామాల్లో ఐక్యత చాటాలి

జిల్లా ఎస్పీ వినీత్



**లోకల్ గైడ్,నారాయణపేట సెప్టెంబర్ 23:**నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో బుధవారం జరిగిన గణేష్ నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ గణపతి దేవునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం గ్రామ ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, యువతతో కలిసి నిమజ్జన శోభాయాత్రనును తిలకించారు.ఈ సంద ర్భంగా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ ఉత్సవాలతో గ్రామాలలో ఐక్యత చాటా లని, కోటకొండ గ్రామం ఐక్యతకు, సామరస్యానికి చిరునామాగా నిలుస్తుం దని అన్నారు. గ్రామంలో మొత్తం 58 గణపతి విగ్ర హాలను ఏర్పాటు చేసి, అందరూ కలిసి భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలను నిర్వహించడం అభినందనీ యమన్నారు.గణేష్ శోభా యాత్ర, నిమజ్జనం సంద ర్భంగా పోలీస్ శాఖ సూచ నలను పాటిస్తూ గ్రామ ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీలు, యువత డీజేలను వినియోగించ కుండా పోలీస్ శాఖకు సహకరించడం పట్ల ఎస్పీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ చేసిన విజ్ఞప్తిని గౌరవించి సహక రించిన ప్రతి ఒక్కరికీ కృత జ్ఞతలు తెలిపారు. పండుగల సందర్భంగా భక్తి, ఆనందంతో పాటు ప్రజల భద్రతకు, శాంతియుత వాతావరణానికి ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ సూచిం చారు. శోభాయాత్ర సమ యంలో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలకు తావులేకుండా పోలీసులకు సహకరించాలని, యువత బాధ్యతాయుతంగా వ్యవ హరించాలని కోరారు. గణేష్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా పూర్తయ్యేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవసరమైన బందోబస్తు, భద్రతా ఏర్పా ట్లు చేపట్టినట్లు ఎస్పీ తెలి పారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తూ శాంతియుత వాతావరణంలో నిమజ్జన వేడుకలను నిర్వహించు కోవాలని సూచించారు. గణపతి దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా కోటకొండ గ్రామ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురా రోగ్యాలతో, సుఖసంతో షాలతో ఉండాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. గణేష్ నిమజ్జన వేడుకలు సోదర భావం, ఐక్యత, సామర స్యానికి ప్రతీకగా నిలవా లని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ సతీష్ రెడ్డి, బీజేపీ నాయకులు పగుడకుల శ్రీనివాసులు, విశ్వహిందూ పరిషత్ ప్రచార ప్రముక్ పగడాకుల భాగస్వామి, పూజారి శాంత నంద, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




# గాదెపాడు భూపతిరాయణి చెరువులో నిమజ్జనానికి పకడ్బందీ చర్యలు

**భూక్య రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు.. భక్తుల భద్రతకు పెద్దపీట**



**కారేపల్లి, సెప్టెంబర్ 23 (లోకల్ గైడ్ న్యూస్):** గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలోని భూపతిరాయణి చెరువులో గణేష్ నిమజ్జన కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. చుట్టుపక్కల గ్రామపంచాయతీల నుంచి వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు భక్తులు వచ్చే నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతా చర్యలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించేందుకు సింగరేణి మండల ఎంపీడీవో ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, ఆర్ఐ జగదీశ్ భూపతిరాయణి చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా గాదెపాడు సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి వంకుడోత్ కుమార్‌కు పలు సూచనలు చేశారు. నిమజ్జన సమయంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, చెరువులోకి దిగే వ్యక్తులు మద్యం సేవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చెరువులోకి దిగే మార్గంలో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పంచాయతీ తరపున పకడ్బందీ ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. అలాగే చెరువులో పర్యావరణ కాలుష్యం జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటామని మండల అధికారులకు తెలిపారు.

## రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ఫోటో తో వందమంది ఆడబిడ్డలకుమంగళహారతులు.. సమ్మయ్య గౌడ్ కానుక






**లోకల్ గాడ్ సెప్టెంబర్ 23 కేసముద్రం మండలం :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో . రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన. వందమంది ఆడబిడ్డలకు మంగళహారతుల ప్లేట్లు బహూకరించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సమ్మయ్య గౌడ్. యువత ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం అభినందనీయమన్న సమ్మయ్య గౌడ్ కేసముద్రం: రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుంకుమార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది. కుంకుమార్చనలో పాల్గొన్న వందమంది ఆడబిడ్డలకు వేం అన్న చిత్రంతో కూడిన మంగళహారతుల ప్లేట్లను కేసముద్రం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆత్మీయంగా బహూకరించారు. ఈ సందర్భంగా ఆడబిడ్డలను పలకరిస్తూ మంగళహారతుల ప్లేట్లను అందజేశారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని, పిల్లలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని సమ్మయ్య గౌడ్ ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన నిర్వహించిన రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. యువత ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో ముందుండటం ద్వారా గ్రామంలో ఐక్యత, సేవాభావం మరింత పెంపొందుతుందని అన్నారు. కార్యక్రమంలో రాక్ స్టార్ యూత్ ప్రెసిడెంట్ సింగని ప్రశాంత్ , గ్రామ పార్టీ అధ్యక్షుడు కామగాని సరయ్య, ఉపసర్పంచ్ కంచ శ్రీను, మాజీ సర్పంచ్ గంధసిరి వెంకన్న, వార్డు సభ్యులు సింగని ప్రభాకర్, గంధసిరి సంతోష్, గుండెబోయిన సుధాకర్, నాయకులు సింగని వెంకటేష్, మహేష్, చాంద్ పాషా, అమీర్, శ్రీనాథ్, గ్రామ పెద్దలు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# నిమజ్జనంలో నిబంధనలు అతిక్రమిస్తే ప్రమాదమే!

**లోతైన ప్రాంతాల్లోకి ఎవరినీ అనుమతించొద్దు..**

**చిన్నారులను నిమజ్జన ప్రాంతాలకు తీసుకురావొద్దని అధికారుల స్పష్టమైన ఆదేశం**




**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 23 (లోకల్ గైడ్ న్యూస్) :** సింగరేణి మండలంలో వినాయక విగ్రహాల నిమజ్జనం జరిగే చెరువులు, కుంటలను మండల స్థాయి అధికారుల బృందం బుధవారం పరిశీలించింది. సింగరేణి తహశీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్రప్రసాద్, పోలీస్ సబ్ఇన్‌స్పెక్టర్ బైరు గోపి తదితరులు నిమజ్జన ప్రాంతాలను సందర్శించి స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులకు భద్రతా చర్యలపై సూచనలు చేశారు. రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నిమజ్జన వేడుకల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు స్పష్టం చేశారు. ఊరేగింపు సమయంలో భక్తులు ఉత్సాహంతో చెరువులు, కుంటల్లోని లోతైన ప్రాంతాల్లోకి వెళ్లే అవకాశం ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లోనూ లోతైన ప్రాంతాల్లోకి ఎవరినీ అనుమతించవద్దని ఆదేశించారు. ముఖ్యంగా చిన్నారులను నిమజ్జన ప్రాంతాలకు తీసుకురావద్దని స్పష్టం చేశారు. నిమజ్జన ప్రాంతాల్లో నీటి లోతును దృష్టిలో ఉంచుకుని ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పర్యవేక్షించాలని సూచించారు. భక్తులు సైతం అధికారుల సూచనలు పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోరారు. భాగ్యనగర్ తండాలోని బొడ్రాస్‌కుంట చెరువును పరిశీలించిన సమయంలో సర్పంచ్ బానోత్ హీరాలాల్, పంచాయతీ కార్యదర్శి పెండ్రా అనిల్ కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బి. జగదీశ్, ప్రశాంత్, వార్డు సభ్యుడు భూక్య కిషన్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేటలో గణేష్ నిమజ్జనానికి సర్వం సిద్ధం

**ముస్తాబు అవుతున్న అలంకరణలు**



**నారాయణపేట సెప్టెంబర్ 23 :** సుప్రసిద్ధమైన నారాయణపేట గణేష్ ఉత్సవ నిర్వాహకులు నిమజ్జనానికి సర్వం సిద్ధం చేసుకుంటున్నారు. 7 దశాబ్దాలుగా నారాయణపేట లో గణేష్ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ తరువాత రెండో స్థానాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే రెండో స్థానాన్ని దక్కించుకుంది. నవరాత్రులు పూజలు నిర్వహించి నిమజ్జనం రోజు పోటాపోటీగా సనాతన ధర్మం సామాజిక చారిత్రక ఘట్టాలు ఉట్టి పడేలా అలంకరణలు చేసి మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతో శోభా యాత్ర నిర్వహించి వినాయక నిమజ్జనం చేస్తారు. ఈ నెల 24న రాత్రి శోభాయాత్ర ప్రారంభమై 25న శుక్రవారం నిమజ్జనం చేస్తారు. ఈ సారి హిందూ ఆధ్యాత్మికతలో, పరమ భక్తి, బలం విశ్వ శక్తిల కలయికకు ప్రతీకగా, హనుమంతుడు కాళీమాత నుండి దివ్య శక్తిని కోరడం నిలుస్తుంది. హనుమంతు డు స్వయంగా అపారమైన శక్తి, ధైర్యం అచంచలమైన భక్తికి ప్రతిరూపంగా పూజించబడినప్పటికీ, ఆధ్యాత్మిక సంప్రదాయాలు అత్యంత శక్తివంతులైన వారు కూడా ఆమె ఆశీర్వా దాలను దివ్య శక్తిని పొంద దానికి దివ్యమాత ముందు నమస్కరిస్తున్నట్లు తరచు గా చిత్రీకరిస్తాయి. ఈ పవిత్రమైన ప్రతీకాత్మక తలో, హనుమంతుడు బలహీనతతో కాకుండా, వినయంతో భక్తితో కాళీ మాతను సమీపిస్తాడు. విశ్వానికి శక్తినిచ్చే ఆదిమ శక్తి మూలంగా ఆమెను గుర్తిస్తాడు. ప్రతిఫలంగా, కాళీమాత అతనికి నిర్భయ శక్తిని, ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాదిస్తున్న అలంకరణను అంబాభవాని మందిరం గణేష్ ఉత్సవ సమితి నిర్వాకులు అద్భుతంగా అలంకరణ చేసి అనదిని ఆకట్టుకునేలా తీర్చిది ద్దారు.

ఫోటో రైట్ అప్: 8.కాళీ మాత ఆంజనేయునికి వరం ఇస్తున్న ఘట్టం అలంకరణ

# ఎస్ఐఆర్‌లో అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించాలి

**బీఎల్‌వో సర్వేను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక.**





**లోకల్ గైడ్,నారాయణపేట సెప్టెంబర్ 23 :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా అర్హత కలిగిన ప్రతి ఓటరు కు ఓటు హక్కు ఉండేలా బూత్ లెవల్ అధికారులు సమగ్రంగా సర్వే నిర్వహించి, అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. బుధవారం నారాయణపేట పట్టణంలోని 142, 143 పోలింగ్ స్టేషన్ల పరిధిలో కొనసాగుతున్న బీఎల్‌వోల సర్వేను జిల్లా కలెక్టర్ ఆక స్మికంగా క్షేత్రస్థాయిలో పరిశీ లించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో నోటీ సులు అందుకున్న ఓటర్ల ఇళ్లకు స్వయంగా వెళ్లి వివరాలనుధృవీకరించాలని, వారి నుంచి అవసర మైన ధృవీకరణ పత్రాలను సేకరించి, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు నమో దయ్యేలా చర్యలు తీసుకో వాలని బీఎల్‌వోలకు ఆమె సూచించారు. ఓటర్ల వివరా ల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయి లో ధృవీకరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో 14 వ వార్డు కౌన్సిలర్ ఎల్.అరుణ పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల తనిఖీ

అనంతరం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసి అధ్యాపకులు, విద్యార్థుల వివరాలను అడిగి తెలుసు కున్నారు. కళాశాలలో విద్యాబోధన, విద్యార్థుల హాజరు తదితర అంశాలపై విద్యార్థులతో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసు కున్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత విద్యను అందించేందుకు పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తోందని, విద్యా ర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించా లని కలెక్టర్ సూచించారు.

మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష

ఆ తర్వాత జిల్లా కలెక్టర్ నారాయణపేట మున్సిపల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. పట్టణంలో కొనసా గుతున్న పరిశు భ్రత చర్య లు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలపై అధికా రులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా మున్సిపల్ సేవలను సమర్థవంతంగా అందించా లని సంబంధిత అధికారు లకు సూచించారు.

ఫోటో రైట్ అప్ 6.సర్ ప్రక్రియ పరిశీలించిన కలెక్టర్,7.జూనియర్ కాలేజి నీ పరిశీలించిన కలెక్టర్

# వినాయక ఊరేగింపులో దళిత యువకుడిపై దాడి

**కత్తితో పొడిచి, గొంతు కోసిన ఘటనపై నిందితులను వెంటనే అరెస్టు చేయాలి.**

**బాధితుడికి మెరుగైన వైద్యం,**

**కుటుంబానికి రక్షణ కల్పించాలి.**

**కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున.**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామంలో మంగళవారం రాత్రి వినాయక నిమజ్జన, ఊరేగింపు సందర్భంగా దళిత యువకుడు పోతేపాక సాయి కుమార్‌పై దాడి జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున జిల్లా ఎస్పీని డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పోతేపాక సాయి కుమార్‌ను పాలడుగు నాగార్జున, గాదె నరసింహులు పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాధితుడి వాంగ్మూలం ప్రకారం తండు వరుణ్, పండు వేణు, తండు వెంకన్న, తండు లింగయ్యతో పాటు మరికొందరు వ్యక్తులు దాడి చేసి కులం పేరుతో దూషిస్తూ కత్తితో ఎడమ పక్క భాగంలో పొడిచి, గొంతు కోసినట్లు తెలిపారు. ఘటనపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించి, బాధ్యులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దళితులు, గిరిజనులపై దాడులు, కులం పేరుతో దూషణలు, బెదిరింపులు చోటుచేసుకోకుండా పోలీసులు కఠిన చర్యలు చేపట్టాలని అన్నారు. కులవివక్ష, దాడులకు పాల్పడే వ్యక్తులను చట్టపరంగా కట్టడి చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని పేర్కొన్నారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా దృష్టి సారించి సమగ్ర విచారణకు ఆదేశించాలని, నేరం చేసినట్లు దర్యాప్తులో తేలిన వారిని వారు ఎంతటి వారైనా చట్ట ప్రకారం వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఘటనకు సంబంధించిన పరిస్థితులు, బాధితుడి వాంగ్మూలం, సాక్ష్యాలు, అందుబాటులో ఉన్న ఆధారాలను పూర్తిగా పరిశీలించి కేసు దర్యాప్తు పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. దాడి నేపథ్యంలో బాధితుడు సాయి కుమార్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు ఎలాంటి బెదిరింపులు లేదా ఒత్తిళ్లు లేకుండా తక్షణ పోలీసు రక్షణ కల్పించాలని కోరారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం/సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుక్కడం గ్రామంలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారకుండా పోలీస్ పికెట్ ఏర్పాటు చేసి, శాంతిభద్రతలను పరిరక్షించాలని కోరారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ తక్షణమే జోక్యం చేసుకుని బాధితుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, నిందితులపై చట్టపరమైన చర్యలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నరసింహ, రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పథకాల అమలులో అలసత్వం వద్దు... సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్

**చేయూత పెన్షన్లు సకాలంలో అందాలి.. విద్యార్థులకు నాణ్యమైన యూనిఫామ్‌లు పంపిణీ చేయాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ సూచన**



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 23 (లోకల్ గైడ్ న్యూస్) :** ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి అలసత్వానికి తావులేకుండా, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ సూచించారు. బుధవారం మహిళా సంఘాల గ్రామ సమాఖ్యల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చేయూత పెన్షన్లు, పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్‌ల పంపిణీ తదితర అంశాలపై ఆమె సమీక్ష నిర్వహించారు. చేయూత పెన్షన్లకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకునే సమయంలో ఇబ్బందులు లేకుండా చూడాలని, అర్హులకు సకాలంలో పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామస్థాయిలో లబ్ధిదారుల వివరాలను పరిశీలిస్తూ సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని గ్రామ సమాఖ్య ప్రతినిధులకు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు అందించే యూనిఫామ్‌ల నాణ్యత, తయారీ, పంపిణీ ప్రక్రియపైనా సమీక్షించారు. నిర్ణీత సమయంలో నాణ్యమైన యూనిఫామ్‌లు విద్యార్థులకు చేరేలా మహిళా సంఘాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పథకాల అమలులో పారదర్శకత, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. సమావేశంలో ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, సీసీలు గౌసియా బేగం, జైపాల్, ప్రసాద్, పద్మ, రాజేశ్వరి, సుమ, రేణుక, వీరస్వామి, అకౌంటెంట్ నాగుబండి నాగలక్ష్మి, గ్రామ సమాఖ్యల అధ్యక్ష, కార్యదర్శులు, గ్రామ దీపికలు పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో క్యాబ్ డ్రైవర్ హత్య, దోపిడీ కేసు ఛేదించి.. ముగ్గురు నిందితుల అరెస్టు

**-ముంబైలో బంగారు దుకాణాలలో దొంగతనానికి పథకం**

**-కారు కోసం డ్రైవర్‌ను హత్య చేసిన దుండగులు**




**సైబరాబాద్, సెప్టెంబర్ 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** సంగారెడ్డి జిల్లా రుద్రారం గ్రామ శివారులో ఎన్ హెచ్-65 పై నిర్మాణంలో ఉన్న ఆర్‌ఓబి వద్ద క్యాబ్ డ్రైవర్ నేలమరి రాజశేఖర్ (టీజీ09 టీ 4759 కారు) హత్య కేసును పటాన్‌చెరు పోలీసులు ఛేదించారు. "ఘటన వివరాలు ఇలా ఉన్నాయి, సెప్టెంబర్ 10, 11 రాత్రి నిందితులు సికింద్రాబాద్ స్విమ్మింగ్ పూల్ బస్ స్టాప్ వద్ద బాధితుడి కారును ముంబై వెళ్లేందుకు అద్దెకు తీసుకున్నారు. రుద్రారం వద్దకు వచ్చాక టవల్‌తో గొంతు నులిమి హత్య చేసి, మృతదేహాన్ని ఆర్‌ఓబి వద్ద పడేసి కారుతో ముంబై వైపు పారిపోయారు. కోహిర్ వద్ద కారు చెడిపోవడంతో గోల్డెన్ ధాబా వద్ద వదిలేసి జహీరాబాద్ వైపు వెళ్లారు. మొదట బేగంపేట పి ఎస్ లో మిస్సింగ్ కేసు (క్రైమ్ నెంబర్ 629/2026) నమోదు కాగా, ఫిర్యాదు ఆధారంగా పటాన్‌చెరు పిఎస్ లో క్రైమ్ నెంబర్ 1238/2026 గా కేసు నమోదు చేసి, దోపిడీ (310), హత్య (103(1)), క్రిమినల్ కుట్ర (61(2)) సెక్షన్లు చేర్చారు. "అరెస్టయిన నిందితులు:ఏ1-ఘోడకే రాహుల్ (28 వయస్సు), ఏ2 - సూరజ్ శశికాంత్ తావాడే (29 వయసు), ఏ5 - బాంబ్లే రాజు రామచంద్ర (33 వయసు) - ముగ్గురు మహారాష్ట్ర వాసులు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. "పోలీసుల వివరణ (మోడస్ ఆపరెండి)" నిందితుల ఐదుగురు సికింద్రాబాద్ లో పరిచయమయ్యారు. కారును దొంగిలించి ముంబై వెళ్లి బంగారు దుకాణాలలో దొంగతనాలు చేసి, తర్వాత కారును అమ్మేయాలని పథకం వేసుకున్నారు. వదిలేసిన కారు, ఇతర ఆధారాలతో నిందితులను గుర్తించి ముగ్గురిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి నట్లు డి సి పి ఎస్‌ఓటి శోభన్ కుమార్, ఏసీపి శ్రీనివాస్ పర్యవేక్షణలో పటాన్‌చెరు ఇన్‌స్పెక్టర్ రవీందర్ బృందం తెలిపింది. పరారీలో ఉన్న మరో ఇద్దరి కోసం గాలింపు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

## ప్రజా ప్రభుత్వంలో ప్రజల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం

**-3.38 కోట్ల మందికి సన్న బియ్యం.. 15.46 లక్షల కొత్త రేషన్ కార్డులు**

**-శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు.. మిరియాల ప్రీతం**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పేద, సామాన్య ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మిరియాల ప్రీతం అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారికి ఆహార భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రాష్ట్రంలోని 3.38 కోట్ల మందికి సన్న బియ్యం సరఫరా చేయడం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ప్రయోజనం కలుగుతోందన్నారు. నాణ్యమైన బియ్యం అందుబాటులోకి రావడంతో అర్హులైన కుటుంబాలకు ఆహార భద్రత మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 15.46 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం ద్వారా ఇప్పటివరకు రేషన్ కార్డులు లేని అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందే అవకాశం కల్పించారని మిరియాల ప్రీతం తెలిపారు. రేషన్ కార్డు ద్వారా పేద కుటుంబాలకు నిత్యావసర ఆహార పదార్థాలు అందడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలలో భాగస్వామ్యం అయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజల సంక్షేమం, వారి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పేద, సామాన్య ప్రజలకు అండగా నిలుస్తోందని మిరియాల ప్రీతం పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని తెలిపారు.

# వీ హబ్ ను సందర్శించిన గీతం విద్యార్థినులు

**మహిళా పారిశ్రామికవేత్తలకు మార్గదర్శకంగా వీ హబ్ కార్యకలాపాలు**






**పఠాన్ చేరు, సెప్టెంబర్ 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ విద్యార్థినులు బుధవారం వీ హబ్ ను సందర్శించారు. గీతం మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో ఈ పారిశ్రామిక సందర్శనను నిర్వహించారు. మహిళా సాధికారత సెల్ చైర్ పర్సన్ ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్ పర్యవేక్షణలో జరిగిన ఈ సందర్శనలో సుమారు 40 మంది విద్యార్థినులు, ఐదుగురు మహిళా అధ్యాపకులు పాల్గొన్నారు. మహిళా పారిశ్రామికవేత్తల కోసం ఏర్పాటు చేసిన దేశంలోనే మొట్టమొదటి రాష్ట్ర ప్రభుత్వ నోడల్ సంస్థ వీ హబ్. ఈ సందర్భంగా వీ హబ్ ప్రతినిధులు విద్యార్థినులకు వ్యవస్థాపకత, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ, ఆవిష్కరణలు, వ్యాపార సృష్టి, మార్గదర్శకత్వం, నెట్‌వర్కింగ్, పారిశ్రామిక మద్దతుపై అవగాహన కల్పించారు. తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను వాస్తవ ప్రపంచ పారిశ్రామిక విధానాలతో అనుసంధానం చేసుకోవడానికి ఈ సందర్శన ఎంతగానో ఉపయోగపడిందని విద్యార్థినులు తెలిపారు. మహిళా నేతృత్వంలోని వ్యవస్థాపకత, నాయకత్వం, సృజనాత్మకత, సమస్యా పరిష్కారం వంటి అంశాలపై ప్రత్యక్ష అవగాహన పొందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఈ విభాగం నుంచి జ్యోతి బంకపల్లి, డాక్టర్ అపర్ణ, ఆర్కిటెక్చర్ విభాగం నుంచి డాక్టర్ సౌపర్ణి పాల్, మనస్తత్వ శాస్త్ర విభాగం నుంచి డాక్టర్ దుర్గేష్ నందిని తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి విజ్ఞానదాయక పరిశ్రమాధారిత కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయ యాజమాన్యానికి, మహిళా సాధికారత సెల్ కు విద్యార్థినులు కృతజ్ఞతలు తెలిపారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



# ఎస్ ఐ ఆర్ ప్రక్రియను ఎన్నికల నిబంధన ప్రకారం పూర్తి పారదర్శకతతో పూర్తి చేయాలి

- తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి.

నాగోల్ వార్డు పరిధిలోని కర్మన్ కాలనీ, శాతవాహన నగర్ లో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పరిశీలించిన ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి సి నారాయణరెడ్డి లు.





రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు ఓటరు జాబితాలో నుంచి తొలగిపోకుండా అధికారులు, బిఎల్ఓ లు ఎన్నికల నియమావళి ప్రకారం పూర్తి పారదర్శకతతో ఓటరు జాబితాలో ఉండేటట్లు నమోదు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. బుధవారం నాగోల్ వార్డు కార్యాలయం పరిధిలోని కర్మన్ కాలనీ, శాతవాహన నగర్ లలో రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి నారాయణ రెడ్డి తో కలిసి ఆయన ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్ -2026) ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకతతో చేపట్టాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఓటర్ల వివరాల పరిశీలన, పాత ఓటర్ల జాబితాలతో మ్యాపింగ్ వంటి కేటగిరీలపై ప్రత్యేక దృష్టి సారించాలని సి ఈ ఓ సూచించారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు కూడా అనవసరంగా జాబితా నుంచి తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇదే సమయంలో అనర్హులు, డూప్లికేట్ ఎంట్రీలు, చిరునామా మార్పులు తదితర అంశాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో పెండింగ్‌లో ఉన్న పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, ప్రతి దరఖాస్తు, అభ్యంతరం, నోటీసు, ఫైల్ డిస్పోజల్ వివరాలను రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. అవసరమైన సందర్భాల్లో సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేసి, వారి అభ్యంతరాలు, వివరణలను నిబంధనల ప్రకారం పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ప్రతి బి ఎల్ ఓ, క్షేత్రస్థాయి సిబ్బంది తమ పరిధిలోని ఓటర్ల వివరాలను బాధ్యతాయుతంగా పరిశీలించాలని సి ఈ ఓ తెలిపారు. డోర్-టు-డోర్ వెరిఫికేషన్, డాక్యుమెంట్ల పరిశీలన, డేటా ఎంట్రీ, మ్యాపింగ్ తదితర ప్రక్రియల్లో ఖచ్చితత్వానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ఎదురయ్యే సాంకేతిక లేదా క్షేత్రస్థాయి సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి దశను సమర్థవంతంగా పూర్తి చేయాలని సి ఇ ఓ సూచించారు. నిర్దేశిత కాలపరిమితిలో ప్రక్రియను పూర్తి చేసేందుకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో ఎల్బీ నగర్ ఈ ఆర్ ఓ /జెడ్ సి వికాస్ మహతో, సంబంధిత ఎన్నికల అధికారులు, బి ఎల్ ఓ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జేఎన్‌టీయూ-మియాపూర్-రైదుర్గ్ మెట్రో కారిడార్‌లో ట్రాఫిక్ మొబిలిటీ, లాస్ట్-మైల్ కనెక్టివిటీపై సమీక్ష

-స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ అధ్యక్షతన సీఎంసీలో ఉన్నత స్థాయి సమావేశం




హైదరాబాద్, సెప్టెంబర్ 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): జేఎన్‌టీయూ-మియాపూర్-రైదుర్గ్ మెట్రో కారిడార్‌లో ట్రాఫిక్ మొబిలిటీ మరియు లాస్ట్-మైల్ కనెక్టివిటీపై సీఎంసీ ప్రధాన కార్యాలయంలో సమీక్ష సమావేశం జరిగింది. స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో సీఎంసీ కమిషనర్, అర్బన్ ఎండీ, సైబరాబాద్ పోలీస్ కమిషనర్, సైబరాబాద్ జాయింట్ పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్), సైబరాబాద్ జోనల్ కమిషనర్లు, వివిధ శాఖల అధిపతులు పాల్గొన్నారు. మెట్రో స్టేషన్ల నుంచి ప్రయాణికులు, పాదచారులు, విద్యార్థులు తమ గమ్యస్థానాలకు సురక్షితంగా, సౌకర్యవంతంగా చేరేలా సమగ్ర మొబిలిటీ వ్యవస్థను అభివృద్ధి చేయాలని చర్చించారు. ప్రతిపాదిత అధ్యయనంలో పరిశీలించే అంశాలు:"నిరంతర ఫుట్‌పాత్ కనెక్టివిటీ" 8.5 కి.మీ కారిడార్‌లో ఫుట్‌పాత్ మిస్సింగ్ లింకులు, పాదచారుల క్రాసింగ్‌లు, ఆక్రమణలు గుర్తించి మెరుగుదల. "ఆటో, ఫీడర్ కనెక్టివిటీ" మెట్రో స్టేషన్లు, జంక్షన్ల వద్ద పికప్-డ్రాప్ పాయింట్లు, ఫీడర్ ఆటో స్టాండ్ల ఏర్పాటు. "పోలీస్, ట్రాఫిక్ నిర్వహణ" రద్దీ ప్రాంతాలు, ప్రమాదకర ప్రాంతాలు, సైన్‌బోర్డులు, బారికేడింగ్ అవసరాల సమీక్ష. "పాఠశాల రవాణా, పీక్ అవర్ మొబిలిటీ" స్కూల్ బస్సులు, తల్లిదండ్రుల వాహనాల వల్ల పీక్ అవర్స్‌లో ట్రాఫిక్ రద్దీ పరిశీలన. "స్కూల్ డ్రైవ్ కార్-పూలింగ్" ప్రధాన రోడ్లకు అంతరాయం లేకుండా స్కూళ్ల వద్ద ప్రత్యేక పికప్-డ్రాప్ ఏరియా. "మెట్రో ఫీడర్, లాస్ట్-మైల్ నెట్‌వర్క్" నడక, సైక్లింగ్, ఈ-ఆటోలు, నివాస, వాణిజ్య ప్రాంతాల అనుసంధానంతో సమగ్ర నెట్‌వర్క్ ఈ అధ్యయనం ద్వారా మెట్రో స్టేషన్ల మెరుగైన అనుసంధానం, పాదచారుల భద్రత, ప్రజా రవాణా సమన్వయం, ట్రాఫిక్ నిర్వహణను బలోపేతం చేయనున్నారు.

## రాజీవ్ నగర్ లో ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు..

# భక్తిశ్రద్ధలతో ఊరేగింపు

నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

-మిరియాల ప్రీతమ్..భక్తులకు శుభాకాంక్షలు



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చందానగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ లో గణేష్ నిమజ్జన వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ నిమజ్జన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల ప్రీతమ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, డప్పు వాయిద్యాలు, కోలాహలం నడుమ గణనాథుడి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో ఉండాలని ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవాలు కేవలం మతపరమైన వేడుకలే కాకుండా ప్రజలందరినీ ఏకం చేసే సామాజిక వేదిక అని అన్నారు. రాజీవ్ నగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిమజ్జన కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని "గణపతి బప్పా మోరియా" అంటూ నినాదాలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల సహకారంతో నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## హంగు ఆర్భాటాలు లేకుండా గణపతి నిమజ్జనం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్): మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని టేకుల బస్తీకి చెందిన శ్రీ విజయ దుర్గ బాల గణేష్ మండలి అధ్యక్షులు,టిటిడి అడిషనల్ ఎస్పీ పులియాల రవికుమార్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగింది.ఎలాంటి హంగు ఆర్భాటాలు,భాజా భజంత్రీలు,అత్యాధునికమైన సౌండ్ పొల్యూషన్ లాంటివి లేకుండా,ముఖ్యంగా రోడ్లపై ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా సాదాసీదాగా టేకుల బస్తీ నుండి పోచమ్మ చెరువు వరకు15నిమిషాలలో గణపతి నిమజ్జనం చేయడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ నిమజ్జన కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ చింతల వసంత,కమిటీ సభ్యులు చింతల బాలరాజు దేవసాని ఆనంద్,కన్నూరి వెంకటేష్,బి వెంకటేష్,కన్నూరి రాజలింగు,యాదండ్ల బలరాం,శ్రావణ్,చింతల లోకేశ్వర్,రాజ్ మహ్మద్,చింతల రాజా ప్రతాప్,వంశీ,చింతల రమ్య, తదితరులు పాల్గొన్నారు.

## రూ.2.01 లక్షలకు లడ్డూను దక్కించుకున్న ఫ్రెండ్స్ గ్రూప్



మైలార్దేవ్‌పల్లి, సెప్టెంబర్ 22: ( లోకల్ గైడ్ ) : ప్రగతి కాలనీలోని ప్రగతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలు, ఉత్సాహంతో లడ్డూ కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయకుడి లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకోనేందుకు పలువురు పోటీ పడ్డారు. ఈ లడ్డూ వేలం వేలంలో పాటలో ఫ్రెండ్స్ గ్రూప్‌కు చెందిన 11 మంది సభ్యులు సంయుక్తంగా పాల్గొని ?2,01,000లకు ఒక లడ్డూను దక్కించుకున్నారు.

ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు:

1. సమ్మిరెడ్డి శశిధర్ రెడ్డి 2. పైలెట్ కిర్తి యాదవ్3. కట్టెగుమ్మల శ్రీనివాస్ (అత్తాపూర్) 4. నవారు మహేందర్ రెడ్డి 5. ముద్దం రంజిత్ రెడ్డి6. అక్కెం రవీందర్ యాదవ్ 7. పిఠాని నరేందర్ రెడ్డి 8. తుమ్మల నవీన్ రెడ్డి (హెచ్‌బీ కాలనీ) 9. మొగిలిపల్లి సిద్ధు రెడ్డి (శంషాబాద్) 10. గుర్రం సాయి కిరణ్ రెడ్డి (గుర్రంగూడ) 11. నవారు దీపక్ రెడ్డి ఈ కార్యక్రమంలో భక్తుల కోసం ?100 లక్కీ కూపన్ డ్రా నిర్వహించారు. ఈ లక్కీ డ్రా ద్వారా మరో లడ్డూను విజేతకు అందజేశారు. నవారు శ్రీ బ్రహ్మారెడ్డి లక్కీ డ్రా విజేతగా నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిరాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, అక్కెం కృష్ణ యాదవ్, టెంపుల్ కమిటీ అధ్యక్షులు హాజరయ్యారు. ముఖ్య అతిథులు ఇద్దరూ కలిసి వేలంలో దక్కించుకున్న లడ్డూను, అలాగే లక్కీ డ్రాలో గెలుచుకున్న మరో లడ్డూను సంబంధిత విజేతలకు అందజేశారు. ప్రగతి యూత్ అసోసియేషన్, ప్రగతి కాలనీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, యువత పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆయుర్వేద వైద్యాన్ని పల్లె ప్రజలకు చేరువ చేయాలి.

పంచాయతీరాజ్ మంత్రి ధన సరి అనసూయ సీతక్క



ములుగు జిల్లా లోకల్ గైడ్ : ఏటూరునాగారం ఆయుర్వేద ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు. జాతీయ ఆయుర్వేద దినోత్సవ శిబిరాన్ని ప్రారంభించిన :: రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆయుర్వేద వైద్య సేవలను మారుమూల గ్రామాల ప్రజలకు చేరువ చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆయుష్ విభాగం అధికారులకు సూచించారు.11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా బుధవారం ములుగు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని మంత్రి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ హేమంత్ సహదేవరావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, ఆయుర్వేదం పురాతన వైద్య విధానమని, గ్రామీణ ప్రజలు సేవలను సద్వినియోగం చేసుకునేలా విస్తృతంగా శిబిరాలు నిర్వహించాలని అన్నారు. పర్యాటకంతోపాటు రాబోయే కాలంలో వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.వైద్య సదుపాయాలు తక్కువగా ఉన్న మారుమూల గ్రామాలకు వైద్య బృందాలు వెళ్లాలని మంత్రి తెలిపారు. శిబిరాల తేదీలను ముందుగానే స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియజేసి, ఎక్కువ మంది ప్రజలు సేవలు పొందేలా చూడాలన్నారు. ఈ నెల 27న చిన్నబోయినపల్లిలో నిర్వహించనున్న కార్యక్రమంలో ఆయుర్వేద వైద్య బృందం పాల్గొనాలని కోరారు. ఏటూరునాగారంలోని ఆయుర్వేద ఆసుపత్రికి సిబ్బందిని ఏర్పాటు చేసేనట్లు మంత్రి పేర్కొన్నారు. ఆసుపత్రికి పక్కా భవనాలు, అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ బానోత్ రవిచందర్, వైద్య బృందం, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థి

- షాట్‌పుట్, 200 మీటర్ల పరుగులో ద్వితీయ స్థానం.
- జిల్లాస్థాయిలో సత్తాచాటి రాష్ట్ర పోటీలకు అర్హత.
- మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బ్యూలా.




లోకల్ గైడ్/బంట్వారం : మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థి ఎం. శ్రీహరి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికై పాఠశాలకు, మండలానికి గర్వకారణంగా నిలిచారు. రొంపల్లి గ్రామానికి చెందిన శ్రీహరి ప్రస్తుతం సెకండియర్ సీఈసీ చదువుతున్నారు. వికారాబాద్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అతడు ప్రతిభ కనబరిచారు. అండర్-18 విభాగంలో నిర్వహించిన షాట్‌పుట్, 200 మీటర్ల పరుగుపందెంలో ద్వితీయ స్థానాలు సాధించి సత్తా చాటారు. రెండు విభాగాల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. శ్రీహరి క్రీడా ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. చదువుతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలనే లక్ష్యంతో పాఠశాలలో ప్రోత్సాహం అందిస్తున్నామని వారు తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో శ్రీహరి ఈ విజయాన్ని సాధించాడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బ్యూలా మాట్లాడుతూ... విద్యార్థుల విద్యాభ్యాసంతోపాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. శ్రీహరి సాధించిన విజయం పాఠశాలకు, మండలానికి గర్వకారణమని అన్నారు. జిల్లాస్థాయి పోటీల్లో రెండు విభాగాల్లో ద్వితీయ స్థానాలు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఇదే ఉత్సాహం, పట్టుదలతో పాల్గొని మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన శ్రీహరిని పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి అభినందించారు. అతడికి శుభాకాంక్షలు తెలిపి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీడీలు స్వరూప, రామకృష్ణతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జ్వరాలతో పెరుగుతున్న రోగుల తాకిడి

- వర్షాలతో సీజనల్ వ్యాధుల విజృంభణ.
- అప్రమత్తంగా ఉండాలని వైద్యుల సూచన.
- పారిశుధ్యంపై దృష్టి పెట్టాలని ప్రజల విజ్ఞప్తి.



లోకల్ గైడ్/బంట్వారం : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జ్వరాలు, సీజనల్ వ్యాధులతో బాధపడుతున్న రోగుల తాకిడి పెరుగుతోంది. ఇటీవల కురుస్తున్న వర్షాలు, వాతావరణ మార్పుల నేపథ్యంలో జలుబు, దగ్గు, జ్వరాలతోపాటు ఇతర అనారోగ్య సమస్యలతో ప్రజలు పీహెచ్‌సీని ఆశ్రయిస్తున్నారు. దీంతో వైద్య కేంద్రంలో రోగుల రద్దీ కనిపిస్తోంది. దోమల బెడదతో ఆందోళన. వర్షాల కారణంగా గ్రామాల్లో పలుచోట్ల నీరు నిల్వ ఉండటంతోపాటు మురుగు కాలువల పరిసరాల్లో పిచ్చిగా పెరిగిన గడ్డి, చెత్తాచెదారంతో దోమల బెడద పెరుగుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డెంగీ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉండటంతో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. మురుగు కాలువలను శుభ్రం చేయడంతోపాటు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, కాలువల పక్కన పెరిగిన గడ్డిని తొలగించి అవసరమైన చోట మందులు పిచికారీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. జ్వరం, ఒళ్లు నొప్పులు, నీరసం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ వైద్య కేంద్రాన్ని సంప్రదించాలని వైద్యులు సూచిస్తున్నారు. వైద్యుల సలహా లేకుండా మందులు వాడకూడదని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు ఇళ్ల వద్ద నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు సంబంధిత శాఖలు గ్రామాల్లో పారిశుధ్య చర్యలను మరింత ముమ్మరం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## వినాయక మండపాలను దర్శించుకున్న బీజేపీ నేత..కంజర్ల కృష్ణమూర్తి

యూత్ అసోసియేషన్లకు అన్నదానానికి విరాళాలు అందజేత



పఠాన్ చేరు, సెప్టెంబర్ 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బీజేపీ సంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ సెల్ కన్వీనర్, కే కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ చైర్మన్ కంజర్ల కృష్ణమూర్తి పలు వినాయక మండపాలను దర్శించుకున్నారు. ఎల్బీజీ భారతి నగర్ డివిజన్‌లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం రామచంద్రపురం వినాయక మండపాన్ని, యేసయ్య హాస్పిటల్ రామాలయం వద్ద రామసేన యూత్ మండపాన్ని దర్శించుకుని పూజల కోసం చందా అందించారు. ఓల్డ్ ఎంఐజీ కాలనీలో బజరంగ్ సేన యూత్ అసోసియేషన్ మండపాన్ని దర్శించుకుని అన్నప్రసాద కార్యక్రమానికి, ఎల్బీజీ భారతి నగర్ స్వామి వివేకానంద పార్క్ ఎదురుగా స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ మండపాన్ని దర్శించుకుని అన్నదాన కార్యక్రమానికి విరాళం అందజేశారు. భారతి నగర్ విద్యుత్ నగర్ కాలనీలో బాల గణేష్ యూత్ నిర్వహించిన వినాయకుడిని దర్శించుకుని యువసేన సభ్యుల అన్నసమారాధనకు చందా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సునంద కృష్ణమూర్తి, రాజేందర్ చారి, సుజాత, సాయి వెంకట హర్ష చారి, అనిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ.. నవరాత్రులను ఉత్సాహంగా నిర్వహిస్తున్న యూత్ అసోసియేషన్లను అభినందించారు. వినాయకుని దయతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు.

## మాదారంలో వినాయక నిమజ్జనానికి సర్వం సిద్ధం

సర్పంచ్ ఉమా నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు.. చెరువును పరిశీలించిన ఉన్నతాధికారులు



కారేపల్లి (సింగరేణి ), సెప్టెంబర్ 23 (లోకల్ గైడ్ న్యూస్ ) : వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మాదారం చెరువులో నిర్వహించనున్న వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమానికి సర్వం సిద్ధం చేస్తున్నారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్థానిక సర్పంచ్ ఉమా నరేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. నిమజ్జన ప్రదేశం, వెళ్లే మార్గం, లైటింగ్, భద్రత తదితర అంశాలపై సర్పంచ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా మాదారం చెరువును సర్పంచ్ ఉమా నరేష్‌తో కలిసి ఎమ్మార్వో ఒగ్గుల రాజశేఖర్, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, ఆర్ఐ జగదీశ్, ఇందిరమ్మ డైరెక్టర్ అజ్మీరా నరేష్ పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో చెరువు వద్ద చేపట్టాల్సిన భద్రతా చర్యలు, నిమజ్జనానికి వెళ్లే మార్గం తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే ప్రజలకు రాకపోకల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మార్గాన్ని పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే రాత్రి వేళల్లో నిమజ్జన కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా సర్పంచ్ ఉమా నరేష్ ఆధ్వర్యంలో నిమజ్జన మార్గంలో ప్రత్యేకంగా లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేశారు. వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు ఏర్పాట్లను కూడా చేపట్టారు. చెరువు పరిసరాల్లో ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. నిమజ్జన సమయంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పంచాయతీ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉమా నరేష్ మాట్లాడుతూ.. వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పంచాయతీ తరఫున అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా అధికారులతో సమన్వయం చేసుకుంటున్నామని పేర్కొన్నారు. చెరువు పరిసరాల్లో పరిశుభ్రత, నిమజ్జన మార్గం, లైటింగ్, భద్రత తదితర అంశాలపై పంచాయతీ సిబ్బందికి సూచనలు చేశారు. నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారు. అధికారుల పరిశీలనలో నిమజ్జన ఏర్పాట్లపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణపయ్య...ప్రజలందరినీ చల్లంగా చూడయ్యా - ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్.

దుర్గా నగర్ లోని శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



రాజేంద్రనగర్, (లోకల్ గైడ్ ): గణపయ్య బజారందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దీవించు గణనాథా అంటూ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. దుర్గా నగర్ లోని శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి ప్రత్యేక పూజలో ఆయన పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సానెం జీవన్ గౌడ్, జె.మహేష్ గౌడ్, టి. ప్రేమ్ దాస్ గౌడ్, సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు జె. ఆనంద్ గౌడ్, జె. సత్యానందం గౌడ్, జె. సాయికిరణ్, శ్రీ సాయి గౌడ్, ప్రభానందం గౌడ్ , చందు, రాఘవేంద్ర గౌడ్, మిట్టు తేజ, రిత్విక్ గౌడ్ బాల్ రెడ్డి, మారయ్య, అక్కెం కృష్ణ యాదవ్, జి.వీర స్వామి, జి కృష్ణ యాదవ్, కళ్యాణ్, లక్ష్మా రెడ్డి, టి. బల్ రాజ్ గౌడ్, సింగం సాయి, రోహిత్ గౌడ్, మధు, హరీష్ గౌడ్, తాళ్ల గౌతం గౌడ్ లు కాలనీ పెద్దలు మహిళ భక్తులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


## నర్కూడ లో లడ్డూ రూ.3,15,000

## సొంతం చేసుకున్న మహేష్ గౌడ్



**శంషాబాద్, సెప్టెంబర్ 23 లోకల్ గైడ్:** శంషాబాద్ మండల పరిధిలో నర్కూడ శ్రీ మల్లికార్జున సంఘం గణనాథుడి బుధవారం లడ్డు వేలం పాట నిర్వహించగా 3 లక్షల 15వేల రూపాయలతో నర్కూడ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ యాదవ్ దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నవరాత్రులు గణనాధునికి ప్రత్యేక పూజలు చేసిన లడ్డును వేలం పాటలో దక్కించుకోవడం సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగేష్ యాదవ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద ముత్యాల తలంబ్రాల పంపిణీ



**గండిపేట్, సెప్టెంబర్ 23 లోకల్ గైడ్:** నార్సింగి సర్కిల్ మణికొండ డివిజన్ పరిధిలోని బుధవారం పలు వినాయక మండపాల వద్ద భక్తులకు శ్రీ భద్రాచలం సీతారాముల కళ్యాణం ముత్యాల తలంబ్రాలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సమన్వయకర్త, మీడియా కమ్యూనికేషన్స్ వాసిరెడ్డి నరేష్ ఆధ్వర్యంలో భద్రాచలం దేవాలయం నుంచి ప్రత్యేకంగా తెప్పించిన శ్రీ శ్రీ సీతారాముల కళ్యాణం ముత్యాల తలంబ్రాలను మణికొండ బిగోనియా గేటెడ్ కమ్యూనిటీ, పంచవటి కాలనీ, హుడా కాలనీ, ఎంప్లాయిస్ కాలనీ, చైతన్య కాలనీ, తదితరులు కాలనీ భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వినాయక చవితి పర్వదినాల్లో భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించడం తో పాటు శ్రీ సీతారాముల కళ్యాణం ముత్యాల తలంబ్రాలను భక్తులకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. భక్తి ఆధ్యాత్మికత సామాజిక సేవ కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలతో కలిసి ఇలాంటి పండగలను జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.

## శబరిమల పాదయాత్రకు పల్లె బ్రదర్స్ రూ.1.10 లక్షల విరాళం



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** షాద్‌నగర్: శ్రీ రుద్ర ఆర్యనాథన్ గోసేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గురుస్వామి సత్యనారాయణ రెడ్డి నేతృత్వంలో నిర్వహించనున్న శబరిమల మహా పాదయాత్రకు పల్లె బ్రదర్స్ ఆర్థిక సహాయం అందించారు. అక్టోబర్ 12న షాద్‌నగర్ నుంచి ప్రారంభమయ్యే ఈ మహా పాదయాత్రలో సుమారు 100 మంది అయ్యప్ప స్వాములు 37 రోజుల పాటు పాదయాత్రగా శబరిమలకు బయలుదేరనున్నారు. యాత్రలో భక్తులకు అవసరమైన వంట పాత్రల కోసం పల్లె బ్రదర్స్‌లో ఒకరైన పల్లె బాలేశ్వర్ రూ. 1,10,000 విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పల్లె బ్రదర్స్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని, భగవంతుడి కృప అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. శబరిమల పాదయాత్రకు సహకారం అందించిన పల్లె బ్రదర్స్‌కు శ్రీ రుద్ర ఆర్యనాథన్ గోసేవా ట్రస్ట్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

## బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు

### రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లలో కార్తిక్ రెడ్డి



**గండిపేట్, సెప్టెంబర్ 23 లోకల్ గైడ్:** నవరాత్రులు వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని బొజ్జ గణపయ్యకు రాజేంద్రనగర్ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి వేద పండితుల మంత్రోచ్చరణ మధ్య ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం నార్సింగి సర్కిల్ మణికొండ డివిజన్ పరిధిలోని శివాజీ నగర్ కాలనీ, బాబా సాహెబ్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో పూజలు అందుకుంటున్న పార్వతీ పుత్ర బొజ్జ గణపయ్య ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... గణనాథుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. భక్తి భావంతో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మణికొండ నాయకులు కార్యకర్తలు కాలనీ అధ్యక్షులు యువజన సంఘాల యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రహదారులకు తక్షణ మరమ్మతులు చేపట్టాలి...

### భక్తులకు ప్రమాదం జరిగితే అధికారులే బాధ్యత వహించాలి...




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో గణేష్ నిమజ్జనానికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రహదారులపై ఉన్న గుంతలను తక్షణమే పూడ్చి మరమ్మతులు చేపట్టాలని బెల్లంపల్లి తెలుగుదేశం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలుగుదేశం కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. బెల్లంపల్లి మండలంతో పాటు మున్సిపాలిటీ పరిధిలో జరగనున్న గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై సమావేశంలో చర్చించారు. బెల్లంపల్లి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల నుంచి నిమజ్జనానికి తరలివచ్చే భక్తులకు రహదారుల పరిస్థితి ఇబ్బందికరంగా మారిందని నాయకులు పేర్కొన్నారు. ముఖ్యంగా బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కన్నాల ఫ్లైఓవర్ నుంచి కాల్‌టెక్స్, శాంతిఖని ప్రాంతాల మీదుగా పోచమ్మగడ్డ చెరువు వరకు వెళ్లే రహదారులపై పెద్దఎత్తున గుంతలు ఏర్పడ్డాయని ఈ మార్గాల్లో గణేష్ విగ్రహాలను తీసుకెళ్లే వాహనాలతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో ప్రయాణించే అవకాశం ఉన్నందున ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్, స్థానిక ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్ లు వెంటనే స్పందించి నిమజ్జన మార్గాల్లోని గుంతలను పూడ్చి, రహదారులకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. నిమజ్జనానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ప్రాణాపాయం కలగకుండా అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని కోరారు. రహదారుల దుస్థితి కారణంగా ఏదైనా ప్రమాదం జరిగితే సంబంధిత అధికారులే బాధ్యత వహించాలని హెచ్చరించారు. గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా సంబంధిత అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బెల్లంపల్లి మండల అధ్యక్షుడు రామటెంకి హరిబాబు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి టి మణిరామ్ సింగ్, మల్లయ్య, గజ్జెల దుర్గయ్య, గంగాధర్ గౌడ్, జీవరత్నం, వెంకటేష్, రాజన్న, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యనగర్ కాలనీ సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నిక



**సిద్దిపేట, సెప్టెంబర్ 23( లోకల్ గైడ్ న్యూస్):** అయోధ్యనగర్ కాలనీ సొసైటీకి మంగళవారం రెండోసారి ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీ తిప్పారాజు గోపాల్‌రావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఉడుత రవీందర్, ఉపాధ్యక్షుడిగా శ్రీ గుండం లక్ష్మారెడ్డి, సహాయ కార్యదర్శిగా శ్రీ సబ్బని శ్రావణ్ కుమార్, కోశాధికారిగా శ్రీ బలంగ్ ప్రవీణ్ కుమార్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు కాలనీ అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతుల మెరుగుదల కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికల సందర్భంగా కాలనీ సభ్యులు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి.

**- అత్యవసరమైతేనే బయటకు రావాలి.. వాగులు, చెరువుల వైపు వెళ్లొద్దు.**

**- విద్యుత్ స్తంభాలు, తెగిపడిన తీగలు, చెట్ల కింద ఉండొద్దు.**

**- బంట్వారం ఎస్ఐ విమల.**




**లోకల్ గైడ్/బంట్వారం :** మండలంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బంట్వారం ఎస్ఐ విమల సూచించారు. వర్షాల తీవ్రత దృష్ట్యా ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ఆమె కోరారు. ముఖ్యంగా వర్షపు నీటితో నిండిన వాగులు, చెరువులు, కుంటల వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని హెచ్చరించారు. వర్షాల సమయంలో నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉన్నందున వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయకూడదని సూచించారు. చిన్నపిల్లలు, వృద్ధులు అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లకుండా కుటుంబ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వర్షాల కారణంగా రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో వాహనదారులు అప్రమత్తంగా ప్రయాణించాలని కోరారు. విద్యుత్ ప్రమాదాలపై జాగ్రత్తభారీ వర్షాల సమయంలో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, తెగిపడిన విద్యుత్ తీగలకు ప్రజలు దూరంగా ఉండాలని ఎస్ఐ సూచించారు. విద్యుత్ తీగలు తెగిపడి కనిపించినా వాటిని తాకకుండా, చుట్టుపక్కల వారిని అప్రమత్తం చేసి సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న నిర్మాణాల వద్ద నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితిలలో పోలీసులకు సమాచారం ఇవ్వాలి. వర్షాల కారణంగా ఎక్కడైనా ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినా, రహదారులు జలమయమైనా, విద్యుత్ తీగలు తెగిపడినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ విమల కోరారు. ప్రజల భద్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, వర్షాల సమయంలో అనవసర ప్రయాణాలను తగ్గించుకోవాలని ఆమె సూచించారు.

## దసరా పండుగ సొంతింట్లో చేసుకునే అదృష్టం దక్కుతుందా




**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** లక్కీ డ్రాలో డబుల్ బెడ్‌రూం ఇల్లు వచ్చిందన్న ఆనందం లబ్ధిదారుల కళ్లలో కనిపించిందని, కనీసం ఈ దసరా పండుగకైనా మన సొంతింట్లో ఉంటామా అని ఎన్నో ఆశలు పెట్టుకున్నారని కానీ రోజులు గడుస్తున్నా ఇల్లు పట్టాలు అందకపోవడంతో ఆ ఆనందం కాస్తా ఆవేదనగా మారుతోందని ఎంసిపిఐ యు జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ అన్నారు. ఇల్లు వచ్చిందని సంతోషపడాలా, పట్టా రాలేదని బాధపడాలా దసరా పండుగకు కొత్త ఇంట్లో దీపాలు వెలిగిస్తామా లేక ఇప్పటివరకు ఉంటున్న కిరాయి ఇంట్లోనే పండుగ జరుపుకోవాల్సి వస్తుందా అన్న ఆందోళన లబ్ధిదారుల్లో నెలకొందని అన్నారు. పేదల సొంతింటి కలను కాగితాలపై కాకుండా చేతికి పట్టా ఇచ్చి నిజం చేయాలని లబ్ధిదారులు ఎమ్మెల్యే ను కోరుతున్నారని, అధికారులు స్పందించి లబ్ధిదారుల బాధను అర్థం చేసుకుంటారా లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లక్కీ డ్రాలో వచ్చిన లబ్ధిదారులకు అందరికి డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని, లేనియెడల లబ్ధిదారులతో కలిసి కాంట చౌరస్తాలో నిరాహార దీక్షలు, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, మండల కార్యదర్శి తోగరి రాహుల్, శంభోజి రాజేష్, శివ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ నగర్‌లో ఘనంగా గణనాథుని ప్రత్యేక పూజలు

### -బీఆర్ఎస్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా, హరిశంకర్ యాదవ్ హాజరు



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 23 (తరణం ప్రతినిధి కృష్ణ): నల్లగండ్ల డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్‌లో బాలకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపం వద్ద ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు హరిశంకర్ యాదవ్‌తో కలిసి శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, వెంకట్ రెడ్డి, నారాయణ, సురేష్‌తో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాధా నగర్ కాలనీలో లడ్డు వేలం

## పాటలో పెంటా రెడ్డి రూ. 7.02 లక్షలకు సొంతం



**గండిపేట్, సెప్టెంబర్ 23 లోకల్ గైడ్:** రాజేంద్రనగర్ సర్కిల్ 121 డివిజన్ పరిధిలోని రాధానగర్ కాలనీ లో హనుమాన్ ఆలయంలో శ్రీ మహాగణపతి లడ్డు వేలం పాట బుధవారం నిర్వహించారు. ఈ వేలం పాటలో పెంటా రెడ్డి రూ .7.02 లక్షల సొంతం చేసుకోగా మహిళా విభాగానికి 3.27 రేణుక రెడ్డికి సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ ప్రతినిధి పద్మావతి పాపయ్య యాదవ్, కాలనీ అధ్యక్షులు, అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఖర్గేను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే.



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** న్యూ ఢిల్లీలోని ఇందిరా భవన్ ఏఐసిసి జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన పలు కార్యక్రమాలు, పార్టీ కార్యకలాపాలపై ఇరువురు సు దీర్ఘంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్రంలో, బెల్లంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకలాపాలు, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటు, ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత చేరువ చేయడం వంటి అంశాలపై చర్చించారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలను ఖర్గే దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంస్థాగత కార్యక్రమాలు, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు, నియోజకవర్గ స్థాయిలో పార్టీ బలోపేతానికి సంబంధించిన అంశాలను ఆయన వివరించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తీసుకుంటున్న చర్యలు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయం, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాల అమలు తదితర అంశాలను ఎమ్మెల్యే వివరించారు.

## గాదెపాడులో గణపయ్య సేవ..

## రంజిత్ కుమార్ ప్రత్యేక శ్రద్ధ

### నిమజ్జన వేడుకలతో పాటు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి..

### వర్షాన్ని లెక్కచేయకుండా ప్రజల కోసం సేవలు






కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 23 (లోకల్ గైడ్ న్యూస్) : గాదెపాడు గ్రామంలో వినాయక నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. భారీ వర్షాల ప్రభావం ఉన్నప్పటికీ నిమజ్జన కార్యక్రమానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా స్థానిక సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. వర్షాల కారణంగా గాదెపాడు గ్రామంలోని రహదారులు జలమయం కావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గమనించిన సర్పంచ్ రంజిత్ కుమార్ వెంటనే స్పందించారు. గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గ్రామంలో పర్యటించి, రహదారులు, మోరలు, కాలువల వద్ద పేరుకుపోయిన చెత్త, చెదారాన్ని తొలగించేలా చర్యలు చేపట్టారు. ప్రజల ఆరోగ్యం, గ్రామ పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. మరోవైపు వినాయక నిమజ్జన కార్యక్రమానికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లను సర్పంచ్ స్వయంగా పరిశీలించారు. ఒకవైపు గణనాథునిపై భక్తి.. మరోవైపు గ్రామ ప్రజలపై బాధ్యత అనే విధంగా నిమజ్జన వేడుకల్లో పాల్గొంటూనే ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించారు. సింగరేణి మండల అధికారుల సూచనలు, సలహాలను పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారు. భక్తులతో కలిసి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ రంజిత్ కుమార్ గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు. గ్రామ ప్రజల సుఖసంతోషాలు, ఆరోగ్యం కోసం గణనాథుని ఆశీస్సులు కోరారు. నిమజ్జన వేడుకల సందర్భంగా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజల సమస్యల పరిష్కారానికి, గ్రామ పరిశుభ్రతకు సర్పంచ్ రంజిత్ కుమార్ చూపిన చొరవపై గ్రామస్థులు ప్రశంసలు వ్యక్తం చేశారు. గణపయ్య నిమజ్జన ఏర్పాట్లతో పాటు ప్రజల ఆరోగ్యం, పారిశుద్ధ్యాన్ని కూడా సమానంగా పరిగణించడం పట్ల పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నన్నెబోయిన ఉపేందర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పంచాయతీ అధికారులు, సిబ్బంది, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు.

## కేపీహెచ్‌బీ-వేవ్‌రాక్ మార్గంలో ప్రత్యేక బస్ లేన్‌పై ట్రయల్ రన్

### -పీక్ అవర్స్‌లో ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు సాధ్యాసాధ్యాల పరిశీలన



**సైబరాబాద్, సెప్టెంబర్ 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** కేపీహెచ్‌బీ నుంచి వేవ్‌రాక్ వరకు టీజీఎస్‌ఆర్టీసీ, ఐటీ కంపెనీల బస్సులకు ప్రత్యేక బస్ లేన్ ఏర్పాటు చేసే ప్రతిపాదనపై ట్రయల్ రన్ నిర్వహించారు. రద్దీ సమయాలలో బస్సుల వేగవంతమైన రాకపోకలు, ట్రాఫిక్ రద్దీ తగ్గింపు లక్ష్యంగా రవాణా శాఖ, టీజీఎస్‌ఆర్టీసీతో గతంలో జరిగిన చర్చలకు కొనసాగింపుగా ఈ పరిశీలన చేపట్టారు. రోడ్డు, నగర ప్రణాళిక నిపుణులతో కలిసి నిర్వహించిన ట్రయల్ రన్‌లో ట్రాఫిక్ ప్రవాహం, రహదారి సామర్థ్యం, ప్రత్యేక బస్ లేన్ సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. బస్సులు వేగంగా వెళ్లేందుకు కనీస స్టాప్‌లతో ప్రత్యేక మార్గం ఏర్పాటు చేసే అంశాన్ని కూడా పరిశీలించారు. ముఖ్యంగా పీక్ అవర్స్‌లో జేఎన్‌టీయూ-బయోడైవర్సిటీ కారిడార్‌లో ట్రాఫిక్ రద్దీ తగ్గించే చర్యలపై అధ్యయనం చేశారు. ఈ ట్రయల్ రన్‌లో సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్‌ప్రీత్ సింగ్, డీసీపీ ట్రాఫిక్-2, శేషాద్రిణి రెడ్డి, టీజీఎస్‌ఆర్టీసీ ఈడీ శ్రీధర్, ఎస్సీఎస్సీ సీఈఓ నవీద్ అలం ఖాన్ తో పాటు ఇతర అధికారులు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


# డి సి సి ప్రధాన కార్యదర్శి గా ఆనంద్ గౌడ్

నియామక పత్రం అంద జేసినవంశీ చందర్ రెడ్డి



**నారాయణ పేట సెప్టెంబర్ 23 :** నారాయణ పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్య దర్శి గా మాగనూరు మండ ల కేంద్రానికి చెందిన ఆనం ద్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు, బుధవారం నారా యణపేటలో జిల్లా అధ్య క్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమా వేశానికి సి డబ్ల్యూ సి సభ్యులు వంశీ చందర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొ న్నారు, ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన ఆనంద్ గౌడ్ కు నియామక పత్రము అందజేశారు, ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ అభి వృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు, పార్టీ నాపై నమ్మ కం ఉంచి జిల్లా పదవి ఇచ్చి నందుకు సిఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, వంశీ చందర్ రెడ్డి, లకు కృతజ్ఞతలు తెలియ జేశారు, ఈ కార్యక్రమం లో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రసన్న రెడ్డి, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, మక్తల్ మున్సిపల్ చైర్మన్ మానస హన్మంత్, జిల్లా నాయకులు సలీమ్,

మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివరాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు,

# అరుణమ్మ నియామకం పట్ల బంగ్లా హార్షం



**నారాయణ పేట సెప్టెంబర్ 23** బీజేపీ జాతీయ అధ్య క్షులు నితిన్ నబీన్ పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ ను తమిళనాడు రాష్ట్ర సహ ఇంచార్జీగా నియమిం చడం పట్ల బిజెపి రాష్ట్ర నాయకులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ,బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ కు కృతజ్ఞతలు తెలిపారు.నియమితులైన అరుణమ్మ కు హృద యపూర్వక అభినందనలు తెలిపారు.

ఫోటో రైట్ అప్:10.అరునమ్మ కు అభినందనలు తెలిపిన బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి

## జవహర్ నవోదయ విద్యా లయంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టర్ ప్రియాంక



**నారాయణపేట సెప్టెంబర్ 23:** జవహర్ నవోదయ విద్యాలయాల్లో 2027 బి28 సంవత్సరానికి 9వ, 11వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి నిర్వహించనున్న లాటరల్ ఎంట్రీ సెలక్షన్ టెస్ట్ (రాజూరు--2027) కు అర్హు లైన విద్యార్థులు ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. జవ హర్ నవోదయ విద్యాలయ సమితి, హైదరాబాద్ ప్రాం తం ఆధ్వర్యంలో నిర్వహిం చనున్న ఈ ప్రవేశ పరీక్షకు సంబంధించి ఆన్‌లైన్ దర ఖాస్తుల స్వీకరణ ప్రక్రియ 2026 సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభమైం దన్నారు. సెప్టెంబర్ 30, 2026 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపా రు.9వ తరగతి రాజూరు కోసంవ్ర్జూంhttps://cbseitms.nic.in/2026/nvsix/_9,11 LEST https://cbseitms.nic.in/2026/nvsxi_11/ అర్హులైన విద్యార్థులు పై ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లాటరల్ ఎంట్రీ సెలక్షన్ టెస్ట్ 2027 ఏప్రిల్ 10వ తేదీన నిర్వ హించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, గుర్తిం పు పొందిన ఉన్నత పాఠ శాలలప్రధానోపాధ్యాయులు, జిల్లా విద్యాశాఖ అధికారులు, మండల విద్యాధికారులు అర్హులైన విద్యార్థులకు ఈ అవకా శంపై విస్తృతంగా అవగాహ న కల్పించాలని సూచించా రు. విద్యార్థులు, తల్లిదం డ్రులకు పరీక్షకు సంబం ధించిన వివరాలను తెలి యజేసి గరిష్టంగా దరఖా స్తులు నమోదయ్యేలా చర్యలు చేపట్టాలని కోరా రు.జవహర్ నవోదయ విద్యాలయాల్లో 9వ, 11వ తరగతుల్లో ప్రవేశం పొందేం దుకు అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## హౌసింగ్ లబ్ధిదారుల జాబితాను వారం రోజుల్లో పూర్తి చేయాలి

పెండింగ్ కేసులను పరిశీ లించి అర్హులకు వెంటనే మంజూరు ప్రక్రియ పూర్తి చేయాలి.

జిల్లా కలెక్టర్ ప్రియాంక.



నారాయణపేట సెప్టెంబర్ 23 : జిల్లాలో గృహ నిర్మాణా నికి సంబంధించి అర్హులైన లబ్ధిదారుల జాబితాలను పూర్తి స్థాయిలో పరిశీలించి, ఎల్-1, ఎల్-2, ఎల్-3 కేటగి రీల వారీగా వివరాలను సి ద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో కొడం గల్ నియోజక వర్గంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా లు - పురోగతి పై సంబంధి త శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటికే గుర్తించిన లబ్ధిదా రుల వివరాలను మరోసారి పరిశీలించి, గృహ నిర్మాణా నికి అర్హత ఉన్న వారందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకా రం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాల న్నారు. ఆధార్ తదితర అవసరమైన వివరాలు అందుబాటులో లేని వారి వివరాలను కూడా మూడు రోజుల్లో సేకరించి జాబి తాలను పూర్తి చేయాలని సూచించారు.గృహ నిర్మా ణానికి సంబంధించి అర్హత కలిగిన కేసులలో అవసర మైన ధ్రువీకరణ, శాఖాప రమైన పరిశీలన, మంజూ రు తదితర ప్రక్రియలను నిబంధనల ప్రకారం వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత అధికారుల స్థాయిలో పూర్తి చేయాల్సిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, అవసరమైన ప్రతిపాదనలను సమర్పిం చాలన్నారు.భౌతికంగా నిర్మాణానికి అనుకూలంగా లేని, క్లిష్టమైన లేదా గ్రౌండిం గ్ కాని కేసులను ప్రత్యేకం గా గుర్తించి, వాటి వివరా లను వేరుగా సమర్పించా లని సూచించారు. మిగిలిన అర్హులైన లబ్ధిదారుల కేసు లను ఆలస్యం చేయకుండా ముందుకు తీసుకెళ్లాలని స్పష్టం చేశారు.హౌసింగ్ పనుల పురోగతిపై వచ్చే వారంలో మరోసారి సమీక్ష నిర్వహించనున్నందున, అప్పటిలోగా అవసరమైన జాబితాలు, ప్రతిపాదనలు, పెండింగ్ వివరాలను సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారు లను ఆదేశించారు. అలాగే ఆర్అండ్‌బీ, పీఆర్ తదితర శాఖలు మున్సి పాలిటీ పరిధిలో చేపట్టా ల్సిన పనులకు సంబం ధించిన జాబితాలను కూడా సమగ్రంగా సిద్ధం చేసి, ప్రాధాన్యతా క్రమంలో ప్రతిపాదనలు సమర్పించా లని సూచించారు. అవస రమైన రోడ్లలో ప్రాధాన్యత ను నిర్ణయించి తుది జాబి తాను అందించాలని అధికారులను ఆదేశిం చారు.గతంలో వివిధ కారణాలతో నష్టపోయిన కుటుంబాలకు అందించిన సహాయానికి సంబంధించిన కేసుల్లో, ఇప్పటికేమంజూరు పొంది పనులు ప్రారంభమై న వాటి వివరాలను కూడా సమర్పించాలని కలెక్టర్ సూచించారు. అదనపు నిధులు అవసరమైన కేసు లకు ప్రత్యేకంగా ప్రతిపా దనలు పంపాలని, అందు బాటులో ఉన్న మొత్తం కోటా ఆధారంగా తదుపరి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేసి, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. ఈ సమా వేశంలో డీ డబ్ల్యు ఓ రాజేందర్ గౌడ్, హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, కోస్గి, మద్దూరు మున్సిపల్ కమిషనర్లు నాగరాజు, శ్రీకాంత్, కొడంగల్ నియోజక వర్గానికి చెందిన అన్ని మండలాల ఎంపీడీవో లు, హౌసింగ్, ఆర్ అండ్ బీ, పీ ఆర్ శాఖకు చెందిన ఏ ఈ లు పాల్గొన్నారు.

# ములుగు మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

15 కోట్లతో అథ్లెటిక్ స్టేడియం ఏర్పాటుకు ప్రతిపాదనలు





**ములుగు జిల్లా లోకల్ గైడ్ :** ములుగు పట్టణ సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. బుధవారం ములుగు మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు లక్ష్మీనగర్‌లో 5.95 కోట్ల పంచాయతీరాజ్ శాఖ నిధులతో నిర్మించిన ఈస్ట్ రోడ్డును జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ములుగు పట్టణ విస్తరణకు అనుగుణంగా రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. బృందావనం కాలనీ, లక్ష్మీనగర్ కాలనీల్లో నివాసాలు విస్తరించడంతో స్థానికుల రాకపోకలకు మెరుగైన సౌకర్యం కల్పించేందుకు సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. గతంలో మంజూరైన రహదారి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమన్నారు. ములుగు గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో మంజూరైన అభివృద్ధి పనులతోపాటు మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత పెరిగిన అవసరాలకు అనుగుణంగా కొత్త ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో అవసరమైన రహదారులు, మురుగునీటి కాలువలు, తాగునీటి సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.ములుగు మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి ట్యాంకులు, తోపుకుంట మినీ ట్యాంక్‌బండ్, అంతర్గత రహదారులు, స్మశానవాటిక అభివృద్ధికి మున్సిపల్ పాలకవర్గం సమర్పించిన వినతులను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆయా పనులకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని అధికారులను ఆదేశించారు.ములుగు జిల్లా సమగ్రాభివృద్ధికి వివిధ శాఖల సమన్వయంతో నిరంతరం పనులు చేపడుతున్నట్లు మంత్రి వెల్లడించారు. మంజూరైన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడంతోపాటు కొత్తగా అవసరమైన పనులకు ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించి ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ములుగులో 15 కోట్లతో అథ్లెటిక్ స్టేడియం ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు మంత్రి తెలిపారు. నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ఇటీవల ప్రారంభించుకున్నామని, జిల్లా ఎస్పీ కార్యాలయ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.ములుగు పరిసర ప్రాంతాల్లో పర్యాటక సదుపాయాలను విస్తరించేందుకు పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం పరిసరాల్లో పర్యాటకులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.మల్లూరు క్షేత్ర అభివృద్ధికి చేపట్టాల్సిన పనులను నిర్మాణ నిపుణులతో క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్ర అంచనాలు రూపొందించనున్నట్లు చెప్పారు. అవసరమైన మిగతా పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు తెలిపారు.మేడారం సమ్మక్క--సారలమ్మ క్షేత్ర పరిసరాల్లో భక్తులు, స్థానికులకు మెరుగైన సేవలు అందించేందుకు 30 పడకల ఆసుపత్రి, రహదారులు--భవనాల శాఖ అతిథిగృహం, అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు దిశగా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. జాతర ప్రాధాన్యం, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అవసరమైన మౌలిక సదుపాయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.మారుమూల గ్రామాలకు అనుసంధాన రహదారులు, గ్రామాల్లో సీసీ రోడ్లు, తాగునీటి సదుపాయాలు, నీటి ట్యాంకుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన రవాణా, తాగునీటి వసతులు అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతుల ధాన్యం నిల్వ సమస్య పరిష్కారానికి ప్రతి మండలంలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో గోదాం నిర్మించేందుకు వ్యవసాయ శాఖకు నివేదికలు సమర్పించినట్లు వెల్లడించారు. ప్రతిపాదనల పరిశీలన అనంతరం గోదాముల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.జిల్లా అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు భాగస్వాములు కావాలని మంత్రి కోరారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులపై సూచనలు, సలహాలు అందించాలని తెలిపారు. మంజూరైన పనులను నాణ్యతతో వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ బానోత్ రవిచందర్, స్థానిక కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమర్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్....



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** వినాయక నవరాత్రుల అనంతరం నిర్వహించే నిమర్జన కార్యక్రమాన్ని సామరస్యంతో,ప్రశాంత వాతావరణంలో సజావుగా జరుపుకోవాలని,అవసరమైన ఏర్పాట్లు సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని దండేపల్లి మండలం గూడెంలో నిమర్జనం ప్రాంతాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్,ఎస్ఐ లతో కలిసి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని,నిమజ్జన ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు.మండలంలోని ద్వారక గ్రామంలో కొనసాగుతున్న షెడ్యూల్డ్ తెగల బాలుర సంక్షేమ వసతి గృహం పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు,రిజిస్టర్లు,విద్యా బోధన,పరిసరాలను పరిశీలించారు.ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని,ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు.9వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు.మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే,మండల పరిషత్ అభివృద్ధి అధికారితో కలిసి సందర్శించి భోజనశాల,అదనపు గదులు,వంటశాల,సామాగ్రి నిల్వ గది,వసతి సదుపాయాలను పరిశీలించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని,విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఆహారం తయారీ సమయంలో శుభ్రత నిబంధనలు పాటించాలని,తాజా కూరగాయలు,నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని సిబ్బందికి సూచించారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని,విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు.విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని,ప్రభుత్వ విద్యా వ్యవస్థపై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలని తెలిపారు.అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వరిశీలించారు.వ్యాపింగ్ కాని,అనమలిస్ జాబితాలో ఉన్న ఓటర్లకు అందించిన నోటీసులకు సంబంధించి ఓటర్లు సమర్పిస్తున్న ధ్రువపత్రాలను పరిశీలన పారదర్శకంగా,వేగవంతంగా చేపట్టాలని,అర్హత గల ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు,మందుల నిల్వలు,రిజిస్టర్లు పరిశీలించారు.రోగులతో మాట్లాడి వారికి కల్పిస్తున్న సదుపాయాల వివరాలను తెలుసుకున్నారు.గర్భిణులు సమయానుసారంగా అవసరమైన పరీక్షలు చేసుకొని సకాలంలో పౌష్టిక ఆహారం,మందులు తీసుకోవాలని,ప్రసవం ఆసుపత్రిలోని చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు.పిల్లలకు అందించవలసిన టీకాలను సకాలంలో అందించాలని,ఆ దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.వైద్యులు,సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని,ఎల్లవేళలా అందుబాటులో ఉంటు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు.ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.



# పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం

చల్లా వంశీచందర్ రెడ్డి.




నారాయణపేట సెప్టెంబర్ 23 : పదేళ్లుగా పార్టీ కోసం కష్టపడి అధికారంలోకి వచ్చేలా కృషి చేసిన ప్రతి కార్యకర్తను,నాయకులను పార్టీ అధిష్టానం గుర్తించి వారికి సముచిత స్థానం కల్పిస్తుందని కాంగ్రెస్ సిడబ్ల్యూసి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే డా.చల్లా. వంశీ చందర్ రెడ్డి అన్నారు.బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్‌లో జిల్లా కాంగ్రెస్ కార్యవర్గం,బ్లాక్, మండల,పట్టణ అధ్యక్షుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా సీడబ్ల్యూసీ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే డా.చల్లా వంశీచందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులను సన్మానించి,వారికి నియామక పత్రాలను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి నాయకుడు, కార్యకర్తకు సముచిత గుర్తింపు కల్పించేలా అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని తెలిపారు.బీజేపీ పార్టీ వాట్సాప్ యూనివర్సిటీ ద్వారా చేస్తున్న మత రాజకీయాలను కాంగ్రెస్ శ్రేణులు తిప్పికొట్టి ప్రజలకు వాస్తవాలను వివరించాలని పిలుపునిచ్చారు.గత బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ కొత్త పథకాలను అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కార్యకర్తలు కృషి చేయాలని, ప్రభుత్వ కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని కోరారు.డీసీసీ అధ్యక్షులు కే. ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా నిర్వహించి ప్రజలతో నిరంతరం మమేకం కావాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు చేరేలా కార్యకర్తలు చొరవ చూపాలని కోరారు. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభించేలా నాయకత్వం కృషి చేస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

పీఏసీ సమావేశంలో పార్టీ అంతర్గత వ్యవహారాలపై చర్చ...

అంతకుముందు డీసీసీ అధ్యక్షులు కే. ప్రశాంత్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశం జరిగింది.పార్టీ అంతర్గత వ్యవహారాలపై చర్చించిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే,మంత్రిల సమన్వయంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేసేలా పీఏసీ సభ్యులు చొరవ తీసుకోవాలని సీడబ్ల్యూసీ సభ్యులు డా.చల్లా వంశీచందర్ రెడ్డి సూచించారు.ప్రతి నెల రెండో శనివారం తప్పనిసరిగా జిల్లా, మండల, గ్రామ స్థాయిలో పీఏసీ సమావేశాలు నిర్వహించాలని,క్షే త్ర స్థాయిలో పార్టీ కార్యకర్తలతో మాట్లాడి వారి సమస్య తెలుసుకోవాలని సూచించారు.వరుసగా మూడు సమావేశాలకు కారణం లేకుండా గైర్హాజరయ్యే సభ్యులకు నోటీసులు జారీ చేసి కమిటీ నుంచి తొలగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల. విజయ్ కుమార్, మక్తల్, కోస్గి మున్సిపల్ చైర్మన్ వాకిటి మానస,నరేందర్,మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. సలీం, పార్టీ వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు ఎండి. గౌస్, గొల్ల. కృష్ణయ్య, ప్రసన్న రెడ్డి, గాజుల శివకుమార్, వెంకటయ్య, శరణ్ నాయక్, బోయ శరణప్ప, రాజేశ్వర్ గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు, అధికార ప్రతినిధి సంతోష్ కుమార్, ఎల్కోటి జనార్దన్ రెడ్డి, మనోహర్ గౌడ్,మండల అధ్యక్షులు కోట్ల. రవీందర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్,అనంద్,బ్లాక్ అధ్యక్షులు సుధాకర్, విద్యాసాగర్,పళ్ళ అనిల్, అన్న కిష్టప్ప, రఘువర్ధన్ రెడ్డి, రఘుపతి రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్లు ఇదప్ప, వెంకట్రాంరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి

## అరుణమ్మ నియామకం రాష్ట్ర బిజెపి నేతల హర్షం





**నారాయణ పేట సెప్టెంబర్ 23 :** పాలమూరు పార్ల మెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ తమిళనాడు రాష్ట్ర సహా ఇంచార్జీగా నియామకం కావడం పట్ల పట్ల బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు కే. రతంగ్ పాండు రెడ్డి,పగుదాకుల శ్రీనివాసులు,జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.అరునమ్మను నియమించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ,బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ కు కృతజ్ఞతలు తెలిపారు.నియమితులైన అరుణమ్మ కు హృద యపూర్వక అభినందనలు తెలిపారు.ఆరునమ్మ నేతృత్వంలో తమిళనాడు లో బిజెపి పటిష్టం అవుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

## డోలారోహణ కార్యక్రమం లో పాల్గొన్న లయన్ రవికుమార్ గౌడ్



**నారాయణపేట సెప్టెంబర్ 23 :** నారాయణపేట మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం జరిగిన గుడిసె నరసింహ కుమారుని డోలారోహణ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట అధ్యక్షులు లయన్ రవికుమార్ గౌడ్ హాజరై దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.గుడిసె నరసింహతో లయన్ రవికుమార్ గౌడ్ కి ఎన్నో సంవత్సరాలుగా ఉన్న సన్నిహిత మైత్రి, ప్రేమాను రాగాల బంధం నేపథ్యంలో ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా హాజరై, నూతన దంపతులను ఆశీర్వదించి హృదయపూర్వక శుభాభి నందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మక్తల్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ మణికంఠ గౌడ్,జనసేన నారాయణ పేట ఇన్‌చార్జి విష్ణువర్ధన్ రెడ్డి,లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట సెక్రటరీ లయన్ మోహన్ కుమార్ కోన,వారియర్స్ డిఫెన్స్ అకాడమీ ఇన్‌చార్జి,కోచ్ లయన్ ఎస్. చక్రవర్తి, శ్రీనివాసులు తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

## ఈసీఈలో కల్లకుంట సునీలకు పీహెచ్.డీ

**వైర్‌లెస్ సెన్సార్ నెట్‌వర్క్‌ల ఆప్టిమైజేషన్‌పై గీతం పరిశోధకురాలి ప్రత్యేక పరిశోధన**



**పఠాన్ చేరు, సెప్టెంబర్ 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** హైదరాబాద్ గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్‌లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ) విభాగ పరిశోధక విద్యార్థిని కల్లకుంట సునీల పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించారు. సెంట్రాలిటీ కొలతలపై దృష్టి సారించి, గ్రాఫ్ థియరీ టెక్నిక్‌లను ఉపయోగించి కీలక నోడ్ గుర్తింపు ద్వారా వైర్‌లెస్ సెన్సార్ నెట్‌వర్క్‌ల ఆప్టిమైజేషన్' అనే అంశంపై ఆమె పరిశోధన చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ విషయాన్ని ఆమె పరిశోధన మార్గదర్శకులు, ఈసీఈ విభాగ అధ్యాపకులు డాక్టర్ ఎ.శ్రీనివాస్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ అంతర్ విభాగ పరిశోధన వైర్‌లెస్ సెన్సార్ నెట్‌వర్క్‌ల శక్తి సామర్థ్యం, విశ్వసనీయత, స్థితిస్థాపకత, డేటా ప్రసార సామర్థ్యాలను మెరుగుపరచడానికి గ్రాఫ్ థియరీ, గణాంకాలు, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లను ఏకీకృతం చేస్తుందని ఆయన వివరించారు. ఈ పరిశోధన పర్యావరణ పర్యవేక్షణ, ప్రెసిషన్ వ్యవసాయం, పారిశ్రామిక ఆటోమేషన్, ఆరోగ్య సంరక్షణ, విపత్తు నిర్వహణ, రక్షణ నిఘా వంటి రంగాలలో ఉపయోగపడుతుందని తెలిపారు. తన డాక్టరేట్ ప్రస్థానంలో డాక్టర్ సునీల పది పరిశోధనా పత్రాలను ప్రచురించడంతో పాటు, ఐఐటీ హైదరాబాద్, బిట్స్ పిలానీ హైదరాబాద్ ప్రాంగణాలలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులలో తన పరిశోధనను సమర్పించారు. డాక్టర్ సునీల సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ.పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం యాజమాన్యం, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది అభినందనలు తెలిపారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె పరిశోధన, వృత్తిపరమైన ప్రయత్నాలలో నిరంతర విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## వరుస దొంగతనాలకు పాల్పడుతున్న 6గురు అరెస్ట్...

50వేల నగదు,2ద్విచక్ర వాహనాలు స్వాధీనం.



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ బెల్లంపల్లి డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో తాళం వేసిన ఇళ్లు,దుకాణాలు,వ్యవసాయ భూముల్లోని ట్రాన్స్‌ఫార్మర్లను లక్ష్యంగా చేసుకుని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న 6గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.వారి వద్ద నుండి 50వేల నగదు,2ద్విచక్ర వాహనాలు,10కిలోల కాపర్ వైర్,5సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని ఎసిపి తెలిపారు.రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా,మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్ ఆదేశాల మేరకు,బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్,తాండూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దేవయ్యల పర్యవేక్షణలో తాండూర్ పోలీసులు ప్రత్యేకంగా దర్యాప్తు చేపట్టి తాండూర్,భీమిని, బెల్లంపల్లి,నెన్నెల్,తాళ్లగురిజాల,తిర్యాని,రెబ్బెన పోలీస్ స్టేషన్ల పరిధిలో జరిగిన దొంగతనాలపై దర్యాప్తు చేపట్టి,సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకొని అనంతరం వారిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరు పరిచినట్లు ఎసిపి తెలిపారు.బోయపల్లి బోర్డు నార్లపూర్ గ్రామంబండి నీలేష్,కత్తెర్ల గ్రామానికి చెందిన దూల రాజేశం,మీసాల బిక్షపతి,దూల సుఘ్రీవ్,బట్వాన్ పల్లి గ్రామానికి చెందిన ఈగం రాజేష్, అదేవిధంగా రోల్లపాడు కు చెందిన రెబ్బెన శ్రీకాంత్ లను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు ఎసిపి తెలిపారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి నిందితులను పట్టుకోవడంలో విశేష కృషి చేసిన హెడ్ కానిస్టేబుళ్లు టి రాజేశ్వర్,ఎం రాము,వి తిరుపతిరెడ్డి,కానిస్టేబుళ్లు ఎం విజయ్ కుమార్,బి తిరుపతి లను ఎసిపి ప్రత్యేకంగా అభినందించి,నగదు రివార్డు అందజేశారు.

## కష్టంలో తోడుగా.. కనకం ఉపేందర్‌కు మనిషా లక్ష్మి భరోసా

**చింతలపాడులో యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకురాలు**





**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 23,(లోకల్ గైడ్ న్యూస్ ) :** సింగరేణి మండలం మోట్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చింతలపాడు గ్రామానికి చెందిన కనకం ఉపేందర్‌ను వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకురాలు బానోతు మనిషా లక్ష్మి పరామర్శించారు. ఈ సందర్భంగా ఉపేందర్‌ను ఆప్యాయంగా పలకరించి, ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి, ప్రస్తుతం ఎదుర్కొంటున్న పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బానోతు మనిషా లక్ష్మి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. కష్టకాలంలో పార్టీ శ్రేణులకు తోడుగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వారి అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉండేందుకు కృషి చేస్తామని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఏ సమయంలోనైనా అండగా నిలుస్తూ వారి యోగక్షేమాలను తెలుసుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆమె తెలిపారు. కనకం ఉపేందర్ త్వరగా కోలుకుని ఆరోగ్యంగా ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ పరామర్శ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు, యువకులు ఆమె వెంట ఉన్నారు.

## ఆదివాసీల భూమి హక్కులను కాలరాస్తున్న రెవిన్యూ అధికారులు

**-వాజేడు తహసీల్దార్ ను తక్షణమే బదిలీ చెయ్యాలి..**

**ఏ.ఎన్.ఎస్ మండల అధ్యక్షులు మోడెం నాగరాజు**



**వాజేడు, లోకల్ గైడ్ ప్రతినిధి :-** ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ఆదివాసి రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష బుధవారానికి రెండో రోజుకు చేరుకున్నాయి.రెండో రోజు దీక్షలను ఆదివాసీ నవనిర్మాణ సేన మండల అధ్యక్షులు మోడెం నాగరాజు రైతులకు పూల దండలు వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ వాజేడు తహసీల్దార్ శ్రీనివాసరావు మండలం లోని ఆదివాసీల భూ సమస్యలను పట్టించుకోవడం లేదని అయన ఆరోపించారు.చదువులేని ఆదివాసీలు తమ పట్టా భూములు గిరిజనేతరులు కబ్జా చేసిన రెవిన్యూ అధికారులు పెడచెవిన పెడుతున్నట్లు అయన మండిపడ్డారు.ఏడుజెర్లపల్లి జీ సర్వేనెంబర్ 32,25 లలో ఆదివాసీలకు అసైన్మెంట్ పట్టాలు ఉన్నప్పటికీ గిరిజనేతరులు కబ్జా చేస్తే ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోకపోగా ఆదివాసీ రైతుల పైన కేసులు పెట్టడం అన్యాయం అన్నారు. వాజేడు మండల రెవిన్యూ అధికారులు వలన గిరిజనేతరుల కు కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. ఎల్ టి ఆర్ చట్టాన్ని వలస గిరిజనేతరులకు తాకట్టు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసీ నవనిర్మాణ సేన ఆదివాసీల పక్షాన పోరాటం చేస్తోందని అన్నారు.ఎడుజర్ల పల్లి ఆదివాసీల సమస్య తక్షణమే పరిష్కరించక పోతే ఆమరణ నిరాహార దీక్షకు చెప్పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఏ.ఎన్.ఎస్ సోషల్ మీడియా రాష్ట్ర అధికార ప్రతినిధి పాయం అజయ్,జిల్లా కన్వీనర్ కుంజ మహేష్, జిల్లా కార్యదర్శి కంతి విజయ్, వెంకటాపురం మండల అధ్యక్షులు వాసం నారాయణ, వాజేడు మండల ఉపాధ్యక్షులు తల్లాడి ప్రసాద్,మండల కార్యదర్శి తలండి సంతోష్, అట్టం బాలకృష్ణ,జగదీష్ రైతులు పాల్గొన్నారు.

## గొడుగుగేరి గణేశుడికి ప్రత్యేక పూజలు చేసిన జిల్లా ఎస్పీ



**నారాయణపేట సెప్టెంబర్ 23 :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని చారిత్రక గొడు గుగేరి శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో కొలు వుదీరిన విఘ్న వినాయ కుడికి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గణేశుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయ డంతో పాటు ఆలయంలోని శ్రీ అభయాంజనేయ స్వామివారిని దర్శించు కుని ఆశీస్సులు పొందారు. ఇటీవల ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నూతన షెడ్డు ఏర్పాటు చేయడంతో పాటు ఆలయానికి రంగు లు వేయించి సుందరీకరణ పనులు చేపట్టారు. దీంతో ఆలయం మరింత ఆకర్షణీ యంగా రూపుదిద్దుకుంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్‌ను ఘనంగా స్వాగతించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కొండా శ్వేతా సత్యయాదవ్, వైస్ చైర్‌పర్సన్ మంజుల, వార్డు కౌన్సిలర్ నాగమ్మ, 18వ వార్డు కౌన్సి లర్ గొల్ల రవితేజ యాదవ్, ఆర్టీఏ మెంబర్ పోషల్ రాజేష్ ను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పోషల్ వెంక ట్రాములు, మిర్చి వెంకట య్య, గొడుగు లక్ష్మణ్, పళ్ళ వెంకట్రాములు, కుంటిమారి అశోక్, సంజీవ్ ప్రకాష్, కావలి రాజు, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శంకర్, కార్యదర్శి పళ్ళ రవి, పోషల్ సంతోష్, బొంబాయి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా మహాత్మా స్ట్రీట్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్23(లోకల్ గైడ్ న్యూస్) :** గ్రేటర్ వరంగల్ హనుమకొండ ప్రశాంత్ నగర్ సమీపంలోని మహాత్మా స్ట్రీట్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రెండో సంవత్సరం నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చివరి రోజు10వ రోజు పూజారులచే పూజ కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించినట్లు మహాత్మా స్ట్రీట్ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు వాసం శ్రీనివాస్,గణపతి ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు పదిర నర్సింహారెడ్డి,మానుక సునీత బుధవారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా మహాత్మా స్ట్రీట్ అధ్యక్షుడు వాసం శ్రీనివాస్,పదిర నర్సింహారెడ్డి,మానుక సునీత మీడియాతో మాట్లాడుతూ ఆ గణపతి దేవుణ్ణి రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని,మహాత్మా కాలనీ ప్రజలందరూ,జిల్లా, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించడం జరిగిందన్నారు.ప్రతిరోజూ స్వామి వారికి నైవేద్యాలు,జంటలచే పూజ కార్యక్రమాలు,కాలనీలో 20 కుటుంబాలు ఐకమత్యంతో కలిసిమెలిసి నవరాత్రి ఉత్సవాలను జరుపుకున్నట్లు తెలిపారు. రాత్రి వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహాత్మా స్ట్రీట్ దేవేలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ వాసం శ్రీనివాస్,జనరల్ సెక్రెటరీ పదిర నర్సింహారెడ్డి, కోశాధికారి మానుక రాములు,కార్యవర్గ సభ్యులు,గణపతి ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు గోరంట్ల సత్యనారాయణ,గంజి వెంకట కృష్ణారెడ్డి,ఆకుల మన్మోహన్, వలుపదాసు శ్రీనివాస్,పదిర లక్ష్మి, మానుక సునీత, ప్రతాపగిరి సరిత, వలుపదాసు రాణి,శాగ శైలజ,మహాత్మా కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

## మేఫెయిర్ విల్లాలో గణేష్ లడ్డూ వేలం రికార్డు

**రూ.5 లక్షలకు లడ్డూను దక్కించుకున్న ప్రసాద్ రాజు కుటుంబం**



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 23 (లోకల్ గైడ్ (ప్రతినిధి) :** తెల్లాపూర్‌లోని మేఫెయిర్ విల్లా కమ్యూనిటీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. కమ్యూనిటీ సభ్యులు, కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో సందడిగా సాగాయి. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన గణేష్ లడ్డూ వేలం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.వినాయకుడికి నైవేద్యంగా సమర్పించిన గణేష్ లడ్డూను వేలం వేయగా ప్రసాద్ రాజు, సురేఖ దంపతుల కుటుంబం రూ.5 లక్షలకు దక్కించుకుంది. ఈ సందర్భంగా ప్రసాద్ రాజు కుటుంబ సభ్యులకు కమ్యూనిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.వినాయకుడికి సమర్పించిన లడ్డూను వేలంలో దక్కించుకోవడం భక్తులు అదృష్టంగా భావిస్తారు. లడ్డూ ప్రసాదాన్ని ఇంటికి తీసుకెళ్లడం ద్వారా కుటుంబంలో సుఖసంతోషాలు, శాంతి, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఈ నేపథ్యంలో రూ.5 లక్షలకు లడ్డూను దక్కించుకోవడం ఉత్సవాల్లో ప్రత్యేకంగా నిలిచింది.ఈ ఏడాది గణేష్ నవరాత్రి ఉత్సవాలను కమ్యూనిటీ సభ్యుల సమన్వయంతో నిర్వహించారు. పూజా కార్యక్రమాలతో పాటు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాల విజయవంతానికి సహకరించిన సీఎఫ్‌టీ, ఎంసీ కమ్యూనిటీ సభ్యులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.కమ్యూనిటీ సభ్యుల ఐక్యత, భక్తి, సహకారంతో వినాయక చవితి వేడుకలు విజయవంతంగా ముగిశాయని నిర్వాహకులు పేర్కొన్నారు

## ఎన్టీఆర్ నగర్‌లో ఘనంగా గణనాథుని ప్రత్యేక పూజలు

**-బీఆర్ఎస్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా, హరిశంకర్ యాదవ్ హాజరు**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** నల్లగండ్ల డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్‌లో బాలకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపం వద్ద ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు హరిశంకర్ యాదవ్‌తో కలిసి శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, వెంకట్ రెడ్డి, నారాయణ, సురేష్‌తో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రావిటీ జూనియర్ కళాశాలలో నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న యాజమాన్యం,విద్యార్థులు





**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్23(లోకల్ గైడ్ న్యూస్) :** హనుమకొండ ప్రశాంత్ నగర్లోని గ్రావిటీ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చివరి రోజు పదో రోజు కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమం అట్టహాసంగా బుధవారం సాయంత్రం నిర్వహించినట్లు గ్రావిటీ జూనియర్ కళాశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్లు మాట్లాడుతూ హిందూవుల పండుగలు సంస్కృతీసంప్రదాయ పద్ధతులు విద్యార్థిని,విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో కళాశాలలో గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం సాయంత్రం వినాయకుడికి అర్చకులచేప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు.చివరి రోజు నిమజ్జనం సందర్భంగా కళాశాల నుండి వినాయకుడిని కళాశాల విద్యార్థుల సంబురాల మధ్య నిమజ్జనానికి తరలించినట్లు తెలిపారు.విద్యార్థులతో కలిసి కళాశాల యజమానులు, అధ్యాపకులు, విద్యార్థులు నృత్యాలు చేసి కాలనీలో సందడి చేశారు. అనంతరం వినాయకుడిని భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేశారు.

## ధాన్యం మద్దతు ధర, నాణ్యత ప్రమాణాలపై రూపొందించిన గోడ పత్రిక ఆవిష్కరణ

జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** ఖరీఫ్ ధాన్యం సేకరణలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ధాన్యం మద్దతు ధర, నాణ్యత ప్రమాణాలపై రూపొందించిన గోడపత్రికను రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ బుధవారం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. 2026- 27 ఖరీఫ్ ధాన్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధరలు ప్రకటించాయని,గ్రేడ్ ఏ రకానికి 2461 /-రూపాయలు, సాధారణ రకానికి 2441/- రూపాయల మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించిందని, రైతులు పండించిన సన్నధాన్యానికి ప్రోత్సాహకంగా రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు 500/- రూపాయల బోనస్ ను ప్రకటించినట్లు ఆయన తెలిపారు. రైతులు పూర్తి నాణ్యత ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలను పొందవచ్చని, ఈ విషయాల పట్ల రైతులను చైతన్యం చేసే ఉద్దేశంతో రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రూపొందించిన గోడపత్రికలో అన్ని అంశాలను పొందుపరచడం జరిగిందని, సరైన గిట్టుబాటు ధర రావాలంటే రైతులు మంచి నాణ్యత కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, తేమశాతం ఎక్కువగా ఉండకూడదని, దాన్యంలో తాలు, చెత్త,మట్టి పెల్లలు వంటివి ఉండరాదని, పంట కోసిన తర్వాత ధాన్యాన్ని తూర్పారబట్టి తీసుకురావాలని చెప్పారు.జిల్లా మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, డి సి ఓ మమత, డీఎస్ఓ వెంకటేష్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ రాంపతి నాయక్, తదితరులు ఉన్నారు.

## జెల్పల్లి సర్కిల్ లో గణేష్ నిమజ్జనం సజావుగా జరగాలని జల్ పల్లి పెద్ద చెరువు పరిశీలన



వినాయక చవితి సందర్భంగా నవరాత్రులు ముగించుకొని గణేష్ నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంధులు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపాలిటీ కమీషనర్ కు మరియు పహాడిషరీఫ్ పోలీస్ సిబ్బందికి... జల్ పల్లి 65వ డివిజన్ ప్రెసిడెంట్ షైక్ జహంగీర్ గారు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో 64వ డివిజన్ ప్రెసిడెంట్ యూసుఫ్ ఖాద్రి. పహాడిషరీఫ్ మాజీ సర్పంచ్ అబ్దుల్లా గారు. జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్ రాం.మరియు పహాడిషరీఫ్ ూ× లక్ష్మణ్ గారు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, 65 డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంజల శ్రీనివాస్, నవీన్ గౌడ్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంతులాల్ పోడ్ తండా గ్రామ పంచాయతీ లో ఘనంగా పోషకాహార మహోత్సవాలు



**లోకల్ గైడ్ బయ్యారం న్యూస్ సెప్టెంబర్ 23 :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సంతులాల్ పోడ్ తండా గ్రామపంచాయతీ లో అంగన్వాడీ కేంద్రం లో ఈ రోజు పోషకాహార మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏ సి డిపో జ్యోతి ఈ సూపర్ వైజర్ విజయ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏ సి డి పి ఓ జ్యోతి మాట్లాడుతూ పోషక విలువలు గల ఆహారం గర్భిణీలు బాలింతలు పిల్లలు తీసుకోవాలని అలాగే మన గ్రామంలో దొరికే మునగాకు, తోటకూర పాలకూర, పల్లీలు మంచి శనగలు, అలాగే బాలామృతం బాలామృతం ప్లస్ అందులో ప్రోటీన్స్ గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏ సి డిపో జ్యోతి. సూపర్వైజర్ విజయ. గ్రామ ఉపసర్పంచ్ మట్ల కిషోర్. అంగన్వాడి టీచర్ స్వప్న సఖి టీం . ఆశ వర్కర్ సుమలత గర్భిణీ బాలింతలు తదితరులు పాల్గొన్నారు

## అట్టహాసంగా నిర్మల రెసిడెన్సీలో గణపతి నవరాత్రి ఉత్సవాలు..

### తాజామాజీ కార్పొరేటర్ గుజ్జుల వసంత- మహేందర్ రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్23(లోకల్ గైడ్ న్యూస్) : గ్రేటర్ వరంగల్ హనుమకొండ భవాని నగర్ సమీపంలోని నిర్మల రెసిడెన్సీలో పదో సంవత్సరం ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పదో రోజు ఆఖరి రోజు ఉద్వాసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 59వ డివిజన్ మాజీ తాజా కార్పొరేటర్ గుజ్జుల వసంత-మహేందర్ రెడ్డి బుధవారం హాజరయ్యారని నిర్వాహకులు కొల్లి అనిల్ కుమార్ తెలిపారు.ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చివరి రోజు10వ రోజు పూజారులచే పూజ కార్యక్రమాలు,ఉద్వాసన కార్యక్రమాలు నిర్వహించినట్లు కొల్లి అనిల్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా 59వ డివిజన్ మాజీ తాజా కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ నిర్మల రెసిడెన్సీలో ప్రతీ సంవత్సరం గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు.అంతేగాక ఆ గణపతి దేవుణ్ణి తెలంగాణరాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని,నిర్మల రెసిడెన్సీ ప్రజలు,కాలనీ ప్రజలందరూ,జిల్లా, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించడం జరిగిందన్నారు.ప్రతిరోజూ స్వామి వారికి నైవేద్యాలు, ఉదయం, రాత్రి పూజ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.నిర్మల అపార్ట్మెంట్ వాసులు ఐకమత్యంతో కలిసిమెలిసి నవరాత్రి ఉత్సవాలను జరుపుకున్నట్లు కొల్లి అనిల్ కుమార్ తెలిపారు. రాత్రి వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించామని కొల్లి అనిల్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్మల రెసిడెన్సీ అధ్యక్షుడు అజయ్ కుమార్, జనరల్ సెక్రటరీ లక్ష్మారెడ్డి,సురేష్ కుమార్, వేణు,రమేష్, ప్రతాప్ రెడ్డి, రమేష్ బాబు,కొల్లి అనిల్ కుమార్, రాజేశ్వర్ రావు,శ్రీధర్, సురేందర్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్,నర్సింగరావు, డీఓ ఆర్,ఎం.ఎన్.ఆర్.దేవేందర్ రావు,నిర్మల రెసిడెన్సీ మహిళలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమజ్జనం

### -రూ.1.80 లక్షలకు గణేష్ లడ్డూ వేలం.. దక్కించుకున్న కాంట్రాక్టర్ వెంగళరావు



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ప్రతిష్ఠించిన గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఆధ్వర్యంలో బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గత కొన్ని రోజులుగా ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథునికి డప్పు వాయిద్యాలు, కోలాటాలు, 'గణపతి బప్పా మోరియా' నినాదాల మధ్య ఊరేగింపుగా మల్లం చెరువు వద్దకు తీసుకువెళ్లారు. అనంతరం జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ స్వయంగా క్రేన్ ద్వారా చెరువు వద్దకు వెళ్లి గణేష్ విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా అధికారులు, ఉప కమిషనర్లు, వివిధ విభాగాల సిబ్బంది, కాంట్రాక్టర్లు, కార్మికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అధికారులు, సిబ్బంది ఒకే కుటుంబంలా ఉత్సాహంగా వేడుకలలో పాల్గొన్నారు. అదే విధంగా జోనల్ కార్యాలయంలో నిర్వహించిన గణేష్ లడ్డూ వేలం పాటలో భక్తులు, స్థానిక ప్రముఖులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వేలం పాటలో కాంట్రాక్టర్ వెంగళరావు రూ.1 లక్ష 80 వేలకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు నిర్వాహకులు, భక్తులు అభినందనలు తెలిపారు. వినాయక చవితి ఐక్యత, సోదరభావానికి ప్రతీక అని నారాయణ్ అమిత్ తెలిపారు. నగర అభివృద్ధి, ప్రజల సుఖసంతోషాలకు విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం పాల్గొన్న భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు, ఈఈలు, ఏఈలు, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్ విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్య, వైద్యం అందించే వారికి ఓటు వేయాలి

### బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుగ్గంపూడి రంజిత్ రెడ్డి...వెల్లడి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్23 (లోకల్ గైడ్ న్యూస్) :** వరంగల్ పశ్చిమలో.. నాయిని రాజేందర్ రెడ్డీనా....ఆయన అల్లుడా....ఎమ్మెల్యే, ఆంధ్ర నుండి వచ్చి తెలంగాణలో బెదిరింపులు,రాజేందర్ రెడ్డి విమర్శలు నిజమని నిరూపిస్తే దేనికైనా సిద్ధం. హనుమకొండ,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం పౌరుల హక్కు అయినా ఉచిత విద్య, ఉచిత వైద్యం పేద, ధనికా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికి సమానంగా నాణ్యమైన సేవలు అందించే వారినే ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుగ్గంపూడి రంజిత్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రంజిత్ రెడ్డి మాట్లాడుతూ గత కొంతకాలంగా ప్రజలను చైతన్యం చేసేందుకు ఉచిత విద్య, వైద్యం ప్రభుత్వాలు అందించాలనే నినాదంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఏ ఎన్నిక జరిగిన ప్రజలు తమ ప్రాథమిక హక్కు అయినా ఉచిత విద్య వైద్యం అందించే వారికి ఓటు వేస్తామని కరాకండిగా చెప్పాలని సూచించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డినా...ఆయన అల్లుడా అనే అనుమానాలు ప్రజలకు తలెత్తుతున్నాయని అన్నారు. ఏకంగా ఆయన అల్లుడు అధికారులకే ఆదేశాలిస్తూ దానిని సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. తన మాట వినని యువకులపై కేసులు పెట్టిస్తూ ఆంధ్ర నుండి వచ్చిన వ్యక్తి తెలంగాణలో బెదిరింపులు చేస్తున్నారని వాపోయారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తనపై చేసిన విమర్శలు నిజమని నిరూపిస్తే దేనికైనా సిద్ధమే అన్నారు. తాను కుటుంబంతో ప్రమాణం చేస్తానని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి తమ కుటుంబం పై ప్రమాణం చేయాలని అన్నారు. నగరంలో భూకబ్జాలు చేసేందుకు ఒక టీంను పెట్టుకొని వారి ఆధ్వర్యంలో అడుగడుగున భూకబ్జాలు చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ నిత్యం పేద ప్రజలు వైద్యం పొందుతున్న ఎంజీఎం హాస్పిటల్ లో పర్యటించి అక్కడి సమస్యలు పరిష్కరించాల్సింది పోయి సమస్యలను తెలుసుకునేందుకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ పై దాడి హేయమైన చర్య అన్నారు. ఇప్పటికైనా రాజేందర్ రెడ్డి పద్ధతి మార్చుకోవాలని లేకపోతే ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, తాజా మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు

## ,పియార్సివొరకటించక పోతే ప్రకటన చేయకపోతే ఉద్యమ బాట

### పియార్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్




నారాయణపేట సెప్టెంబర్ 23:ప్రభుత్వం పీఆర్సీని ప్రకటించకపోతే నాలుగైదు రోజుల్లో పి ఆర్ టి యు ఉద్యమ బాట పడుతుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షం గౌడ్ స్పష్టం చేశారు.బుధవారం నారా యణపేట జిల్లా కేంద్రంలోని అంబజ గార్డెన్ లో జరిగిన పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా సర్వసభ్య కౌన్సిల్ సమావే శానికి జిల్లా అధ్యక్షులు వై జనార్ధన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షంగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం జేఏసీతో జరిగిన చర్చ ల్లో అనుకూలంగా ఉద్యోగ ఉపాధ్యాయులు అసంతృ ప్తి చెంది విధంగా వ్యవహ రించడం దురదృష్టకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీ ప్రకటన చేయకపో తే జేఏసీ ఆధ్వర్యంలో చర్చలు తీసుకోవాలని సూచిస్తూ,లేని పక్షంలో పీఆర్టీయూ సంఘపక్షాన ఉద్యమ బాట పడతామని అన్నారు.ముఖ్య మంత్రి ఎన్నికల సమ యంలో ఇచ్చిన మేనిఫె స్టోను అమలు చేయాలని అలా చేస్తే రాబోయే ఎన్నిక ల్లో కూడా మళ్లీ ముఖ్యమంత్రి అయ్యే అవ కాశం ఉందని లేని పక్షంలో ఉపాధ్యాయులు ఇప్పటికే ఉద్య అవకాశం ఎత్తుతారని దుయ్యబట్టారు. మా డబ్బు లు తీసుకొని హెల్త్ కార్డులు సక్రమంగా అమలు చేయక పోవడం అత్యంత దుర్మార్గ మని అమలు చేయలేకపోతే ప్రభుత్వము ఉద్యోగుల కు ఆరోగ్య పథకం కింద ఒకటి పాయింట్ ఐదు శాతం అదనంగా చెల్లించా లని డిమాండ్ చేశారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధా నాన్ని రద్దు చేయాలని 317 జీవో ద్వారా ఇబ్బందులు పడుతున్న వారిని రక్షించ డానికి త్వరలో ముఖ్యమం త్రి ఒత్తిడి తీసుకుని వస్తామని అన్నారు. జిల్లా లో పీఆర్టీయు సంఘం అభి వృద్ధికి రాష్ట్ర సంఘం ఎల్లప్పుడూ సహకారం అందజేస్తుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎవరి మాట వింటుందో అర్థం చేసుకోవాలని మొన్న జరి గిన ఉత్తమ ఉపాధ్యాయు ల సన్మానం స్పష్టం చేశారు. సెప్టెంబర్ ఒకటి నాడు జరిగిన ధర్నాపై మాట్లాడితే అది పీఆర్టీయు విజయమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి వెంకట్ రెడ్డి మాజీ జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి గౌరవ అధ్యక్షులు తిరుపతి వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రఘువీర్ సత్యనారాయణ రెడ్డి గోవర్ధన్ సర్వ ప్రకాష్ శ్రీకాంత్ గోపాల్ రెడ్డి వెంకటేష్ దండు శేఖర్ నవీన్ వెంకటేష్ ప్రకాష్ గౌడ్ శ్రీనివాసరావు వాణిశ్రీ మండల విద్యాధికారులు ఆర్ ఆంజనేయులు జనార్ధన్ రెడ్డి జెహెచ్ఎంలు సునీత నాగరత్న మహిళా నాయకురాలు వరలక్ష్మి సభా సుల్తానా రాష్ట్ర జిల్లా మండల కౌన్సిల్ సభ్యులు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రషర్ ఆపే వరకు పోరాటం ఆగదు!

### రెండో రోజూ కొనసాగుతున్న ఆకుతోటపల్లి గ్రామస్తుల నిరాహార దీక్షలు

### సర్వే నంబర్లు 302, 304లో మైనింగ్‌పై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్





**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 23:** ఆకుతోటపల్లి గ్రామ పరిధిలో సర్వే నంబర్లు 302, 304లో ఏర్పాటు చేస్తున్న క్రషర్, మైనింగ్ కార్యకలాపాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు చేపట్టిన నిరాహార దీక్షలు రెండో రోజూ కొనసాగుతున్నాయి. ఎంతోకాలంగా కార్యాలయం ఎదుట కొనసాగుతున్న ఈ దీక్షలకు గ్రామస్తులు, గ్రామ పెద్దలు పెద్దఎత్తున మద్దతు ప్రకటించారు. గ్రామ ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని సర్వే నంబర్లు 302, 304లో జరుగుతున్న మైనింగ్ కార్యకలాపాలపై అధికారులు సమగ్ర విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న కార్యకలాపాలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల అభ్యంతరాలను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా సమస్యను పూర్తిస్థాయిలో పరిశీలించాలని కోరారు. గ్రామ ప్రజల ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణ దృష్టిలో ఉంచుకుని మైనింగ్ కార్యకలాపాలపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామస్తుల ఆందోళనకు పరిష్కారం లభించే వరకు శాంతియుతంగా పోరాటాన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు.శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సర్వే నంబర్లు 302, 304లో చేపడుతున్న మైనింగ్, క్రషర్ కార్యకలాపాలపై అధికారులు స్పష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామ ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందన్నారు. గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలిగించే కార్యకలాపాలను నిలిపివేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.శ్రీపతి పుల్లారెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా ఐక్యంగా క్రషర్ వ్యతిరేక పోరాటాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు దీక్షలు, ఆందోళనలు శాంతియుతంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గ్రామ ప్రజల డిమాండ్లను అధికారులు సానుకూలంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.రెండో రోజు కొనసాగుతున్న నిరాహార దీక్షల్లో మాజీ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ హాజీ, వార్డు సభ్యుడు షేక్ సాజిద్, తెలగమల్ల విజయ్, షేక్ కాజిమ్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఆందోళనకు మాజీ జెడ్పీటీసీ సభ్యుడు శ్రీపాతి శేఖర్ రెడ్డి, నాలపట్ల నరేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సింగం సీనయ్య, వీరేష్ గౌడ్, పొటికోల కృష్ణ, వార్డు సభ్యులు కంబాలపల్లి బాలు, విజయ్, కృష్ణయ్య, సతీష్ రెడ్డి, శేఖర్ రెడ్డి, అమరేష్ రెడ్డి, గోవిందు, కొండయ్య, బద్ద వెంకటయ్య, రామచంద్రయ్య, శ్రీను, శివకుమార్ రెడ్డి, రాజు, అప్పు, వెంకటేష్ తదితర గ్రామ పెద్దలు, గ్రామస్తులు మద్దతు తెలిపారు.క్రషర్, మైనింగ్ కార్యకలాపాలపై అధికారులు తక్షణమే స్పందించి గ్రామ ప్రజల ఆందోళనకు పరిష్కారం చూపాలని, అప్పటివరకు తమ నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని గ్రామస్తులు తెలిపారు.

## భక్తులు, ఉత్సవ కమిటీల సహకారంతో నవరాత్రి ఉత్సవాలు విజయవంతం...

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య

### నిమజ్జన ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు, పోలీసుల నిరంతర పర్యవేక్షణ

### భక్తుల భద్రతకు పటిష్ట ఏర్పాట్లతో ప్రశాంతంగా గణేష్ నిమజ్జన వేడుకలు






**ఖమ్మం, సెప్టెంబరు - 23: లోకల్ గైడ్ :** గణేష్ నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికార యంత్రాంగం, పోలీస్ శాఖకు సహకరించిన భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ధన్యవాదాలు తెలిపారు. భక్తుల సమన్వయం, ఉత్సవ కమిటీల సహకారం, వివిధ శాఖల అధికారుల భాగస్వామ్యంతో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు. బుధవారం స్థానిక మున్నేరు కాల్వ వద్ద గణేష్ నిమజ్జన శోభాయాత్రను పోలీస్ కమిషనర్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక మంత్రుల ఆదేశాల మేరకు గణేష్ నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా ముందస్తు ప్రణాళికతో వివిధ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. నిమజ్జనం కోసం ప్రత్యేక ఘాట్ సిద్ధం చేసినట్లు తెలిపారు. నిమజ్జన ప్రక్రియ సజావుగా సాగేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని, అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా చర్యలు, ప్రజలకు మార్గనిర్దేశం చేసే ఏర్పాట్లపై దృష్టి సారించినట్లు వివరించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో ప్రజా ప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులు చురుగ్గా పాల్గొంటూ తమ సహకారం అందించారని అన్నారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ, పోలీస్ శాఖ సూచనలను పాటించిన భక్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది, పోలీసులు నిరంతర పర్యవేక్షణ లో, గణేష్ విగ్రహాల నిమజ్జన ప్రక్రియ పూర్తయ్యే వరకు యంత్రాంగం నిరంతరం అందుబాటులో ఉంటుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు సురక్షితంగా తమ ఇళ్లకు చేరుకునే వరకు అవసరమైన భద్రతా పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. రాత్రంతా, నిమజ్జన ప్రక్రియ పూర్తయ్యే వరకు పరిస్థితులను పర్యవేక్షిస్తూ పోలీసు సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు.శోభాయాత్రలో పాల్గొనే భక్తులు, నిర్వాహకులు పోలీసు శాఖ సూచనలు, నిబంధనలు పాటించాలని కోరారు. శోభాయాత్రలో క్రమశిక్షణ పాటిస్తూ, ఇతరులకు ఇబ్బందులు కలగకుండా సహకరించాలని సూచించారు. నిమజ్జన సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, చిన్నారులు, వృద్ధులు, మహిళల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ సమన్వయంతో వ్యవహరించి, నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తి చేసేందుకు సహకరించాలని వారు కోరారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు వెంటనే సంబంధిత సిబ్బంది దృష్టికి తీసుకురావాలని సూచించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో ఉత్సవ కమిటీలు, భక్తులు అందించిన సహకారం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలు పరస్పర సహకారంతో వ్యవహరించడం ద్వారా సోదరభావం, సామాజిక సామరస్యం మరింత బలోపేతం చేయవచ్చని తెలిపారు.నిమజ్జన వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. పోలీస్ శాఖ, మునిసిపల్ అధికారులు, ఇతర సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేస్తూ నిమజ్జన ప్రక్రియ సజావుగా సాగేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.అనంతరం ధంసలాపురం చెరువు వద్ద తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న గణేష్ నిమజ్జన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, భక్తుల రాకపోకలు, శోభాయాత్ర నిర్వహణ, భద్రతా చర్యలను వారు స్వయంగా పర్యవేక్షించి, నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్తంభాద్రి ఉత్సవ సమితి ప్రెసిడెంట్ వినోద్ లోహోటి, వర్కింగ్ ప్రెసిడెంట్ జి. విద్యాసాగర్, జనరల్ సెక్రటరీ కె. జయపాల్ రెడ్డి, కన్వీనర్ కన్నం ప్రసన్న కృష్ణ, అర్గనైజింగ్ సెక్రటరీ అల్లిక అంజయ్య, ట్రెజరర్ ఎం. శ్రీనాథ్, సెక్రటరీ దోరేపల్లి సాయికిరణ్, వివిధ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సేవాభావానికి పట్టం కట్టాలి

రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ వరంగల్ ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ కుందూరు గోపాల్ రెడ్డి...వెల్లడి




**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్23(లోకల్ గైడ్ న్యూస్) :** హనుమకొండ,2027 మార్చిలో జరగనున్న వరంగల్--ఖమ్మం--నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నియోజకవర్గ పరిధిలోని పట్టభద్రులు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ వరంగల్ ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్, హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షుడు కుందూరు గోపాల్రెడ్డి కోరారు. బుధవారం హనుమకొండలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు, లెక్చరర్లు, నిరుద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో పోరాడే సేవాభావం కలిగిన అభ్యర్థులను ఎన్నుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు పార్టీ ప్రయోజనాలకు పరిమితమవుతున్నారని, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు కూడా ప్రభుత్వాలతో సానుకూల సంబంధాలకే ప్రాధాన్యం ఇస్తున్నాయని ఆయన విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. ఉమ్మడి జిల్లాల పరిధిలోని పట్టభద్రులు ఆలోచించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే అభ్యర్థులను ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ కుమారస్వామి, ఉపాధ్యక్షురాలు పగడాల సరళ, శేషయ్య, ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, జగదీష్ చందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమర్జనం సందర్భంగా 22వ డివిజన్ కార్పొరేటర్ పల్లా రోజ్ లీన ,పల్లా జాన్ అబ్రహాం ఆధ్వర్యంలో మజ్జిగ మరియు మంచినీరు పంపిణీ



**ఖమ్మం : లోకల్ గైడ్ :** ఖమ్మం అర్బన్ మండలం దంసలాపురం చెరువు వద్దకు గణేష్ నిమర్జనానికి శోభాయాత్రగా తరలివెళ్తున్న భక్తులకు , నగర ప్రజలకు 22వ డివిజన్ కార్పొరేటర్ పల్లా రోజ్ లీన ఆధ్వర్యంలో మజ్జిగ మరియు మంచినీటి సరఫరా చేయడం జరిగినది . ఈ కార్యక్రమాన్ని నగర మాజీ అధ్యక్షులు పగడాల నాగరాజు నిర్వాహకులైన పల్లా జాన్ అబ్రహం తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు . పార్టీలకు కుల మతాలకు అతీతంగా ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు . ఈ కార్యక్రమంలో నగర మాజీ ప్రచార కార్యదర్శి షేక్ షకీనా , జావేద్,చాంద్ పాషా , తిరుమల రావు మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు .

## శారీరక లోపం ఎదుగుదలకు అడ్డు కాదు పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యం

తెలంగాణ శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్






**లోకల్ గైడ్,వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** వికారాబాద్ పట్టణంలోని బుధవారం ప్రభుత్వ ఆస్పత్రిలో వికలత్వ నిర్ధారణ పరీక్ష కేంద్రమును శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ...సదరం శిబిరానికి వచ్చే వారికి మౌలిక వసతులు కల్పించాలన్నారు. సెర్ప్ ద్వారా 10 లక్షల రూపాయల నిధులతో ప్రత్యేకంగా ప్రభుత్వ ఆస్పత్రి ప్రాంగణంలో సదరం శిబిరం ఏర్పాటు చేయడం మంచి పరిణామమన్నారు. వికలత్వ నిర్ధారణ పరీక్షకు వచ్చే వారికి ఈ శిబిరం ఎంతగానో దోహదపడుతుందని ఆయన అన్నారు. ప్రతి అర్హుడైన దివ్యాంగునికి సదరం సర్టిఫికేట్ అందేలా చూడాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంతో పాటు మందులను ఎప్పటికీ అందుబాటులో ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో కావాల్సిన అవసరాలు, సిబ్బంది వివరాలను సభాపతి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సదరం శిబిరం ప్రారంభోత్సవంలోజిల్లా కలెక్టర్ దిపక్ తివారి, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బొక్కలతండాలో దద్దరిల్లిన గణేష్ శోభాయాత్ర

రూ.18,800కు లడ్డూ వేలం.. భక్తిశ్రద్ధల నడుమ గణనాథుడి నిమజ్జనం




కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 23 (లోకల్ గైడ్ న్యూస్) : మండలంలోని బొక్కలతండా గ్రామంలో హనుమాన్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం గణేష్ నిమజ్జనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నవరాత్రుల పాటు పూజలు అందుకున్న గణనాథుడికి వీడ్కోలు పలుకుతూ గ్రామంలో ఉత్సాహభరితంగా శోభాయాత్ర నిర్వహించారు. నిమజ్జనానికి ముందు జరిగిన గణేష్ లడ్డూ వేలం పాటలో అజ్మీరా తిరుపతి (రిషి) రూ.18,800కు లడ్డూను కైవసం చేసుకున్నారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన గణేష్ విగ్రహాన్ని డప్పులు, మేళతాళాల నడుమ గ్రామంలో ఊరేగించారు. శోభాయాత్రలో యువత, మహిళలు, చిన్నారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "గణపతి బప్పా మోరియా" నినాదాలతో యువత నృత్యాలు చేస్తూ సందడి చేయడంతో బొక్కలతండా పండుగ వాతావరణంతో కళకళలాడింది. అనంతరం గణేష్ విగ్రహాన్ని జలవనరుల వద్దకు తరలించి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి.

## గణేష్ నిమజ్జనం వేదిక వద్ద బ్రహ్మా, విష్ణు, మహేశ్వర్ల వేషాధరణతో ఆకర్షించిన చిన్నారులు.

నిమజ్జన వేదిక వద్ద ఘన స్వాగతం పలికిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు.



రాజేంద్రనగర్, (లోకల్ గైడ్ ): తొమ్మిది రోజులు నిర్విఘ్నంగా పూజలందుకొని పదవరోజు నిమర్జనం కోసం ఎంతో చక్కగా బ్రహ్మ విష్ణు మహేశ్వరులు సతీసమేతంగా గణపతి సుబ్రహ్మణ్యంల వేషధారణతో చిన్నారులు ఎంతగానో ఆకట్టుకున్నారు. శివరాంపల్లి గాయత్రీ స్కూల్ విద్యార్థుల విశ్వకర్మతో వేషాధరణలతో భక్తులను అలరించారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి తరపున రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ వై శ్రీధర్, రాజేంద్ర నగర్ డివిజన్ కన్వీనర్ జి బాబు రావులు ఘనంగా స్వాగతం పలికారు. అదే విధంగా రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్, ఆదిలాబాద్ సెకండ్ బెటాలియన్ నుంచి బందోబస్తు వచ్చిన అడిషనల్ కమిషనర్ జయప్రకాశ్ నారాయణ్, జి హెచ్ ఎం సి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# వరద పరిస్థితులపై పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు.....

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

వరద పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ

24 గంటల పాటు అందుబాటులో కంట్రోల్ రూమ్

అత్యవసర పరిస్థితుల్లో వెంటనే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలి

టోల్‌ఫ్రీ నంబర్: 1077, సెల్ నంబర్ 9063211298



**ఖమ్మం, సెప్టెంబర్- 23: లోకల్ గైడ్ :** అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు జిల్లాస్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వాగులు, వంకలు, చెరువులు, ప్రాజెక్టులు, కాలువలు తదితర ప్రాంతాల్లో నీటి మట్టాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముంపునకు గురయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, పరిస్థితిని బట్టి అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. వరద నీటి ప్రవాహం అధికంగా ఉన్న వాగులు, వంకలు, కాలువలు, చెరువులు, నదులను దాటేందుకు ప్రజలు ప్రయత్నించ రాదని కలెక్టర్ సూచించారు. వరద నీటిలో వాహనాలతో ప్రయాణించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ తీగలు, నీట మునిగిన ప్రాంతాలు తదితర ప్రమాదకర ప్రాంతాలకు ప్రజలు దూరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రహదారులపై వరద నీరు ప్రవహిస్తున్న ప్రాంతాల్లో రాకపోకలను పర్యవేక్షించి అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, మున్సిపల్, నీటిపారుదల, వైద్య, విద్యుత్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు వరదలకు సంబంధించిన ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా వెంటనే జిల్లా కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని కలెక్టర్ కోరారు. కంట్రోల్ రూమ్‌కు అందిన సమాచారంపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్ టోల్‌ఫ్రీ నంబర్: 1077, కంట్రోల్ రూమ్ సెల్ నంబర్: 9063211298 ప్రజలు ఈ నంబర్లను వినియోగించుకొని వరద పరిస్థితులు, అత్యవసర సమస్యలపై సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కేంద్ర నిధులను సకాలంలోప్రజలు వినియోగించుకోవాలి

- వికారాబాద్ జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి




**లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశం చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై తాండూర్, చేవెళ్ల ఎమ్మెల్యేలు బుయ్యని మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య లతో కలిసి ఎంపీ సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ...కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో చేపట్టే పనులను పారదర్శకంగా చేపట్టాలన్నారు. అభివృద్ధిలో భాగంగా చేపట్టే పనులను సక్రమంగా నిర్వహించాలని ఆయన తెలిపారు. రోడ్ల నిర్మాణం, పాఠశాలల్లో మౌలిక వసతులు, అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విబీ జీ రామ్ జీ, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన లో చేపట్టే పనులు నాణ్యతతో చేపట్టాలని తెలిపారు ఉద్యానవన,వ్యవసాయ శాఖల ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలని ఎంపీ అధికారులకు సూచించారు. మత్స్య సంపద యోజన పథకం ద్వారా మత్స్యకారులకు ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. నీటిపారుదల శాఖ ద్వారా చేపట్టే మరమ్మత్తు పనులు నాణ్యతతో చేపట్టాలని ఆయన తెలిపారు. గ్రామ సడక్ యోజన రోడ్ల నిర్మాణం పనులు నాణ్యతతో చేపట్టాలని ఆయన తెలిపారు. జాతీయ రహదారుల్లో ప్రమాదాలు నివారించేందుకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పిఎం అవాజ్ యోజన, పిఎం జన్మాన్ పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లను మంజూరు చేయాలని హౌసింగ్ అధికారికి ఎంపీ సూచించారు. జిల్లాల్లో వివిధ నిర్మాణాల దశల్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు అందజేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో రైల్వే ఓవర్ బ్రిడ్జిలకు సంబంధించి భూసేకరణ నివేదికలు సమర్పించి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని రైల్వే అధికారిని ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టే వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రోటోకాల్ ను తప్పనిసరిగా అమలు చేయాలని ఎంపీ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పంచాయతీ, ఆర్ అండ్ బి, స్వచ్ఛ భారత్, 15వ ఫైనాన్స్ కమిషన్, జాతీయ రహదారులు, మున్సిపాలిటీ తదితర అంశాలపై సమీక్షించారు.జిల్లా ఆసుపత్రి, పిహెచ్సీ లలో వైద్య సేవలు మెరుగుపరచాలని, ఆసుపత్రిలలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలు ప్రజలకు అందించాలని ఆయన తెలిపారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లాలో మైనింగ్ ద్వారా ఆదాయం సమకూర్చుకపోగా అక్రమ మైనింగ్ జరుగుతుందని దీనిని అరికట్టాలని అధికారిని ఆదేశించారు.బ్యాంకర్ లు హౌసింగ్, ఎడ్యుకేషన్ కు సంబందించిన రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారికి ఆదేశించారు.మిషన్ భగీరథ క్రింద గ్రామాలలోనీటి సమస్యలు పై అధికారుల దృష్టి కి తీసుకురావాలన్నారు..బి ఎస్ ఎన్ ఎల్,సివిల్ సప్లై, కార్మిక శాఖ, స్పోర్ట్స్,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ లపై సమీక్షించారు.నూతనంగా ఏర్పాటైనా సర్పంచు లకు సన్మానం చేశారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, ఎస్పీ స్నేహ మెహ్రా, అదనపు కలెక్టర్ లు ఉమా శంకర్ ప్రసాద్, వెంకటాచారీ, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు, జడ్పి సీఈఓ సుధీర్, డిఆర్డీఓ శ్రీనివాస్, డిఎఫ్ఓ విశాల్ బత్తుల, జిల్లా అధికారులు, దిశా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యలో అద్భుతం.. వైద్య సీటుతో విజయకేతనం!

తొలి ప్రయత్నంలోనే నీట్‌లో సత్తా.. ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించిన ప్రజ్ఞాన్ రెడ్డి




**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 23:** మెడికల్ ప్రవేశ పరీక్ష నీట్‌లో మొదటి ప్రయత్నంలోనే సత్తాచాటి ఎంబీబీఎస్ సీటు సాధించిన రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణం లోని లిటిల్ స్కాలర్స్ టెక్నో స్కూల్ పూర్వ విద్యార్థి ఈ. ప్రజ్ఞాన్ రెడ్డిని పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. పాఠశాలలో నర్సరీ నుంచి పదో తరగతి వరకు విద్యనభ్యసించిన ప్రజ్ఞాన్ రెడ్డి 2024లో ఎస్-ఎస్‌సీ పూర్తి చేశాడు. నీట్--2026లో ఈడబ్ల్యూఎస్ రాష్ట్ర కేటగిరీలో 293వ ర్యాంకు సాధించి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు పొందాడు.మొదటి ప్రయత్నంలోనే వైద్య విద్యలో సీటు సాధించిన ప్రజ్ఞాన్ రెడ్డిని పాఠశాల యాజమాన్యం శాలువాతో సత్కరించి అభినందించింది. ఆయన తల్లిదండ్రులు శ్వేత, రామకృష్ణారెడ్డిలను సైతం ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ చుక్క అల్లాజీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైతం నాణ్యమైన విద్యను అందించడంలో లిటిల్ స్కాలర్స్ టెక్నో స్కూల్ ముందుంటుందని అన్నారు. గత 25 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసిన ఘనత తమ విద్యాసంస్థలకు దక్కుతుందని తెలిపారు. ప్రజ్ఞాన్ రెడ్డి సాధించిన విజయం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సావిత్రి, ప్రిన్సిపల్ చెన్నయ్య గౌడ్, సీనియర్ ఉపాధ్యాయులు శివలింగం, హైమవతి, శ్రీజన్య, స్వాతి, స్వప్న తదితరులు పాల్గొని ప్రజ్ఞాన్ రెడ్డిని అభినందించారు.

# భారత్‌పై 100% సుంకాలా అమెరికాకు జేపీమోర్గాన్ సీఈఓ కీలక హెచ్చరిక!



జేపీ మోర్గాన్ సీఈఓ జేమీ డిమోన్ రష్యా చమురు కొనుగోళ్లపై అమెరికాకు కీలక సూచనలు చేశారు. భారత్, ప్రపంచ చమురు మార్కెట్‌పై సుంకాలను విధించే ముందు ప్రభావాలను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన అన్నారు. భారత్ తన ఇంధన భద్రత కోసం వివిధ దేశాల నుండి చమురును కొనుగోలు చేస్తుందని స్పష్టం చేసింది. రిఫైనరీల అవసరాలను అర్థం చేసుకోవడం, చర్చలు జరపడం ముఖ్యమని డిమోన్ తెలిపారు. రష్యా ముడి చమురును కొనుగోలు చేస్తున్న దేశాలపై మరిన్ని సుంకాలు విధించే ముందు.. భారత్, ప్రపంచ చమురు మార్కెట్లపై వాటి ప్రభావాలను అమెరికా పరిగణనలోకి తీసుకోవాలని జేపీమోర్గాన్ చేజ్ సీఈఓ జేమీ డిమోన్ సూచించారు. జేపీమోర్గాన్ ఇండియా ఇన్వెస్టర్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన ఆయన.. ప్రతిపాదిత ఆంక్షలు, సుంకాల అమలుపై నిర్ణయం తీసుకునే ముందు భారత రిఫైనరీలు రష్యా చమురును ఎలా వినియోగిస్తున్నాయో అర్థం చేసుకోవాలని, భారత్‌తో చర్చలు జరపాలని అన్నారు.రష్యా చమురు కొనుగోలు చేసే దేశాలపై 100 శాతం వరకు సుంకాలు విధించే అధికారాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇటీవల చట్టం కల్పించింది. భారత్, చైనా రష్యా చమురు కొనుగోలు చేసే ప్రధాన దేశాల్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో డిమోన్ కీలక సూచనల చేశారు. భారత రిఫైనరీలు తమ అవసరాలకు అనుగుణంగా వివిధ రకాల ముడి చమురును ఉపయోగిస్తాయన్నారు. రష్యా నుంచి దిగుమతులు తగ్గిస్తే, అదే రకం చమురును ఇతర వనరుల నుంచి వెంటనే పొందడం అంత సులభం కాకపోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. దీంతో ప్రపంచ చమురు మార్కెట్‌పై కూడా ప్రభావం ఉండొచ్చని సూచించారు. ఇదిలా ఉండగా, అమెరికా సుంకాల ముప్పు నేపథ్యంలో భారత రిఫైనరీలు చమురు సరఫరాలను వైవిధ్యపరుస్తున్నాయి. ఆగస్టులో భారత్ రష్యా నుంచి దిగుమతి చేసుకున్న ముడి చమురు 16.5 శాతం తగ్గి రోజుకు సుమారు 21 లక్షల బ్యారెళ్లకు చేరింది. సెప్టెంబర్‌లో ఇది మరింత తగ్గవచ్చని ప్రాథమిక అంచనాలు చెబుతున్నాయి.భారత్ ఇప్పటికే అమెరికాకు ఈ చర్యల వల్ల ద్వైపాక్షిక సంబంధాలు, అంతర్జాతీయ ఇంధన మార్కెట్లపై ప్రభావం పడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. అదే సమయంలో దేశ ఇంధన భద్రతను కాపాడేందుకు వివిధ దేశాల నుంచి చమురు కొనుగోలు కొనసాగిస్తామని వెల్లడించింది.

## మతసామరస్యానికి షరీఫ్ రంగా చేయూత

చిన్నారుల గణనాథుడి నిమజ్జనానికి స్వయంగా కారు ఏర్పాటు



**కారేపల్లి (సింగరేణి ), సెప్టెంబర్ 23 (లోకల్ గైడ్ న్యూస్) :** మతాలకు అతీతంగా మానవత్వం, సోదరభావాన్ని చాటుతూ రాధా రంగా మిత్రమండలి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు షేక్ షరీఫ్ పాషా (షరీఫ్ రంగా) గణనాథుడి నిమజ్జన కార్యక్రమానికి తన వంతు సహకారం అందించారు. తన వీధిలో చిన్నారులు ప్రతిష్ఠించిన గణనాథుడి నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో నిమజ్జనానికి తన కారును ఏర్పాటు చేశారు. మతం వేరైనా మానవత్వం ఒక్కటేనని చాటుతూ చిన్నారుల ఉత్సవంలో భాగస్వామిగా నిలిచారు. చిన్నారుల్లో మతసామరస్యం, సోదరభావం పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ సహకారం అందించినట్లు షరీఫ్ రంగా తెలిపారు. మతాలు వేరైనా మనమంతా భారతీయులమేనని, పరస్పర గౌరవం, ఐక్యత, సోదరభావంతోనే సమాజం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. గణనాథుడి నిమజ్జన కార్యక్రమానికి వాహనం ఏర్పాటు చేసి సహకరించిన షరీఫ్ రంగా తీరును స్థానికులు అభినందించారు.

## ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన కంటే చెన్నారావు.

సీపీ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్న కంటే చెన్నారావు.

విధి నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.



**తల్లాడ సెప్టెంబర్ 23, లోకల్ గైడ్:** తల్లాడ పిఎస్ నందు హెడ్ కానిస్టేబుల్ గా గత నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వహించిన కంటే చెన్నారావు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదోన్నతి జాబితాలో ఆయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి ఏఎస్ఐ గా పదోన్నతి పొందారు,ఆమేరకు ఖమ్మం జిల్లా సిపి సునీల్ దత్ చేతుల మీదుగా పదోన్నతి పత్రాన్ని అందుకున్నారు. పదోన్నతి పొందిన చెన్నారావ్ మాట్లాడుతూ ఇంతకాలం నా విధి నిర్వహణలో సహకరించిన ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, తల్లాడ ఎస్సై వెంకటకృష్ణకు,తోటి కానిస్టేబుల్ లకు ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

# తుపాను పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**సెప్టెంబర్ 23. శిఆర్. టి. ఐ.రి ఏక్స్ ప్రెస్. అల్లూరి జిల్లా** :అరకు నియోజకవర్గశీ అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ల్యాండ్‌లైన్ నంబర్ 08935-293448ను సంప్రదించాలి జిల్లా కలెక్టర్ నిషాంతి. టికలెక్టరేట్ కంట్రోల్ రూమ్‌ను స్వయంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ వాయుగుండం ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు, అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ నిషాంతి. టి తెలిపారు. సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు అధికారులు, సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ స్వయంగా సందర్శించి, సిబ్బంది పనితీరును పరిశీలించారు. కంట్రోల్ రూమ్‌కు వస్తున్న ఫోన్ కాల్స్, ప్రజల నుంచి అందుతున్న



సమాచారం, చేపడుతున్న సహాయక చర్యల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.వాగులు, నదులు, గెడ్డలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో ప్రజలను అనుక్షణం అప్రమత్తం చేయా లని అధికారులను ఆదేశించారు. నిరంతర వర్షాల కారణంగా భారీ వృక్షాలు కూలిపోయే ప్రమాదం ఉన్నందున ప్రమాదకర ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యుత్ తీగలు తెగిపడటం లేదా ఇతర సమస్యలు ఉత్పన్నమైనప్పుడు వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. గాలులకు విరిగిన విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలపై పడిన చెట్లను తొలగించేందుకు అవసరమైన సిబ్బంది, బలగాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, మంచినీరు కలుషితం కాకుండా అన్ని గ్రామాల్లోని నీటి ట్యాంకులకు క్లోరినేషన్ చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. వర్షాల కారణంగా వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో పారిశుధ్య చర్యలను ముమ్మరం చేయాలని సూచించారు. వాయుగుండం తీవ్రత, వాతావరణ పరిస్థితులపై ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక సందేశాలను పంపించాలని అధికారులను ఆదేశించారు. ఘాట్ రోడ్లలో ప్రజా రవాణాకు ఆటంకం కలగకుండా కూలిపోయే చెట్లను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆర్‌అండ్‌బీ అధికారులకు సూచించారు. విపత్తు సహాయక బృందాలను అవసరమైన ప్రాంతాల్లో తక్షణమే వినియోగించేందుకు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ల్యాండ్‌లైన్ నంబర్ 08935-293448ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తిరుమాణి శ్రీ పూజ, జిల్లా ఇన్‌చార్జ్ రెవెన్యూ అధికారి ఎం.వి.ఎస్. లోకేశ్వరరావు, పాడేరు ఆర్డీఓ ఎం. భుజంగరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను నేపథ్యంలో గణేష్ నిమజ్జనాలను జాగ్రత్తగా,సురక్షితంగా నిర్వహించాలి

...పోలవరం ఎస్ఐ పి. అప్పారావు

చీకటి పడకముందే నిమజ్జన

కార్యక్రమాలు పూర్తి చేసుకోవాలి...



**పోలవరం, సెప్టెంబర్ 23 :** తుఫాను ప్రభావంతో ఏలూరు జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాల్లో ప్రజలు, భక్తులు మరియు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలతో, అదనపు ఎస్పీ వై. ప్రసాద్ రావు మరియు పోలవరం డీఎస్పీ కె. జయకృష్ణ సూచనలతో, పోలవరం సీఐ బి. కృష్ణకుమార్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ప్రజలకు పలు ముందస్తు జాగ్రత్త సూచనలు చేశారు.ఈ సందర్భంగా పోలవరం ఎస్ఐ పి. అప్పారావు మాట్లాడుతూ, పోలవరం మండలంలోని వివిధ ప్రాంతాల్లో గణేష్ నిమజ్జనాలు నిర్వహించే భక్తులు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు చీకటి పడకముందే నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేసుకోవాలని సూచించారు.తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్నందున నదులు, కాలువలు, చెరువులు మరియు వాగుల్లో నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉందని, అందువల్ల నిమజ్జన సమయంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గణేష్ నిమజ్జనాలను వీలైనంత వరకు పగటి సమయంలోనే పూర్తి చేసుకోవాలి.రాత్రి సమయంలో నిమజ్జనం చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున చీకటి పడిన తర్వాత నిమజ్జనాలకు వెళ్లవద్దు,నిమజ్జనం సమయంలో పిల్లలు, మహిళలు మరియు వృద్ధులను ప్రమాదకరమైన నీటి ప్రాంతాలకు తీసుకెళ్లకూడదు.కాలువలు, చెరువులు, వాగులు మరియు ఇతర నీటి వనరుల వద్ద భద్రతా జాగ్రత్తలు పాటించాలి.మద్యం సేవించి ఊరేగింపుల్లో పాల్గొనకూడదు.పోలీసు అధికారులు మరియు సిబ్బంది ఇచ్చే సూచనలు, భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. వాహనదారులు మరియు భక్తులు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రయాణించాలి.అదేవిధంగా వింజరం, గుంజవరం, రేపల్లెవాడ మరియు పరిసర గ్రామాల ప్రజలు తుఫాను కారణంగా వాగులు పొంగి రోడ్లు, వంతెనలపై నీరు ప్రవహించే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సూచించారు.వంతెనలపై నీరు ప్రవహిస్తున్న సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలతో లేదా నడిచి వాగులు దాటేందుకు ప్రయత్నించకూడదని, నీటి ప్రవాహం తగ్గే వరకు వేచి ఉండాలని తెలిపారు. ప్రాణాలను పణంగా పెట్టి ప్రమాదకర ప్రాంతాల్లో ప్రయాణించవద్దని ప్రజలకు సూచించారు.సురక్షితమైన గణేష్ నిమజ్జనం అందరి బాధ్యత. ప్రజలు పోలీసుల సూచనలు పాటించి, తమతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా రక్షణ కల్పించే విధంగా వ్యవహరించాలి" అని పోలవరం ఎస్ఐ పి. అప్పారావు తెలిపారు.ఏదైనా అత్యవసర పరిస్థితి లేదా సహాయం అవసరమైనప్పుడు వెంటనే సమీపంలోని పోలీసులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.

## అందుబాటులో లేని వ్యవసాయ అధికారి రైతులకు ఇక్కట్లు




**యాడికి మండలం సెప్టెంబర్ 23 :**యాడికి మండల వ్యవసాయ కార్యాలయంలో అధికారుల అందుబాటుపై రైతుల ఆవేదన.. సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి యాడికి మండల వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి అందుబాటులో ఉండటం లేదంటూ ఎప్పుడు చూసినా కుర్చీలో దర్శనమిస్తున్నాయని లేదంటే ఆఫీసుకు తాళాలు వేసి ఉంటారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు అవసరమైన సమయంలో వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలు అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు వాపోతున్నారు. వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా యాడికి మండల బాధ్యతలు నిర్వహిస్తున్నారని. కిందిస్థాయి అధికారులు. చెబుతున్నప్పటికీ, ఆయన కార్యాలయంలో ఎప్పుడు అందుబాటులో ఉంటారో రైతులకు స్పష్టత లేకుండా పోతోందని పలువురు రైతులు పేర్కొంటున్నారు. పంటల సాగు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, పంటల సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విషయాలపై అధికారిని సంప్రదించేందుకు కార్యాలయానికి వస్తున్న రైతులకు సరైన సమయంలో అధికారి అందుబాటులో లేకపోతున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికే వర్షాభావం, పంటల సమస్యలతో ఇబ్బందులు పడుతున్న రైతులకు వ్యవసాయ శాఖ అధికారుల మార్గదర్శకత్వం ఎంతో అవసరమని రైతులు చెబుతున్నారు. కార్యాలయంలో అధికారి అందుబాటులో ఉండే సమయాలను స్పష్టంగా ప్రకటించాలని, రైతుల సమస్యలను నేరుగా విని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## యాడికి ఎంపీడీవో కార్యాలయం ముందు నీటి మడుగులు అధికారులు వస్తున్నారు పోతున్నారు పట్టించుకునే నాధుడే లేరు




**యాడికి మండలం సెప్టెంబర్ 23 :** వర్షం వస్తే చాలు.. కార్యాలయానికి వెళ్లాలంటే ప్రజలకు ఇబ్బందులు యాడికి: యాడికి మండల ప్రజా పరిషత్ ( కార్యాలయం . ఎమ్మార్వో ఆఫీస్. సచివాలయాలు. అగ్రికల్చర్ ఆఫీస్ మొత్తం ఆఫీసులన్నీ అక్కడే ఉన్నాయి.ముందు వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు, కార్యాలయాలకు వచ్చే సిబ్బంది. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం కురిసిన ప్రతిసారి కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నీరు నిలిచి చెరువును తలపిస్తోందని చెబుతున్నారు. ఫోటోలో కనిపిస్తున్న విధంగా కార్యాలయం ప్రధాన ప్రవేశ ద్వారం వద్దే నీరు నిలిచిపోవడంతో లోపలికి వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. నీరు బయటకు వెళ్లేందుకు మార్గం లేకపోవడమే సమస్యకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రభుత్వ పనుల కోసం ఎంపీడీవో కార్యాలయానికి వచ్చే ప్రజలు ఈ నీటిని దాటుకుంటూ వెళ్లాల్సి వస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రజలకు సేవలు అందించే ప్రభుత్వ కార్యాలయం వద్దే ఇలాంటి పరిస్థితి నెలకొనడంపై అధికారులు దృష్టి సారించాలని వారు కోరుతున్నారు. కార్యాలయం ముందు నీరు నిలవకుండా ఏదో విధంగా సమస్యను పరిష్కరించి, అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## తుపాను వేళ ఇచ్ఛాపురం అప్రమత్తం.. ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే అశోక్ బాబు పర్యటన

**అధికారులతో సమీక్ష.. రైతులు, మత్స్యకారులకు జాగ్రత్తల సూచన**

**పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్**







**శ్రీకాకుళం జిల్లా, ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 23 :** బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం నేపథ్యంలో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ బాబు సూచించారు. బుధవారం తుపాను పరిస్థితులపై అధికారులతో సమీక్ష నిర్వహించడంతో పాటు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. కవిటి మండలంలోని చిన్న కర్రివానిపాలెం, పెద్దకర్రివానిపాలెం, కవిటి తదితర ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే.. రైతులతో మాట్లాడి భారీ వర్షాల కారణంగా వరి నాట్ల పరిస్థితి, పంటలకు కలిగిన ఇబ్బందులపై వివరాలు తెలుసుకున్నారు. రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం పీకేపాలెం జడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రత్యక్షంగా సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. తీర ప్రాంత మత్స్యకారులతో మాట్లాడి తుపాను ప్రభావం పూర్తిగా తగ్గే వరకు సముద్రంలోకి వెళ్లవద్దని, అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. భారీ వర్షాల ముప్పు.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తుపాను ప్రభావంతో ఉత్తరాంధ్రలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇచ్ఛాపురం నియోజకవర్గ ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. తుపాను పరిస్థితులపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ, ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

## భారీ వర్షాలకు ఇంటి గోడ కూలిన

**బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికుల విజ్ఞప్తి**



**చింతపల్లి సెప్టెంబర్ 23:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండల కేంద్రంలోని సాయినగర్ వీధిలో గత రెండు రోజు లుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఓ నివాస గృహం గోడ కూలిపోయింది. సాయినగర్‌లో నివాసం ఉంటున్న పేయల మూలబాబు ఇంటి గోడ వర్షాల తీవ్రతకు పడిపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న సచివాలయ మహిళా కానిస్టేబుల్ సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. జరిగిన నష్టాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని మూలబాబుకు తెలిపారు. ఇంటి గోడ కూలిపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాన్ని అధికారులు వెంటనే పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం, అత్యవసర సహాయం, అవసరమైన గృహ భద్రతా చర్యలు అందించాలని స్థానికులు కోరుతున్నారు. భారీ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులు స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో స్థానిక సంస్థల సన్నహక కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం.





**కళ్యణదుర్గం ప్రతినిధి బి గోవిందు సెప్టెంబర్ 23 :** వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు.మాజీ ఎంపీ తలారి రంగయ్య.నాయకత్వంలో. బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో జీన్న మల్లికార్జున రైస్ మిల్ వద్ద కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ పీఏసీ సభ్యులు కళ్యాణదుర్గం సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ తిప్పేస్వామి, సి.ఈ.సి సభ్యులు ఉమామహేశ్వర నాయుడు పాల్గొని కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బ్రహ్మసముద్రం మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలు కైవసం చేసుకోవాలని అన్ని ఎంపిటిసిలు సర్పంచులు కైవసం చేసుకుని వచ్చే శాసనసభ సంస్థల ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు తలారి రంగయ్య ని ఎమ్మెల్యేగా చేసుకుని ఎందుకు ప్రతి ఒక్కరు కష్టపడి స్థానిక సంస్థల ఎన్నికలే పునాదిగా వేసుకోవాలని. అందరూ కలిసికట్టుగా ఏ వర్గ విభేదాలు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగరవేయాలని ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో తలారి రంగయ్య. మాట్లాడుతూ..కళ్యాణదుర్గం నియోజకవర్గంలో నాయకత్వం బలంగా ఉంది ప్రతి ఒక్కరూ ఐక్యతతో ప్రతి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించే దిశగా గెలిచి అభ్యర్థులను ఎంపిక చేసుకుని ప్రతి ఒక్కరు సమన్వయంతో మా పార్టీ తరఫున అభ్యర్థులను గెలిపించుకొని పార్టీ జెండా ఎగురవేయాలని ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా తెలియజేశారు. అధికారంలో వాళ్లే ఉన్నారు వాళ్ళకి గెలుస్తారని మైండ్ సెట్ ను తీసేయండి.గ్రామాలలో ఇప్పటికే 95 శాతం వాళ్ళ గెలుస్తారు అంటే వైసిపి నే గెలుస్తుంది.గెలిచే అవకాశాలు ఉండాలని టిడిపి వారే చెబుతున్నారు.ఐక్యతతో ఉంటే కచ్చితంగా అన్ని స్థానాలు వైసీపీ గెలుస్తుంది. రాజకీయాల్లో గెలిచిన వాళ్లకే ఉంటుంది.ఇప్పుడే సరైన సమయం .మీ గెలుపులో నా గెలుపు చూసుకోవాలని అనుకుంటున్నాను.మీరు గెలిచి రావాలని గట్టిగా కోరుకుంటున్నాను.ఏదైనా తేడా వస్తే ఎవరిని క్షమించను. ఓర్చుకోను.ఇందులో మాత్రం లిక్కర్జిగా ఉంటా..ఎవరైనా సరే.ఎందుకంటే ఇది కష్టకాలం..దూరం ఉన్నవారు దెబ్బకొడితే దెబ్బ తగలదు పక్కనున్న వాడి దెబ్బ కొడితేనే దెబ్బ తగిలింది. రావణాసురుడు చనిపోయింది రాముల కాదు అతని తమ్ముడు వల్లే. దీనిని ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలి.. దీనిలో ఎంతమంది ఎంత అర్థం చేసుకుంటే అంత లోతుగా అర్థమవుతుంది. జిల్లా పరిషత్ చైర్మన్ చాంబర్ లో ఉన్న జగనన్న ఫోటో తీశారు కచ్చితంగా ఈసారి జిల్లా పరిషత్ చైర్మన్ చాంబర్లో జగనన్న ఫోటో పెట్టాలి. పెన్షన్లతో ను కూడా రాజకీయం చేస్తున్నారు.పార్టీకి ఓటు వేసిన వారికి పెన్షన్ ఇవ్వాలని అధికారులు పిలిపించి ఎమ్మెల్యే చెబుతున్నారు.మా వారికి మాత్రమే ఇవ్వండి అని చెప్తున్నారు.పింఛన్ల గురించి నాకు చెప్పడం ఏంటి ఇది నేను పిడి గా పింఛను ఇచ్చే కార్యక్రమం చేశాను.గతంలో నలుగురు చనిపోతే ఆ స్థానంలో నలుగురికి పింఛను ఇచ్చేవాళ్ళు ఆ స్వర్గీయ దివంగత నేత మహానుభావుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎం అయిన తర్వాత.ఎంతమంది అర్హులు అంటే అంత మందికి పింఛన్ ఇచ్చారు ఇంకొక అడుగు ముందుకు వేసి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు అర్హులు ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్ ఇచ్చారు ప్రతి గడపకు పింఛన్ ఇచ్చారు ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి పింఛన్ ఇచ్చే కార్యక్రమం చేశారు. 99 పైసలకే భూములు ఇస్తున్నారు.పెన్షన్ ఇచ్చేకి గతి లేదా.పేదవాని పొట్ట కొడుతున్నారు... మా వాడు అయితే పింఛన్లు మామిడి కాకపోతే ఇవ్వద్దు అంటే ఏం టిడిపి వారి జోబులో నుంచి డబ్బు ఇస్తున్నారా ప్రభుత్వం సమ్మె కదా ప్రతి ఒక్కరు కట్టే ప్రభుత్వ సొమ్మే కదా ఇది ప్రజలందరిదీ.ఈ నియోజకవర్గంలో ఇంతవరకు ఎమ్మెల్యే దోచుకున్నంత సొమ్ము ఎవరు దోచుకోలేదు.పేదవాడు తాగే మద్యం నుండి.మట్టి ఇసుక స్టాంపులు కుంభకోణం ఇలాంటివన్నీ.అవినీతి ప్రతి ఒక్కదానిలా అవినీతి సొమ్ము దోచుకుంటున్నారు.ఇది ప్రజలందరికీ తెలుసు ప్రజలందరూ గమనిస్తున్నారు.ఈయన టిప్పర్ తో డబ్బులు తెస్తున్నారా అనుకున్నారు కానీ అధికారం వచ్చాక టిప్పర్లతో కళ్యాణదుర్గం నుంచి డబ్బులు తీసుకుపోతున్నాడు. జండా పట్టుకోవడం రాజకీయం ఈ కష్టాకాలంలో జెండా పట్టుకొని చేయడం అసలైన రాజకీయం.బ్రహ్మసముద్రం మండలంలో వైసీపీ బలంగ ఉందని చెప్పండి. బలపడుతున్నామని చెప్పండి.అందరూ ఐక్యతతో బలంగా ఉండండి.మేం అధికారంలో ఉన్నప్పుడు జగనన్న ప్రజలకు ఏం ఇచ్చాడు చెప్పండి.అమ్మ ఒడి రైతు భరోసా రైతుబజా కేంద్రాలను సచివాల ఉద్యోగులు మహిళా సంఘాల రుణమాఫీ, వైయస్సార్ ఆసరా ప్రతి మహిళకు 18,750 ఇలాంటివన్నీ జగనన్న చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించండి.అధికారం వచ్చాక టిడిపి ఏమి చేయలేదు ప్రజలకు వివరించండి.గతంలో మేము చేసింది చెప్పుకోలేకపోయాము.ఇప్పుడు టిడిపి చేస్తున్న అరాచకాలను ప్రతి ఇంటికి ఇంటికి చెప్పాలి.సూపర్ సిక్స్ ఇస్తామని మోసం చేశారని చెప్పండి.సురేంద్రబాబు వస్తున్నాడు.రెండు సంవత్సరాలకే బీడీపీకి నీళ్లు తెస్తున్నారు అన్న భూముల అమ్ముకోవద్దండి అని చెప్పారు ఇప్పుడు ఏమైంది.ఇంతవరకు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే. సురేంద్ర అన్న సొంత నిధులతో అభివృద్ధి చేస్తానన్నారు ఎవరు చేశారు ఇంతవరకు ఈ భూమ్మీద సొంత నిధులతో ఏ రాజకీయ నాయకుడు సొంత నిధులతో చేసిన అభివృద్ధి లేదు. ప్రాజెక్టులు కట్టింది లేదు. పని 15 సంవత్సరాల క్రితం ఈయన ఎవరు.ప్రజలకు తెలుసు తెలియని వాళ్ళలేరు.కళ్యాణదుర్గంలో బ్రహ్మాండంగా దోచుకుంటున్నారు.దీనిని ఎవరైనా ప్రశ్నిస్తే బెదిరిస్తారు. తిప్పేస్వామి మాట్లాడుతూ.ప్రతి పల్లెలో పార్టీ బలంగా ఉంది ప్రతి ఒక్కరు సమన్వయంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడాలని వైసిపి అభ్యర్థులు కచ్చితంగా గెలవాలని ఎప్పటికైనా ప్రతిపక్షంలోనే గెలిస్తేనే దానికి ఒక అర్థం నాయకత్వం బలంగా ఉంటుంది.గతంలో కూడా ప్రతిపక్ష ఉన్నప్పుడే ఎక్కువ సీట్లు గెలిచాము కావున వచ్చేసా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు. ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఏ గ్రూపులో లేవు ఉన్నది ఒకే గ్రూపు అది జగన్ జెండా అజెండా ఎవరు ఎటువంటి అనుమానం పెట్టుకోకుండా ప్రతి ఒక్కరు పార్టీ కోసం కష్టపడాలి. జగనన్న ఆశీస్సులతో సమన్వయకర్త రంగయ్యన్న సారథ్యంలో ప్రతి ఒక్కరు పని చేయాలి జగనన్న స్ఫూర్తితో జగనన్న చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి.జగనన్న చేసిన మంచి పనులను ప్రజలకు వివరించి వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ప్రతి చోట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలి.అందుకు ప్రతి కార్యకర్త నాయకులు సమన్వయంతో పని చేసుకుని ముందుకు పోవాలి గతంలో జగనన్న చేసిన మంచిని చెప్పుకోలేక ఓడిపోయాము.నేడు కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను కచ్చితంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలి.స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపాలిటీ కావచ్చు ఎంపీటీసీలు సర్పంచులు ఏ ఎన్నికైన ఏ అభ్యర్థి అయిన జగనన్న చేసిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి తెలియజేయండి కచ్చితంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినీ గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మన జెండా అజెండా వైసిపి జెండా ఒక్కటే.జగనన్న అడుగుజాడల్లో నడుస్తూ... ప్రతి ఒక్కరూ పార్టీ కోసం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు,ఐ గంగాధరప్ప, ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకట నాయక్ సునందమ, ఎంపీటీసీలు సువర్ణమ్మ, ధనలక్ష్మి, వెంకటలక్ష్మి, సావిత్రమ్మ,నరసింహులు ,నగేష్, తిప్పేస్వామి, కో ఆప్షన్ నెంబర్ ఎస్ పార్వతమ్మ, జిల్లా విభాగం అధ్యక్షులు కరణం రాహుల్,జిల్లా వాణిజ్య విభాగం రేవన్న గౌడ్, కళ్యాణ్ దుర్గం కన్వీనర్ గోళ్ళ సూర్యనారాయణ,వైసిపి నాయకులు జిన్నా మల్లికార్జున,వైస్ కన్వీనర్ కొండాపురం రాము, యూత్ అధ్యక్షులు ఎసఫ్,మాజీ ఎంపీపీ మహాదేవప్ప, తాలూకా వాణిజ్య విభాగం పాత లింగప్ప, తాలూకు రైతు విభాగం అధ్యక్షులు అభిలాష్, జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులు హనుమంత్ రెడ్డి,జిల్లా పంచాయతీ విభాగం కార్యదర్శులు గోపాల్ రెడ్డి పి మంజునాథ, జిల్లా విభాగం కార్యదర్శి కోడిపల్లి స్వామి,తాలూకా వికలాంగు విభాగం అధ్యక్షులు పాత లింగప్ప కళ్యాణదుర్గం యూత్ అధ్యక్షులు దొడగట్ట మురళి మండల బూత్ కమిటీ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, మాజీ సర్పంచులు పోలేపల్లి లోకేష్,శెట్టి మంజునాథ్ ,గంగాధర, గోవిందప్ప,టవల్ వెంకటేశులు,మండల విభాగం అధ్యక్షులు, తిమ్మారెడ్డి, తిప్పేస్వామి, జానీ, శంకర్ నాయక్, మంజు, జనార్ధన్, మహాలింగ, తిప్పారెడ్డి,మాజీ డీలర్ల సంఘం అధ్యక్షులు ఎర్రి స్వామి మైనార్టీ విభాగం మాజీ అధ్యక్షులు నజీర్, షేక్షావలి, ఎగ్జిట్ క్యూ మెంబర్ కోడిపల్లి గోవింద, మాజీ సర్పంచులు వైసిపి నాయకులు సురేపల్లి ఈశ్వర్ రెడ్డి, కోనాపురం రాజ్ కుమార్,వెంకీ,బూత్ కమిటీ అధ్యక్షులు మహాత్మ రెడ్డి వెంకటేష్, శ్రీనివాసులు ,నీల స్వామి, మాజీ డీలర్ సిద్దేశి, దేవదాసు రమేష్ బాబు, ప్రసాద్,మాజీ టెంపుల్ చైర్మన్ ఈశ్వర్, మాజీ వార్డ్ మెంబర్ రంగస్వామి, ఆంజనేయులు, నాగిరెడ్డిపల్లి మహేష్ ,మారుతి, గోవిందు, మాజీ వైస్ సర్పంచ్ సన్ను నీలప్ప, మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\